


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తిరుపతి : fb.com/vaartha

PUBLISHED FROM TIRUPATHI, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-8-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 207, పేజీలు : 10+4 వెల : 6.50



గుజరాత్ సర్కార్‌కు 'సుప్రీం' నోటీసులు 5లో

బయోకాన్ లంచం కేసులో సిబిఐ ఛార్జిషీటు దాఖలు


# అన్నివర్గాలకు సమప్రాధాన్యం

● బడుగు, బలహీన వర్గాలను పేదరికానికి దూరంగా ఉంచడమే ప్రభుత్వ లక్ష్యం ● నేతన్న నేస్తం లబ్ధిదారులకు నాలుగో విడత నిధులు జమ ● మచిలీపట్నం పోర్టుకు గ్రీన్ సిగ్నల్ ● ఆప్కో ద్వారా నేతన్నలకు రూ. 393.30 కోట్ల చెల్లింపులు




లబ్ధిదారులకు చెల్లింపులకు సంబంధించి భారీ నకలు చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్త ప్రతినిధి:** బడుగు,బలహీన వర్గాలు పేదరికానికి దూరంగా ఉండాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అందుకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. స్థానిక పాలనా వ్యవస్థలోను, ప్రభుత్వంలోను ఈ వర్గాలకు 70శాతానికిపైగా ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. గత ప్రభుత్వాలు ఒక సామాజిక వర్గానికి ప్రాధాన్యతను ఇస్తే తమ ప్రభుత్వం అన్ని వర్గాలకు ప్రాముఖ్యతను ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో పాలకులు ఒక కూటమిగా ఏర్పడి దోచుకో, పంచుకో, తినుకో (డిపిటి) అనే రీతిలో వ్యవహరించాయన్నారు. తమ ప్రభుత్వం అందుకు భిన్నంగా ప్రజందరికి సంక్షేమాన్ని అందిస్తుందన్నారు. అన్ని వర్గాలకు ప్రాధాన్యత ద్వారాసామాజిక న్యాయంలో సరికొత్త అధ్యాయానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. మచిలీపట్టణంలో పోర్టు నిర్మాణానికి కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. త్వరలోనే పోర్టు శంకుస్థాపనకు వస్తానన్నారు. "వైఎస్సార్ నేతన్న నేస్తం, నేతన్నకు ఆపన్నహస్తం" కార్యక్రమం కింద ప్రభుత్వం ప్రతి ఏటా అర్హులై ఉండి సొంత మగ్గం కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి ఏడాదికి రూ. 24,000 అందజేస్తోంది. గురువారం నేతన్న నేస్తం నాలుగవ విడుత కార్యక్రమంలో భాగంగా కృష్ణాజిల్లా పెడన పట్టణం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ రాష్ట్ర వ్యాప్తంగా 80.546 మంది చేనేత కార్మికులకు రూ. 193.31 కోట్లు మొత్తాన్ని కంప్యూటర్ బటన్ నొక్కడం ద్వారా వారి, వారి ఖాతాల్లో జమచేసారు. నేతన్నలకు చెల్లింపు మొత్తాలకు సంబంధించి భారీ నకలు చెకును ఆవిష్కరించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను సీఎం జగన్ ప్రారంభించారు. స్టాల్స్ పరిశీలించారు. మగ్గంపై కూర్చుని నేతనేసారు. అంతకు ముందు సభలో ఆయన ప్రసంగిస్తూ దేశ స్వాతంత్ర్య సమరాన్ని ఒక మగ్గం మార్చేసిందన్నారు. మననేత, మన చేనేత అన్నది గొప్పదైన మన సంస్కృతి, మన చరిత్రకు, మన స్వాతంత్ర్యపోరాటాలకు నిదర్శనాలుగా నిలిచాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేనేత రంగానికి అండగా నిలువలేదన్నారు. నేతన్నల జీవితాలను తన పాదయాత్రలో గమనించానన్నారు. ఆ సందర్భంలో తాను ఇచ్చిన వాగ్దానం మేరకు గతంలో ఏ ప్రభుత్వం చేనేత రంగానికి అండగా నిలవలేదన్నారు. నేతన్నల జీవితాలను మెరుగు పర్చేందుకు, తాను ఇచ్చిన మాటను అనుసరించి ఇప్పటి వరకు వైఎస్సార్ నేస్తం పథకం ద్వారా లబ్దిదారులకు రూ. 776.13 కోట్లు సాయం అందించామన్నారు. ఈ లెక్కన ఒక్కో నేతన్న కుటుంబానికి రూ. 96వేల సాయం తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అందించిందన్నారు. మొత్తంగా వివిధ రీతిల్లో రూ. 2,049కోట్లు వ్యయం చేసామన్నారు. నేతన్నలపై తన ప్రేమకు నిదర్శనంగా నేతన్న నేస్తం కార్యక్రమాన్ని కచ్చితంగా తన పుట్టిన రోజున ప్రారంభించానన్నారు. భారత దేశ చరిత్రలో ఏ ఒక్క రాష్ట్రంలోనైనా ఇలాంటి కార్యక్రమం లేదన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇంతలా సాయం అందించలేదని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి అన్నారు. చేనేత కార్మికులకు తాము అందిస్తోన్న ఆర్థిక సహాయంతో తమ మగ్గాలను డబుల్ జాకార్ట్, జాకార్డ్ లిఫ్టింగ్ మిషన్, తదితర ఆధునిక పరికరాలతో అప్‌గ్రేడ్ చేసి కొత్త డిజైన్‌లతో నాణ్యమైన వస్త్రాలను ఉత్పత్తి చేయడం వల్ల 2018-19లో రూ. 4,680లు ఉన్న వారి నెలవారీ ఆదాయం పథకం అమలు తరు

≫2



## వేగంగా సాగుతున్న భారత్ అభివృద్ధి

### 2047 నాటికి ప్రపంచదేశాల్లో భారత్ నం.1: ప్రధాని మోడీ

**తిరుపతి కలెక్టరేట్, ఆగష్టు 25 ప్రభాతవార్త :** భారత దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని నరేంద్ర మోదీ తెలియజేశారు. తిరుపతి తాజ్ హోటల్‌లో ప్రారంభమైన రెండు రోజుల జాతీయ కార్మిక సదస్సులో కేంద్ర మంత్రులు భూపేందర్ యాదవ్, రామేశ్వర్ తేలి, అన్ని రాష్ట్రాల కార్మిక మంత్రుల నుద్దేశించి వర్చ్యువల్ విధానం ద్వారా దేశంలోని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల కార్మిక మంత్రులనుద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ మొదటగా శ్రీ వెంకటేశ్వర స్వామిని నమస్కరిస్తూ ప్రారంభోపన్యాసం చేశారు. అమృత్ కాల్‌లో అభివృద్ధి చెందిన దేశాన్ని నిర్మించాలనే భారత దేశ కలలు, ఆకాంక్షలను సాకారం చేయడంలో భారత శ్రామికశక్తికి మహత్తర పాత్ర ఉందన్నారు. గత ఎనిమిదేళ్లల్లో ప్రభుత్వం భానిసత్వ కాలపు చట్టాలను రద్దు చేయడానికి, బానిస మనస్తత్వాన్ని ప్రతిబింబించే చర్యలు దునుమడానికి చొరవ తీసుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. కార్మిక మంత్రిత్వశాఖ అమృత్ కాల్‌లో 2047 సంవత్సరానికి సాకారమయ్యే తన దూరదృష్టి ప్రణాళిక సిద్ధం చేస్తోందని తెలిపారు. మహిళల శ్రామికశక్తి భాగస్వామ్యానికి అవకాశాలుగా అనువైన కార్యాలయాల వంటి వ్యవస్థలను మనం ఉపయోగించుకోవచ్చునన్నారు. సంఘటిత, అసంఘటిత రంగానికి చెందిన కోట్లాది మంది కార్మికుల కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రధాన మంత్రి శ్రమ్-యోగి మాన్‌ధన్ యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా

≫2

## తెలుగు రాష్ట్రాలనుంచి నలుగురు ఉత్తమ టీచర్లు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల నుంచి నలుగురు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ముగ్గురు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఒక ఉపాధ్యాయుడు ఉన్నారు. జాతీయ స్థాయిలో ఉపాధ్యాయులకు ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు కేంద్ర విద్యా శాఖ 46 మందిని ఎంపిక చేసింది. అందులో ఇద్దరు తెలంగాణకు చెందిన వారు ఉన్నారు. వారిలో ఒకరు మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన టిఎన్ శ్రీధర్ ఉండగా.. ములుగు జిల్లాకు చెందిన అబ్బాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కందాల రామయ్య ఉన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కి చెందిన ప్రిన్సిపల్ సునీతా రావు కూడా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి కృష్ణా జిల్లాలోని అసన్‌రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన డాక్టర్ రవవి అరుణ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపికయ్యారు. వీరికి ఉపాధ్యాయుల దినోత్సవం అయిన సెప్టెంబర్ 5న ఢిల్లీలో అవార్డును ప్రధానం చేయనున్నారు. అవార్డు సందర్భంగా రూ. 50,000 నగదుతోపాటు రజతం మెడల్‌ను అందించనున్నారు.

## తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ఏర్పాటు




గురువారం మీడియాతో మాట్లాడుతున్న అధికార భాషా సంఘం ఛైర్మన్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్

**సచివాలయం ఆగస్టు25, ప్రభాతవార్త:** గత రెండు దశాబ్ధాలుగా తెలుగు భాషాభిమానుల చిరకాల కోరిక అయిన తెలుగు భాషా ప్రాధికార సంస్థను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర అధికార భాషా సంఘం ఛైర్మన యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. గురువారం అమరావతి సచివాలయంలో నాలుగో బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధికార భాషా సంఘానికి లేనటువంటి విశేషమైన అధికారాలను ప్రభుత్వం సంస్థకు కట్టబెట్టిందన్నారు. తెలుగును అధికార భాషగా అమలు చేయనటువంటి అధికారులు, శాఖాధిపతులు, సంస్థలపై జరిమానాలు, జైలు శిక్షలు విధించే అధికారం ఈ తెలుగు భాషా ప్రాధికార సంస్థకు ఉందన్నారు. సెప్టెంబరు మొదటి వారం నుంచి ఈ తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ప్రతి జిల్లాకు వెళ్లి జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో సదరు జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థకు ఉన్న విశేష అధికారాలను వివరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

**తెలుగు భాషా వికాసానికి, పరిరక్షణకు ముఖ్యమంత్రి నిర్ణయాలు అమోఘం**

తెలుగు భాషకు, భాషా వికాసానికి, పరిరక్షణకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలు ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి తీసుకోలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో తలుపులు మూసేసి అస్తిత్వమే లేకుండా చేసిన తెలుగు అకాడమీని సీఎం జగన్ పునరుద్ధరించారన్నారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు తెలుగు ప్రాచీన భాష హోదా వచ్చిందన్నారు. మైసూరులో ఉన్న భారతీయ భాషల విద్యాలయంలోనే తెలుగు భాష ప్రాచీన అధ్యయన కేంద్రం కొనసాగిందని తెలిపారు. అయితే తమిళ భాషకు ప్రాచీయ భాష హోదా వచ్చినప్పుడు అక్కడి ముఖ్యమంత్రి కరుణానిధి తమిళ భాష ప్రాచీన కేంద్రాన్ని చెన్నైకు తీసుకుపోయరన్నారు. సిఎం జగన్ చొరవతో తెలుగు భాష ప్రాచీన అధ్యయన కేంద్రాన్ని నెల్లూరుకు తరలించడం జరిగిందన్నారు.

## చివరగా 5 కీలక కేసులపై విచారణ

### ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ ముందువరకు కీలక తీర్పులిచ్చిన ఎన్వీ రమణ

### నేటితో ముగియనున్న పదవీ కాలం



**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్వీరమణ శుక్రవారం పదవీవిరమణచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఆయన పదవీవిరమణకు ముందురోజు పలు కీలక కేసులను విచారించారు. బిల్కిస్ బానో అత్యాచార దోషులకు క్షమాభిక్ష ప్రసాదించడంపై సుప్రీంకోర్టులో దాఖలయిన కేసును ఆయన విచారణకు స్వీకరించారు. 2002లో గుజరాత్ అల్లర్ల సందర్భంగా ముస్లిం మహిళ బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం జరిగింది. అయితే ఈకేసులో జీవితఖైదుపడిన 11 మందిని ఇటీవలే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్షమాభిక్ష కింద విడుదలచేసారు. దాంతో గుజరాత్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈక్రమంలో సిపిఎం మహిళా నేత సుభాషిణి ఆలీ, పాత్రికేయురాలు చిత్రనిర్మాత రేవతి లాల్, మాజీ ఫిలాసఫీ ప్రొఫెసర్, ఉద్యమకారణి రూప్‌రేఖావర్మలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరు దాఖలుచేసిన పిటిషన్‌ను చీఫ్‌జస్టిస్ ఎన్వీరమణ, అజయ్ రస్తోగి, జస్టిస్ విక్రమ్‌నాథ్‌లతోకూడిన ధర్మాసనం నేడు విచారించింది. గుజరాత్‌ప్రభుత్వానికి నోటీసులుజారీచేసింది. ఈ 11మంది దోషులను ఈ కేసులో వాదులుగాచేర్చాలని స్పష్టంచేసారు. అలాగే ఇజ్రాయిల్ కంపెనీనుంచి భారత ప్రభుత్వం కొనుగోలు చేసిన పెగాసస్ సాఫ్ట్‌వేర్‌సాయంతో ప్రముఖుల ఫోన్లపై నిఘా వేస్తున్నారని కొంతకాలం కిందట తీవ్రదుమారం రేగింది. కేంద్రం నిఘా నేత్రం కింద అనేకమంది విలేకరులు, రాజకీయపార్టీలనాయకులు, సామాజిక ఉద్యమకారులు, న్యాయవాదులు అధికారులు ఒక సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఇతరులు కూడా ఉన్నారంటూ ఆరోపణలు వినిపించాయి. పెగాసస్ కుంభకోణంలో నిగ్గు తేల్చేందుకు సుప్రీంకోర్టు ముగ్గురుసభ్యులతోనిపుణుల కమిటీని కూడా ఏర్పాటుచేసింది. ఈ కేసుకు సంబంధించిన విచారణను కూడా ఎన్వీరమణతో ఉన్న బెంచ్‌చేపట్టింది. తాము పరీక్షించిన 29 మొబైల్‌ఫోన్లలో పెగాసస్ స్పైవేర్ కనిపించలేదని ముగ్గురుసభ్యుల నిపుణుల కమిటీ సుప్రీంకోర్టుకు నివేదించింది. అయితే ఆ 29 ఫోన్లలో ఐదు ఫోన్లలో ఓమాల్వేర్‌కనిపించిందని, కానీ అది పెగాసస్ స్పైవేర్‌కాదని సుప్రీంకోర్టుకు నివేదించింది. అదేసమయంలో కేంద్ర ప్రభుత్వం తాము ఏర్పాటుచేసిన నిపుణుల కమిటీకి సహకరించలేదన్న విషయం కూడా సుప్రీం గుర్తించింది. ఈ నివేదికను సుప్రీంకోర్టు వెబ్‌పోలట్‌లోకి అప్‌లోడ్‌చేసే అవకాశంఉందని ఎన్వీరమణ ధర్మాసనం సూత్రప్రాయంగాతెలిపింది. కాంగ్రెస్‌నేత చిదంబరం కేంద్ర హోంమంత్రిగా ఉన్న

≫2

## పసిపిల్లల విక్రయం కేసులో డాక్టర్ ఉమాశంకర్ ఎఫ్ఐఆర్ నమోదు

**గుంటూరు క్రైం, ఆగస్టు 25, ప్రభాతవార్త:** పసిపిల్లల విక్రయంకు సంబంధించిన కేసులో మాజీ మంత్రి కుమారుడు పేరు నమోదు కావడం చర్చనీయాంశంగా మారింది. చిన్నారుల విక్రయాలకు సంబంధించి ఈ ఏడాది జూన్ నెలలో ఏలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. కేసులో మొత్తం 11 మందిని గుర్తించి వారిలో ఇప్పటికే 10 మందిని అరెస్ట్ చేశారు. 11వ వ్యక్తిగా మాజీ మంత్రి శనక్కాయల అరుణ కుమారుడు డాక్టర్ ఉమాశంకర్ పేరును పోలీసులు ఎఫ్ఐఆర్‌లో నమోదు చేశారు. కేసుకు సంబంధించి బుధవారం ఏలూరు పోలీసులు గుంటూరువచ్చారు. కొత్తపేట పోలీసుల సాయాన్ని కోరారు. వారితో కలసి పోలీసులు ఉమాశంకర్‌ను అరెస్ట్ చేయడం కోసం కొత్తపేటలోని అహల్య నర్సింగ్ హోమ్‌కు వచ్చారు. ఆయన లేక పోవడంతో వత్తిగా వెనుతిరిగి వెళ్లారు. తనపై కేసు ఉన్నట్లు తెలుసుకున్న అతను అప్పటికే అజ్ఞాతంలోకి వెళ్లినట్లుగా పోలీసులు గుర్తించారు. ఎలాగైనా అతన్ని అరెస్ట్ చేయాలని ఏలూరు పోలీసులు పట్టుదలతో ఉన్నట్లు

≫2

## కుప్పం నుంచే ధర్మపోరాటం

### వైఎస్సార్సీ పతనానికి కౌంట్‌డౌన్ ఆరంభం

### జగన్, డిజిపి, పెద్దిరెడ్డి కుప్పం వస్తే తేల్చుకుందాం

### నాది ప్రజాబలం : చంద్రబాబు



రక్తంతో తడిచిన జెండాను చూపుతున్న ప్రతిపక్ష నేత చంద్రబాబు

**కుప్పం, ఆగస్టు 25 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వం పట్ల వస్తున్న ప్రజావ్యతిరేకత చూసి తట్టుకోలేక వైఎస్సార్సీ శ్రేణులు పోలీసులతో ప్రజలను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని కుప్పం నుంచే ధర్మ పోరాటానికి, ప్రజాపరిరక్షణకు నాంది పలుకుతానని ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గురువారం కుప్పం ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్న క్యాంటీన్ ధ్వంసం, టిడిపి నేతలపై వైఎస్సార్సీ కార్యకర్తలు దాడులకు దిగారు. దీంతో ఆర్‌అండ్‌బి అతిథిగృహం నుంచి చంద్రబాబు నాయుడు బస్టాండు వరకు పాదయాత్ర నిర్వహించి నడిరోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. అనంతరం కార్యకర్తలు, ప్రజలనుద్దేశించి మాట్లాడారు. తనను కుప్పానికి రానీయరా అని ప్రశ్నించారు. సిఎం జగన్‌రెడ్డి, డిజిపి, పెద్దిరెడ్డిలు కుప్పంకు రండి తేల్చుకుందాం అంటూ సవాల్ విసిరారు.

పోలీసులు పక్కకు జరిగితే రెండు నిమిషాల్లో వైఎస్సార్సీ గూండాల కథ చూస్తానన్నారు. వైఎస్సార్సీ పతనానికి కౌంట్‌డౌన్ ప్రారంభమయిందని ఖబడ్దార్ జగన్‌రెడ్డి అంటూ ఆగ్రహించారు. మీకు 60వేల మంది పోలీసులు ఉంటే నాకు 60లక్షల మంది కార్యకర్తలు ఉన్నారని, వైఎస్సార్సీది రౌడీయిజం అయితే తనది ప్రజాబలమని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ దొంగల్ని తరిమికొట్టాలని ప్రజలను కోరారు. న్యాయం కోసం ప్రజా పోరాటాలను తాను ఆపే ప్రసక్తే లేదన్నారు. వైఎస్సార్సీ వీధికో రౌడీని సృష్టించిందన్నారు. కుప్పంలో తనపైనే

≫2




సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శైలజానాథ్

## రాష్ట్రంలో రాహుల్ పాదయాత్ర రాయదుర్గం నుంచి ప్రారంభం

### పిసిసి అధ్యక్షుడు డాక్టర్ శైలజానాథ్

**అనంతపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త బ్యూరో:** మరో స్వాతంత్ర్య పోరాటం లాగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ నాయకత్వాన జరగబోయే భారత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. సాకే శైలజానాథ్ విజ్ఞప్తి చేశారు. రాహుల్ గాంధీ పాదయాత్ర సెప్టెంబర్ 7వ తేదిన తమిళనాడు రాష్ట్రంలోని కన్యాకుమారి నుంచి పాదయాత్ర ప్రారంభమై జమ్ముకాశ్మీర్ వరకు సాగుతుందన్నారు. మార్గ మధ్యలో అన్ని రాష్ట్రాల వారు, అన్ని జిల్లాలవారు ఈ పాదయాత్రలో పాల్గొంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాహుల్ గాంధీ పాదయాత్ర అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం డీ హీరేహాళ్‌లో ప్రారంభమై కర్నూలు జిల్లా మాదవరంలో ముగుస్తుందన్నారు. ఈ పాదయాత్రను అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతపురం జిల్లాకాంగ్రెస్ కార్యాలయంలో గురువారం భారత్‌జోడో యాత్ర సన్నాహక సమావేశం జరిగింది. పిసిసి అధ్యక్షులు బద్లపల్లి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సన్నాహక సమావేశానికి ఏపిసిసి అధ్యక్షులు డా. శైలజానాథ్‌తో పాటు ఏపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు డా. తులసిరెడ్డి, మస్తాన్‌వలి, ఏఐసిసి సభ్యులు, ఆంధ్రప్రదేశ్ పరిశీలకుడు మయ్యప్పన్, కేంద్రమాజీ మంత్రులు పల్లంరాజు, కనుమూరు బాబురాజు, ఏఐసిసి సభ్యులు గిడుగు రుద్రరాజు, మడకశిర మాజీ ఎమ్మెల్యే సుధాకర్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు దాదాగాంధీ, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్ తది

≫2



## కరోనా సమాచారం

| | |
|---|---|
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 60.36 కోట్లు |
| మరణాలు | 64.80 లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 10,725 |
| మరణాలు | 36 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 298 |
| మృతులు | 0 |

కేంద్ర ఆర్థికశాఖతో చర్చలు సానుకూలం 2లో



గురువారం పెడనలో బహిరంగసభనుంచి కంప్యూటర్ మీట నొక్కి నేతన్న నేస్తం లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమచేస్తున్న సిఎం జగన్

# 5 కీలక కేసులపై విచారణ

సమయంలో ఆయన కుమారుడు కార్తీ చిదంబరం ఓ చైనా కంపెనీ వ్యక్తులకు వీసాలు ఇప్పించారని, అందుకు బదులుగా భారీ ముడుపులు అందుకున్నారని సిబిఐ అభియోగాలునమోదు చేయగా ఇడి మనీలాండరింగ్‌కేసునమోదుచేసింది. ఈకేసులో కార్తి చిదంబరం దాఖలుచేసిన సమీక్షా పిటిషన్‌నేడు రమణ బెంచ్‌ముందుకు విచారణకు వచ్చింది. ఇడిఅభియోగాలను సమర్థిస్తూ సుప్రీం కోర్టు జులై 27న ఇచ్చినతీర్పును సమీక్షించాలనికార్తి చిదంబరం తన పిటిషన్‌లోకోరారు. దీనిపై స్పందించిన ఎన్వీరమణ ధర్మాసనం కేంద్రానికి రెండు నిర్దిష్ట అంశాలపై నోటీసులు జారీచేసింది. ఈకేసులో నిందితుడికి ఎన్‌ఫోర్స్‌మెంట్‌కేస్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్టు ఇవ్వకపోవడాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. నేరారోపణలు నిరూపితం కానంతవరకూ ఎవరినీ దోషిగా పేర్కొనలేమని ఈకేసులో ఇది తిరోగమన దిశలో కనిపిస్తోందంటూ ప్రస్తావించింది.

ఈ రెండు అంశాలపై కేంద్రంనుంచి వివరణ కోరింది. అలాగే ప్రధాని నరేంద్రమోడీ జనవరి ఐదున పంజాబ్‌పర్యటనకు వెళ్లిన సందర్భంగా ఆయన కాన్వాయ్‌లోకి నిరసనకారులు రావడం, కాన్వాయ్‌నిలిచిపోవడం తెలిసిందే. ఇది భద్రతా ఉల్లంగనల కిందికి వస్తుందంటూ లాయర్స్ వాయిస్ అనే సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్రధాని భద్రతా వ్యవస్థలో ఉల్లంగనలపై కోర్టు ఆద్వర్యంలో దర్యాప్తుచేయాలని ఆ సంస్థకోరింది. దీనిపై సానుకూలంగా స్పందించిన సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ ఇందు మల్హోత్రా నేతృత్వంలో దర్యాప్తుకమిటీని నియమించింది. ఈ విచారణను కూడా చీఫ్‌జస్టిస్ ఎన్వీరమణ గురువారం నిర్వహించారు. ఫిరోజ్‌పూర్ ఎస్ఎస్‌పి శాంతిభద్రతలను కాపాడే క్రమంలో తన విధినిర్వహణలో విఫలం చెందారంటూ ఇందుమల్హోత్రా కమిటీ సుప్రీంకోర్టుకు నివేదించింది. అంతేకాకుండా కమిటీ సూచించిన మేరకు ప్రధాని భద్రతకు తీసుకోవాల్సిన మరిన్న చర్యలను కూడా ఎన్వీరమణ ఆధ్వర్యంలోని బెంచ్ పరిగణనలోనికి తీసుకుంది. ఇక ఐదో కేసుగా 2002 గుజరాత్ అల్లర్లనేపథ్యంలో అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ తదితరులచుట్టు ఉచ్చుబిగించేందుకు తప్పుడు పత్రాలు సృష్టించారంటూ సామాజిక ఉద్యమకారిణి తీస్తా సెతల్వాద్‌ను అరెస్టుచేసారు. దాంతో బెయిల్‌కోరుతూ తీస్తా సెతల్వాద్ సుప్రీం కోర్టులో బెయిల్‌పిటిషన్ దాఖలుచేసారు. ఈ పిటిషన్‌కూడా జస్టిస్ ఎన్వీరమణ బెంచ్‌కు వచ్చింది. ఈనెల 22వ తేదీ విచారణలో సుప్రీంకోర్టు కేంద్రానికి నోటీసులు జారీచేస్తే తమకు మరికొంత వ్యవధికావాలని సుప్రీంకోర్టును కోరింది. దాంతో ఎన్వీరమణ బెంచ్ ఈకేసును ఆగస్టు 30కి వాయిదావేసింది. అలాగే హైదరాబాద్‌లో జర్నలిస్టు సొసైటీకి సంబంధించి దాఖలయిన కేసును కూడా సుప్రీం సిజె పరిష్కరించారు. సుదీర్ఘకాలంగా విచారణజరుగుతున్న ఈకేసులో జర్నలిస్టులు ఇప్పటికే భూమికి 1.37 కోట్లు చెల్లించారని, ఆ భూమిని సొసైటీకి అప్పగించాలని చెపుతూ వారి ఇళ్లనిర్మాణాలకు అనుమతించాలనికూడా సుప్రీం చీఫ్‌జస్టిస్ ఉత్తర్వులు వెలువరించారు. ఈ తీర్పుపై ప్రభుత్వంతోపాటు పలు పాత్రికేయ సంఘాలు కూడా ఎంతో హర్షం వ్యక్తంచేసాయి.

# అన్నివర్గాలకు సమప్రాధాన్యం

వాత రూ.15వేలుకు చేరిందన్నారు.మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్ళలో గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రూ.103 కోట్ల బకాయిలతో సహా రూ.393.30కోట్ల నిధులు నేతన్నల సంక్షేమం కోసం ఆప్కో ఇచ్చిందన్నారు. ఆప్కో వస్త్రాలకు ఆన్‌లైన్ ద్వారా అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం కల్పించి నేతన్నల ఆదాయం పెంచేందుకు ప్రముఖ ఈ- కామర్స్ సంస్థలతో తమ ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుందన్నారు. ఆమెజాన్,మైన్‌త్రా,ఫిల్ప్‌కార్ట్,గోకోప్,లూమ్ ఫ్లోక్స్, మీత్రావ్,పేటీఎం వంటి వ్యాపార దిగ్గజాలతో ఒప్పందాలు చేసుకున్నట్లు వివరించారు. కులమతాలకు,వర్గాలకు,పార్టీలకతీతంగా లంచాలు.వివక్ష.ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా సొంత మగ్గం ఉన్న అర్హులందరికి సంతృప్త స్థాయిలో మేలు జరుగుతుందన్నారు.అర్హులై ఉండి ఒక వేళ ఏ కారణం చేతనైనా వివిధ సంక్షేమ పథకాల లబ్ధి అందని వారికి మరో అవకాశాన్ని కుడా ఇస్తూ, ప్రతిఏటా జూన్,డిసెంబర్ లబ్ధిని అందజేస్తున్నట్లు తెలిపారు. పొరపాటున మిగిలిపోయి ఉంటే మీగ్రామ/వార్డు సచివాలయాల్లో మరలా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకు వార్డు వాలంటీర్‌ల సహాయం తీసుకోవాలన్నారు.మీ అప్లికేషన్ మళ్ళీ పరిశీలించుకోవాలన్నారు. అర్హులైన వారికి తమ ప్రభుత్వం ఎలా ఇవ్వాలా అని ఆరాటపడే ప్రభుత్వం తమదన్నారు.బీసీల కోసం తన ప్రబుత్వం శాశ్వత బీసీ కమీషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు.బీసీ కులాలకు 56 ఆర్థిక సంస్థలు ఏర్పాటు చేసామన్నారు.బీసీలను బాక్‌బోన్ క్లాసులుగాఆ అంటే వెన్నుమూడ కులాలుగా మారుస్తున్నామన్నారు. నామినేటేడ్ పదవులో 50శాతం ఎస్సీ,ఎస్టీ ,బీసీ,మైనార్టీ వర్గాలకు ఇవ్వాలని చట్టం చేసిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు.అంతేకాకుండా ఇందులోను 50శాతానికిపైగా రిజర్వేషను అక్కచెల్లెమ్మలకు కల్పించామన్నారు.తమ ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ వర్గాల కీలక స్థానం కల్పిస్తోందన్నారు.మూడేళ్ళ నలుగురు బీసీలను రాజ్యసభకు పంపిందన్నారు.ఎస్సీ,ఎస్టీ ,బీసీ,మైనార్టీ వర్గాలకు చెందిన 18మందిని శాసనమండలికి పంపించామన్నారు.తమ ప్రభుత్వం ప్రజలకు మంచిచేస్తుంటే ఓర్వలేక పోతున్నారన్నారు. పనిగట్టుకుని విషం కుక్కుతున్నారన్నారు. వారి పన్నాగాలను ప్రజలు గమనిస్తునే ఉన్నారన్నారు.ఈ సభ వేదికపై ఉండగానే కోర్టు నుంచి ఒక శుభవార్త వచ్చిందన్నారు.మచిలీపట్టణం పోర్టు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించిందన్నారు.ముఖ్యమం త్రి జగన్ ఈ విషయం చెబుతుండగా ఆయనకు మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య స్వీట్ తిన్పించారు.పెడన నియోజకవర్గానికి సంబంధించి అన్ని రకాల అభివృద్ధి పనులకు రూ.102కోట్లు నిధులు కేటాయించాలని కోరారన్నారు.ఆ నిధులన్నింటిని విడుదల చేస్తామని ప్రకటించారు. మంచి జరుగుతుంటే జీర్ణించుకోలేని స్థితిలోతన వ్యతిరేక కుట్రదారులు ఉన్నారన్నారు. కోట్ల మందికి మంచి చేయడానికి దేవుడు తనకు ఈ ముఖ్యమంత్రి పదవిని ఇచ్చాడనుకుంటే, అప్పుడు ఆ నమ్మకాన్ని ప్రజలపై పెట్టుకుని పాలన చేస్తారన్నారు.తాను ఇవ్వాళ చేస్తున్నది అదేనన్నారు,దేవుడు తన ఇచ్చిన పదవిని ఆయనపై నమ్మకం పెట్టుకుని మంచి చేయడానికి ఉపయోగిస్తునా న్ననన్నారు.గతంలో రాష్ట్ర ప్రభుత్వ వార్షిక అప్పుశాతం పెరుగుదల 19శాతం ఉంటే,తమ ప్రభుత్వ హయంలో 15శాతం మాత్రమే ఉందన్నారు.వివిధ పథకాల రూపేణ అన్ని వర్గాల ప్రజలకు పేదరికం అర్హత గత మూడేళ్ళలో రూ.1.65లక్షల కోట్లు ఆర్థిక చేయూతను అందించామన్నారు.దేవుడి దయతోను, ప్రజల దీవెనలతోనే తాము మంచి పనులు చేయగలుగుతున్నామనా న్నరు.గృహ నిర్మాణశాఖా మంత్రి జోగి రమేష్, పర్యాటకశాఖా మంత్రి ఆర్కే రోజా,పరిశ్రమలశాఖా మంత్రి గుడివాడ అమర్నాద్,మాజీ మంత్రులు పేర్ని వెంకట్రామయ్య(నాని),కొడాలి వెంకటేశ్వరరావు(నాని), ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను,పామర్రు ఎంఎల్ఏ కైలే అనిల్‌కుమార్,ఎంఎల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసిన 2020 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారులు

# ధర్మపోరాటం

దాడికి దిగుతున్నారని ఇది కుప్పం చరిత్రలో చీకటి రోజు అని పేర్కొన్నారు. కుప్పంలో ఇంత జరిగినా ఎస్పీ ఎక్కడున్నారని ప్రశ్నించారు. పోలీసులు చట్టాన్ని కాపాడాలన్నారు. సిఎం జగన్‌రెడ్డి పోలీసులను కీలుబొమ్మలు చేసి ఆడిస్తున్నారన్నారు. పోలీసులతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. కోర్టులంటే లెక్కలేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉందా అని ప్రశ్నించారు. తన పాలనలో శాంతిభద్రతలకు ప్రాధాన్యత ఇచ్చానన్నారు. మగవారు సైతం నడిరోడ్డుపై నడిచే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. పోలీసులు తమ ఆత్మసాక్షిని అడగాలన్నారు. సిఎం జగన్‌రెడ్డి ప్రతిపక్షం లేకుండా చేయాలని చూస్తున్నారని జగన్‌రెడ్డికి సిగ్గుందా అని విమర్శించారు. రాష్ట్రమంతా తిరుగుబాటు వస్తుందన్నారు. వైఎస్సార్సీ కంటే బ్రిటీష్‌వారే నయమని పేర్కొన్నారు. తాను 24 క్లెమోర్‌మైన్లకే భయపడలేదన్నారు. తమ మంచి తనాన్ని వైఎస్సార్సీ నేతలు అలుసుగా చూడొద్దని టిడిపి కార్యకర్తలను ఎవరైనా కొడితే నేరుగా వాళ్లింటికే వెళ్తానని పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మాజీ గంగమ్మ గుడి ఛైర్మన్ పార్థసారథి వద్ద 30లక్షలు తీసుకుని మరో వ్యక్తి 40లక్షలు ఇస్తే అతనికి పదవి ఇచ్చారని దీంతో పార్థసారథి రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. అనంతరం అతని కుటుంబానికి పెద్దిరెడ్డి, ఎమ్మెల్సీలు ఐదైదు లక్షలు ఇస్తారా అని ప్రశ్నించారు. ఈ సంఘటనపై తాను ప్రైవేట్ కేసు వేస్తానని పోలీసులు కూడా విచారించాలన్నారు. వైఎస్సార్సీవి చిల్లర రాజకీయాలు అని విమర్శించారు. తనకు ప్రజలే బలమని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేతలు గోపీనాథ్, గాజుల ఖాదర్‌బాషా, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ తదితర నేతలు పాల్గొన్నారు.

# భారత్ అభివృద్ధి

యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన వంటి కార్మికులకు భద్రత కల్పించిన ప్రభుత్వ వివిధ ప్రయత్నాలను ప్రధాని పునరుద్ఘాటించారు. ఈ పథకాలు వారి కష్టానికి, సహకారానికి గుర్తింపునిచ్చాయని తెలిపారు. దేశ అభివృద్ధిలో కార్మికుల శ్రమ, భాగస్వామ్యం ఎనలేనిదని కొనియాడారు. 29 కార్మిక చట్టాలు నాలుగు సాధారణ లేబర్ కోడ్‌లుగా మార్పు చెందాయని, ఇది కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఆరోగ్య భద్రత ద్వారా సాధికారతను నిర్ధారిస్తుందన్నారు. మారుతున్న పరిస్థితులను అనుగుణంగా మనమంతా మారాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. త్వరిత గతిన నిర్ణయాలు తీసుకుని వాటిని వేగంగా అమలు చేయడం ద్వారా నాలుగో పారిశ్రామిక విప్లవాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఈ రంగంలో సరైన విధానాలు, ప్రయత్నాలు భారత దేశాన్ని ప్రపంచ నాయకత్వం వహించడానికి సహాయపడతాయన్నారు. దేశ కార్మిక మంత్రిత్వ శాఖ 2047 సంవత్సరానికి సంబంధించిన దూరదృష్టి ప్రణాళికను అమృత్ కాల్ సమయంలో సిద్ధం చేస్తోందన్నారు. భారత దేశ జనబలాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ 21వ శతాబ్దంలో దేశం విజయం దానిని ఎంత మేరకు సద్వినియోగం చేసుకుంటుందనే దానిపై ఆధారపడి ఉంటుందన్నారు. అత్యున్నత-నాణ్యత కలిగిన నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని సృష్టించడం ద్వారా మనం ప్రపంచ అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చునన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలతో భారత దేశం వలస, చలనశీలర, భాగస్వామ్యాలపై ఒప్పందాలు కుదుర్చుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. కార్మికుల సంక్షేమ కోసం పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మరింత సమన్వయాన్ని సృష్టించేందుకు ఈ జాతీయ సదస్సు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

# ఉపరాష్ట్రపతిని కలిసిన ఎంపీ విజయసాయిరెడ్డి

## 193.31 కోట్లు వైఎస్సార్ నేతన్న నేస్తం నిధులు విడుదల

**విశాఖపట్నం, ఆగస్టు 25, ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీ పార్లమెంటరీ నాయకుడు వి.విజయసాయిరెడ్డి గురువారం ఢిల్లీలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఉపరాష్ట్రపతి నివాస్‌లో కలిసినట్లు తన ట్విట్టర్‌లో పేర్కొన్నారు. వరుసగా నాలుగో ఏడాది నేతన్న కుటుంబాలకు వైఎస్సార్ నేతన్న నేస్తం పథకాన్ని జగన్ ప్రభుత్వం అమలుచేస్తోందని ఆయన తెలిపారు. అర్హులైన సొంత మగ్గం కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి ఏడాదికి 24వేల వంతున ఆర్థికసాయాన్ని అందజేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 80,546 మంది నేతన్నలకు నాలుగవ విడత 193.31 కోట్ల రూపాయలను సీఎం జగన్ గురువారం నేరుగా లబ్ధిదార్ల ఖాతాల్లో జమ చేశారన్నారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:25/08/22

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:149 | DAY - KUIL SERIES Dr No:149 |
| 1st Prize Rs.100000/- 857106 | 1st Prize Rs.100000/- 551789 |
| 2nd Prize Rs.7000/- 21333 | 2nd Prize Rs.7000/- 33210 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15037 20400 27228 27360 28326 | 01136 07014 14953 25165 32271 |
| 43327 43517 45324 51830 61140 | 38912 58144 71031 93096 98433 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0377 2970 3288 3896 4551 6811 7550 | 0149 1600 4935 5567 6543 6746 6785 |
| 8033 8287 9900 | 7405 9803 9967 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1020 1190 1353 1678 2231 3864 4476 | 2040 3406 4651 5388 5512 6568 7224 |
| 7901 8542 9636 | 7695 8713 9047 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0068 1314 2769 4550 6428 7435 8938 | 0016 0831 2386 3360 4851 7240 8885 |
| 0099 1425 2774 4556 6446 7501 9089 | 0137 0951 2396 3494 5010 7311 8938 |
| 0187 1469 2803 4714 6579 7572 9224 | 0222 0983 2525 3585 5144 7489 8960 |
| 0299 1492 2860 4857 6635 7598 9327 | 0272 1157 2551 3637 5234 7507 8988 |
| 0392 2069 2866 4916 6698 7806 9524 | 0451 1216 2553 3651 5336 7573 9066 |
| 0393 2150 2908 5189 6863 7871 9597 | 0464 1261 2692 3835 5783 7578 9102 |
| 0411 2174 2942 5198 6870 7991 9690 | 0546 1287 2832 3852 5940 7705 9234 |
| 0563 2320 3180 5389 6900 7993 9713 | 0554 1607 2900 3854 6044 7851 9565 |
| 0569 2433 3406 5435 6907 8229 9716 | 0594 1666 2904 3935 6122 8003 9719 |
| 0707 2448 3709 5710 7015 8332 9784 | 0621 1750 3007 4171 6137 8192 9825 |
| 0786 2490 3870 5904 7108 8528 | 0662 2085 3019 4387 6143 8275 |
| 1019 2573 4067 5953 7112 8634 | 0668 2204 3070 4506 6188 8412 |
| 1031 2592 4095 6003 7202 8689 | 0689 2207 3227 4623 6862 8467 |
| 1088 2628 4132 6030 7222 8714 | 0755 2313 3266 4743 6914 8613 |
| 1231 2768 4348 6423 7276 8822 | 0787 2356 3317 4843 6957 8818 |

**ROSA DEER PLATINUM THURSDAY**
DrawDate on:25/08/22

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:149 | DAY - DEER SERIES Dr No:149 |
| 1st Prize Rs.100000/- 789935 | 1st Prize Rs.100000/- 369371 |
| 2nd Prize Rs.7000/- 88402 | 2nd Prize Rs.7000/- 35485 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09404 13296 22571 28153 31537 | 01389 08294 22254 26011 31684 |
| 36097 41240 45496 74142 78999 | 40413 42471 51793 81115 97436 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0103 2608 4489 5334 5590 7019 8054 | 0275 0498 2193 4105 6047 6065 7879 |
| 8172 8635 9349 | 8109 8763 9064 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0595 0700 4340 5908 6345 6408 8211 | 0308 0826 3995 4911 5498 5994 6148 |
| 8299 9193 9820 | 7249 7896 9938 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0102 1690 3284 4680 5607 6940 8482 | 0017 1030 2783 4394 5729 7373 8226 |
| 0229 1790 3374 4795 5637 6996 8548 | 0053 1116 3024 4498 5804 7425 8227 |
| 0272 1798 3502 4855 5724 7127 8733 | 0095 1187 3029 4522 6004 7452 8830 |
| 0346 1922 3762 4891 5766 7129 8743 | 0144 1438 3059 4570 6067 7499 9187 |
| 0580 2297 3858 4902 5777 7139 8988 | 0157 1549 3082 4841 6186 7567 9269 |
| 0800 2470 3899 4909 5868 7168 9049 | 0172 1581 3096 4876 6295 7643 9289 |
| 0957 2477 4043 4992 5897 7303 9571 | 0214 1600 3439 4898 6329 7722 9368 |
| 0981 2549 4097 5009 5927 7312 9573 | 0312 1720 3456 4949 6368 7749 9650 |
| 1057 2656 4236 5020 6104 7375 9842 | 0315 1849 3524 4982 6432 7751 9889 |
| 1171 2778 4237 5028 6137 7624 9980 | 0531 1876 3603 4997 6990 7858 9890 |
| 1216 2830 4326 5121 6198 7761 | 0598 1899 3712 5127 6998 7894 |
| 1383 2934 4411 5345 6610 7859 | 0661 2369 3719 5263 7066 7902 |
| 1438 3066 4534 5350 6611 7945 | 0888 2382 3955 5322 7130 7936 |
| 1542 3197 4536 5450 6668 8087 | 0957 2393 4140 5598 7191 8010 |
| 1579 3225 4632 5559 6684 8279 | 0970 2519 4361 5600 7276 8073 |

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:25/08/22

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:149 | DAY - VAIRAM SERIES Dr No:8 |
| 1st Prize Rs.100000/- 435763 | 1st Prize Rs.50000/- 349852 |
| 2nd Prize Rs.7000/- 60818 | 2nd Prize Rs.7000/- 10089 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07026 22887 24554 32394 32627 | 20489 32554 37716 40847 50582 |
| 43394 65544 76021 83119 96767 | 50756 58480 76329 83458 89360 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0167 0357 0781 1368 1699 4569 4766 | 2476 4338 4573 4785 5655 6026 7887 |
| 6272 6853 9302 | 8238 9186 9245 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1273 4021 5375 6184 6579 7802 8006 | 0891 2919 3422 3995 4780 4795 7079 |
| 9155 9500 9603 | 7856 7983 9534 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0398 1833 3202 4618 5899 7355 8857 | 0083 1471 2820 4852 6087 6881 8346 |
| 0504 1844 3271 4683 5969 7445 9001 | 0096 1472 2936 4954 6117 6923 8556 |
| 0664 1918 3416 4722 5996 7467 9087 | 0143 1505 3122 4988 6231 6955 8632 |
| 0732 2014 3456 4774 6053 7782 9093 | 0172 1523 3142 5000 6234 6961 8837 |
| 0840 2041 3800 4846 6066 8093 9232 | 0243 1604 3190 5030 6262 7128 9069 |
| 1008 2226 3816 4876 6074 8187 9335 | 0246 1620 3248 5161 6336 7131 9175 |
| 1139 2330 3898 4974 6130 8362 9406 | 0300 1841 3283 5182 6465 7655 9458 |
| 1188 2334 3917 5140 6327 8380 9663 | 0572 1842 3814 5186 6485 7682 9844 |
| 1196 2552 3924 5256 6330 8479 9704 | 0637 2080 3920 5421 6503 7802 9942 |
| 1335 2601 4066 5361 6372 8496 9898 | 0645 2154 3961 5485 6542 7943 9959 |
| 1353 2652 4267 5519 6408 8550 | 0752 2292 4041 5666 6548 8033 |
| 1393 2664 4274 5538 6473 8644 | 1058 2369 4056 5929 6640 8042 |
| 1489 2950 4362 5658 6803 8650 | 1149 2454 4254 5931 6826 8059 |
| 1589 3093 4565 5748 7156 8811 | 1409 2659 4648 5951 6851 8305 |
| 1725 3181 4581 5863 7208 8840 | 1415 2748 4652 6068 6854 8320 |

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:25/08/22

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:149 | DAY - MANI SERIES Dr No:8 |
| 1st Prize Rs.50000/- 271298 | 1st Prize Rs.50000/- 489634 |
| 2nd Prize Rs.7000/- 37457 | 2nd Prize Rs.7000/- 40709 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04144 07386 08096 08747 14003 | 11128 12196 33910 37654 49252 |
| 26106 30716 40783 60935 79039 | 65227 66993 70486 86638 87110 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0283 1875 3905 4073 4375 4756 5656 | 0198 1784 2830 4418 5146 5975 6231 |
| 6403 8870 9207 | 7431 8034 8667 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0684 1048 3480 3852 4736 5502 5709 | 0942 1365 2611 3301 3984 4005 4072 |
| 6150 6887 9497 | 5800 8070 9507 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0093 1971 3043 5469 6556 7704 8833 | 0037 1410 2938 4389 6393 7767 9304 |
| 0225 1986 3085 5603 6647 7828 8994 | 0099 1549 3047 4499 6435 7803 9317 |
| 0270 2110 3167 5674 6708 7942 9262 | 0303 1574 3087 4694 6538 8068 9359 |
| 0639 2220 3184 5756 6749 7963 9273 | 0309 1718 3095 4810 6602 8116 9419 |
| 0772 2268 3711 5901 6753 8022 9299 | 0356 1864 3272 5338 6646 8211 9481 |
| 0851 2332 3827 5932 7042 8089 9443 | 0407 1882 3408 5362 6672 8336 9552 |
| 0892 2381 3960 5953 7152 8106 9544 | 0526 2138 3476 5497 6678 8398 9567 |
| 0983 2391 4331 6030 7169 8171 9795 | 0528 2259 3729 5672 6729 8694 9613 |
| 1155 2479 4340 6033 7198 8355 9810 | 0667 2404 3783 5833 6757 8709 9703 |
| 1182 2547 4439 6146 7278 8398 9957 | 0713 2475 3844 5872 6847 8892 9981 |
| 1198 2597 4856 6173 7309 8478 | 0743 2710 3992 5888 7117 8917 |
| 1781 2728 4911 6428 7366 8513 | 0915 2719 4058 6097 7184 8943 |
| 1782 2746 5166 6442 7407 8516 | 0997 2795 4104 6134 7272 9155 |
| 1897 2752 5211 6455 7431 8536 | 1149 2805 4156 6208 7738 9195 |
| 1904 2866 5341 6501 7625 8710 | 1242 2831 4345 6318 7747 9302 |

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:25/08/22

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:149 | DAY - VISHNU SERIES Dr No:149 |
| 1st Prize Rs.50000/- 823629 | 1st Prize Rs.50000/- 657511 |
| 2nd Prize Rs.7000/- 74994 | 2nd Prize Rs.7000/- 37848 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06227 18902 36159 45558 46665 | 04082 12801 12901 32539 36285 |
| 55511 63843 82838 84041 88374 | 40119 45071 63665 75844 95387 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0132 0891 3878 4333 4596 6866 7606 | 2507 2602 2683 2950 3411 4365 5301 |
| 8299 8398 9396 | 5367 6420 7735 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0937 1366 1626 1911 4035 4589 7404 | 1412 3002 4988 5681 7552 7923 8103 |
| 8376 9976 9980 | 8939 8986 9764 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0117 1964 3663 4811 6096 7467 9353 | 0090 1603 2632 3812 5737 7754 9092 |
| 0252 1976 3704 5185 6177 7871 9449 | 0151 1644 2704 3861 6007 7900 9123 |
| 0269 2140 3750 5316 6208 7918 9470 | 0498 1863 2776 3945 6023 8082 9274 |
| 0559 2394 3772 5410 6376 8279 9804 | 0543 1949 2830 4010 6069 8168 9324 |
| 0724 2444 4007 5424 6403 8352 9811 | 0645 2035 3019 4106 6473 8169 9340 |
| 0736 2498 4038 5429 6536 8424 9847 | 0699 2065 3168 4166 6474 8369 9447 |
| 0833 2778 4123 5593 6776 8469 9854 | 0703 2131 3311 4278 6483 8406 9580 |
| 0838 2782 4298 5643 7030 8555 9866 | 0724 2169 3398 4402 6485 8467 9683 |
| 0841 3008 4349 5663 7067 8641 9891 | 0797 2202 3408 4725 6495 8499 9690 |
| 0876 3150 4479 5690 7084 8714 9974 | 0899 2228 3454 4920 6547 8542 9974 |
| 1146 3258 4628 5693 7130 8779 | 1010 2298 3482 4933 6790 8815 |
| 1432 3412 4676 5768 7269 8895 | 1123 2314 3490 5080 6907 8856 |
| 1478 3430 4755 5893 7351 8989 | 1189 2497 3610 5083 7177 8933 |
| 1859 3570 4766 5983 7365 9057 | 1527 2509 3637 5319 7497 8956 |
| 1943 3659 4772 6019 7440 9179 | 1591 2605 3750 5409 7635 9039 |

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:25/08/22

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:149 | DAY - LION SERIES Dr No:8 |
| 1st Prize Rs.50000/- 742200 | 1st Prize Rs.50000/- 574418 |
| 2nd Prize Rs.7000/- 86268 | 2nd Prize Rs.7000/- 96980 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18909 29227 31495 42514 53147 | 17688 28559 39306 41475 52823 |
| 53505 64403 75413 86813 97980 | 63621 74887 85380 85874 96612 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1310 2303 2942 3114 3670 3807 3939 | 2440 3102 3709 4136 4605 5054 7127 |
| 5227 5748 9052 | 8618 9231 9467 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0458 0970 2897 3431 5564 7636 7701 | 1516 2644 2974 4110 4562 6416 6494 |
| 7868 8037 9813 | 7008 8776 9667 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0164 1853 2962 4736 6519 8098 9350 | 0073 1790 3643 4621 5806 7335 8514 |
| 0222 1868 3288 4747 6537 8122 9382 | 0313 2145 3736 4716 5859 7339 8537 |
| 0291 1990 3402 4869 6675 8144 9409 | 0327 2153 3823 4800 6076 7371 8564 |
| 0354 1997 3466 5028 6767 8348 9592 | 0481 2467 3903 4894 6124 7381 8700 |
| 0540 2007 3496 5174 6779 8385 9598 | 0487 2487 3986 4968 6238 7441 8728 |
| 0669 2021 3846 5251 6780 8428 9612 | 0623 2543 3989 5088 6261 7518 8785 |
| 0679 2126 3865 5270 6880 8433 9627 | 0634 2761 4087 5119 6314 7521 8804 |
| 0949 2131 4172 5482 6906 8691 9754 | 0698 2957 4129 5196 6482 7527 9339 |
| 1137 2132 4190 5609 6909 8772 9790 | 0721 3060 4183 5230 6745 7541 9479 |
| 1138 2409 4216 5657 7063 8779 9947 | 0763 3088 4235 5360 6835 7741 9480 |
| 1190 2484 4229 5798 7123 8935 | 0844 3142 4262 5372 6878 8300 |
| 1313 2510 4498 5874 7194 9023 | 0893 3321 4305 5454 6923 8356 |
| 1334 2744 4574 5902 7230 9101 | 0921 3491 4322 5631 6951 8476 |
| 1703 2805 4588 6329 7476 9225 | 1457 3579 4467 5673 6989 8488 |
| 1806 2812 4605 6459 7681 9258 | 1769 3629 4614 5782 7062 8494 |

# సిఎం జగన్ కలిసిన అంతర్జాతీయ క్రీడాకారులు



**విజయవాడ.ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** భారత్ స్టార్ షట్లర్.కామన్‌వెల్త్ క్రీడల్లో బంగారు పతక విజేత పీవీ సింధు.అంతర్జాతీయ విజేత పీవీ సింధు,అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి రజనీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి జగన్ వ్యక్తిగత కార్యాలయంలో ఆయనను సింధు కలుసుకున్నారు. బర్మింగ్‌హామ్‌లో జరిగిన కామన్‌వెల్త్ గేమ్స్-2022లో తాను గెలిచిన బంగారు పతకాన్ని సీఎం జగన్‌కు పీవీ సింధు చూపించారు.ఆమెను సీఎం అభినందించారు.మరిన్ని అంతరా ్జతీయ క్రీడా పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు.అంతర్జాతీయ స్థాయిలో హాకీలో ప్రతిభ కనపర్చిన రజనీ తాను సాధించిన ఘనతలను సీఎం జగన్‌కు వివరించారు. ఆమెను సీఎం జగన్ అభినందించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో క్రీడలు,పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి ఆర్కే రోజా,శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్దార్ధరెడ్డి ఉన్నారు.

# రాయదుర్గం నుంచి ప్రారంభం

తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సాకె శైలజానాథ్ మాట్లాడుతూ.. దేశంలో ప్రజలను కులాలు, మతాలుగా విభజిస్తూ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు బిజెపి యత్నిస్తోందని, బడా పారిశ్రామిక వేత్తలకు దేశాన్ని అమ్మివేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. బిజెపి చేస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను నిరసిస్తూ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ నేతృత్వంలో భారత్‌జోడో పాదయాత్రను నిర్వహిస్తోందని కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా మద్యం మాఫియా, విచ్చినగర శక్తులకు వంతపాడుతోందని ఆయన విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు కడుతున్నారని, ప్రభుత్వ చర్యలను, ప్రభుత్వ తప్పులను ఎదుర్కొనేందుకు సిద్దంగాఉండాలని ఆయన కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్రమోదీ, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నదమ్ముల వలే వ్యవహ రిస్తున్నారని, ఇద్దరూ అప్పులఊబిలోకి దేశాన్నిరాష్ట్రాన్ని తీసుకుపోతున్నారని ఆయన విమర్శించారు. బిజెపి, వైఎస్సార్సీ పార్టీలు రాష్ట్రానికి, దేశానికి రాహువు, కేతువుల్లా దాపురించా యని, బిజెపి 8 ఏళ్ల పాలనలో దేశం అప్పుల ఊబిలోకి కూరుకుపోయిందని ఏఐసిసి కార్యనిర్వహక అధ్యక్షులు తులిసిరెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఆస్తులను అమిత్‌షా, ప్రధాని మోదీ అమ్ముతుండగా పారిశ్రామిక వేత్తలు అంబానీ, అదానీలు కొనుగోలు చేస్తున్నారని దేశాన్ని ముక్కలు చేస్తున్నారని ఆయన ద్వజమెత్తారు.

# డాక్టర్ ఉమాశంకర్

సమాచారం. ఈ నేపథ్యంలో అతని సెల్ ఫోన్ సంభాషణలపై నిఘా పెట్టినట్లు వినికిడి. అలాగే వైద్యశాల వద్ద పోలీసులు సాధారణ దుస్తుల్లో నిఘాలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. వాస్తవంగా ఏలూరు పోలీసులు హాస్పటల్ వద్దకు వచ్చిన సమయంలో అతను లోపల ఉన్నాడు. పోలీసులు వచ్చినట్లు తెలియడంతో అతను క్షణకాలంలో అదృశ్యమైనట్లు తెలిసింది. గురువారం కూడా పోలీసులు హాస్పటల్ వద్ద కాపుకాసి ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై ఈస్ట్ డీఎస్పీ సీతారామయ్యను ప్రభాతవార్త వివరణ కోరగా... హాస్పటల్ వద్దకు ఏలూరు నుంచి పోలీసులు వచ్చిన మాట వాస్తవమే అన్నారు. గుంటూరు కొత్తపేట స్టేషన్ పరిధి కావడంతో మమ్మల్ని సాయం కోరడంతో సిబ్బందిని పంపించామన్నారు. కేసు మా పరిధిలో లేక పోవడంతో వివరాలు తనకేమి తెలియవని ఆయన వివరించారు.

# కేంద్ర ఆర్థికశాఖతో చర్చలు సానుకూలం

**విజయవాడ.ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఆర్థిక సమస్యల పరిష్కారంపై కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి సోమనాథనన్‌తో ఏపీ ప్రతినిధుల బృందం గురువారం సాయంత్రం నిర్వహించిన చర్చలు సానుకూల వాతావరణంలో ముగిసాయి. సిఎం జగన్ ఇటీవల ప్రధాని నరేం ద్రమోడీని కలుసుకున్నారు. విభజన హామీలు, రాష్ట్రానికి రావాల్సిన నిధులు,పోలవరం ప్రాజెక్ట్‌కు సవరించిన అంచనాలకు అను గుణంగా నిధులు కేటాయింపు, ప్రత్యేక హోదా అంశాలు ప్రసావించారు.దీని మీద ప్రధాని నరేంద్రమోడీ ఏపీ విభజన చట్టం వాగ్దానాల అమలు,రాష్ట్ర ఆర్థిక సమస్యలు పరిష్కారంపై కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి సోమనాథన్‌ను ఆధ్వర్యంలోని బృందానికి బాధ్యతలు అప్పగించారు.ఈ బృందంతో ఏపీ ప్రతినిధి బృందం నేడు చర్చలు సాయంత్రం మూడు గంటల నుంచి ఇంచుమించి సాయం త్రం ఏడుగంటల వరకు జరిగాయి.ఏపీ తరపున ఎంపీ విజయసాయిరెడ్డి,ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి,ఆర్థికశాఖ అధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు.బేటీ అనంతర విజయసాయిరెడ్డి,బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిడ మీడియాతో మాట్లాడుతూ బేట తమ ప్రతిపాదనలపై కేంద్ర ఆర్థికశాఖ చాలా సానుకూలరీతిలో స్పందించిందన్నారు.

## వారం - వర్జ్యం

**26-8-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె మఖ
చతుర్దశి ఉ.11-11; ఆశ్లేష సా.6-39
వర్జ్యం ఉ.6-22 ల 8-07
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** అన్ని వ్యవహారాల్లో మీదే పైచేయిగా ఉంటుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. వాక్చాతుర్యంతో పనులు పూర్తి.

**కర్కాటకం:** ప్రముఖులతో పరిచయం. తీర్థ యాత్రలు చేస్తారు. గృహ యోగం.

**సింహం:** స్త్రీలకు బాగుంటుంది. రోజంతా ఉత్సాహంగా గడుస్తుంది.చర్చలు వాయిదా.

**కన్య:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి కళాకారులకు ఆర్థిక ప్రోత్సాహం.

**తుల:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. కుటుంబంలో మనస్పర్థలు.

**వృశ్చికం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం.

**ధనుస్సు:** అకారణంగా మనోవేదనకు లోనవుతారు. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. చిరు వ్యాపారులకు బ్యాంకు రుణాలు మంజూరు.

**కుంభం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. విద్యార్థులకు శుభ యోగం.

**మీనం:** స్త్రీలు స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఉద్యోగులకు పనివత్తిడి పెరుగుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మళ్లీ మొదటికొచ్చిన వివాదం



రౌతుసూరమాల సమీపంలో ఉన్న అక్సోరా పరిశ్రమ ఇదే

## అక్సోరా పరిశ్రమ లారీల నిలిపివేత

## పోలీసుల సాయంతో లారీల విడుదల

## గ్రామస్తుల గోడు పట్టించుకునేదెవరు?

**శ్రీకాళహస్తి\తొట్టంబేడు, ఆగస్టు 25 ప్రభాతవార్త:** తొట్టంబేడు మండలంపరిశ్రమల కేంద్రంగా మారింది. అయితే కొన్ని పరిశ్రమలు మానవ మనుగడకే కాకుండా పశువులకు కూడా ప్రకృతికి కూడా హానిచేసే విధంగా ఏర్పాటుచేయడం శోచనీయం. రౌతుసూరమాల గ్రామం సమీపంలోని శాస్త్రి గిరిజన కాలనీ ముందు వెలసిన అక్సోరా పరిశ్రమను రౌతుసూరమాల సర్వేనంబర్ 151లో 1,2,3,4లోసుమారు 18.04 ఎకరాల్లో ఏర్పాటు చేశారు. అయితే ఈ గ్రామస్తులగోడు పట్టించుకునే నాధుడు కరువయ్యారు. పరిశ్రమలు వస్తే ఎంతో మందికి ఉపాధి కలుగుతుందని సంబరపడిన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతకు కేవలం నిరుత్సాహాన్ని మాత్రమే మిగిల్చారు. ఈపరిశ్రమలో బ్యాటరీలనుంచి వచ్చే రసాయినాలను విడిగా తీసి తిరిగి మళ్ళీ రూపొందించి ఈవ్యర్థాలను లారీలో తరలించి ఖాళీ ఉన్న ప్రదేశాల్లో పడేస్తున్నారు. ఈనేపథ్యంలో గతంలో ఈ వ్యర్థాలలో పాడి పశువులు, గొర్రెలు ఉండడంతో వాటికి చెప్పరాని వ్యాధులు అంటుకుని మృతిచెందిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. అయినా కంపెనీ యాజమాన్యం ఒక్కరికీ కూడా ఒక్కపైసా కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని గ్రామస్తులు ఆరోపించారు. పది రోజుల క్రితం రాత్రి మూడు లారీలు వ్యర్థాలను తీసుకెళ్ళడం గమనించిన గ్రామస్తులు లారీలను అడ్డుకుని సచివాలయానికి తరలించారు.

అయితే ఈ లారీను పరిశ్రమ యాజమాన్యం పోలీసుల సహకారంతో విడిపించి తీసుకెళ్లారు. లారీలను అడ్డుకునే అధికారం సచివాలయ అధికారులకు లేదంటూ పోలీసులు చెప్పినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ కాలుష్యాన్ని వెదజల్లి, ప్రజలు, మూగ జీవాల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆక్సోరా పరిశ్రమను వెంటనే మూసివేయాలని పేర్కొన్నారు. ఈపరిశ్రమ నుంచి వచ్చే పొగ వల్ల చిన్నారులకు జ్వరాలు, తలనొప్పి వస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈకాలనీలోసుమారు 60కుపైగా కుటుంబాలుతో పాటు అంగన్‌వాడీ పాఠశాల, మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ఉంది. పరిశ్రమ నిర్మిస్తే ఇక్కడి కాలనీ వాసులకు గ్రామ సమీపంలో ఉన్న ప్రాంతంలో పక్కాఇండ్లు నిర్మించి ఇస్తామన్న హామీని సైతం యాజామన్యం మరచినట్లు ఆవేదన వ్యక్తంచేశారు. ఈపరిశ్రమపై గత ఏడాది సెప్టెంబర్ 28వ తేదీన కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తనిఖీలు చేశారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి చెంచయ్య, సిబ్బందితో అక్కడకు చేరుకుని పరిశ్రమ యాజమాన్యానికి నోటీసులు జారీచేశారు. అక్సోరా పరిశ్రమను మూసివేయాలని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తోందని కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు తాము సచివాలయం ద్వారా పిర్యాదుచేశామని రౌతుసూరమాల గ్రామానికి కార్యదర్శి పేర్కొన్నారు.



# రామనామంతోనే సకలశుభాలు

## భక్తిభావంతో సాగిన బాలకాండ అఖండపారాయణం

**తిరుమల,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** యావత్ ప్రపంచం రాముని ఆశ్రయించి, రామనామం పలికితే సకలశుభాలు సిద్ధిస్తాయని పండితులు వివరించారు. ప్రపంచంలోని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఏడుకొండల వేంకటేశ్వరుని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై గురువారం ఉదయం 7గంటల నుంచి 9వరకు జరిగిన బాలకాండ అఖండపారాయణం భక్తజన రంజకంగా సాగింది. బాలకాండలోని 50వ సర్గ నుంచి 55సర్గల వరకు ఉన్న 153శ్లోకాలను వేదపండితుల అఖండపారాయణంతో తిరుమలగిరులు మార్మోగాయి. మనపూర్వీకులు మనకు అందించిన దివ్యశక్తి మంత్రోచ్చరణ అని,దీంతో సమస్తరోగాలను నయం చేయవచ్చని పండితులు తెలిపారు. కొన్ని వందల సంవత్సరాలుగా మానవులు రామాయణం విన్న, పారాయణం చేయడంవల్లబాధలు తొలగి సుఖసంతోషాలతో ఉన్నట్లు పురాణాల ద్వారా నిరూపితమైందన్నారు. బాలకాండలోని శ్లోకాలను, విషూచికా మహమ్మారి నివారణ మంత్రమును ఎస్వీబిసి ప్రత్యక్ష ప్రసారంలో కోట్లాదిమందిభక్తులు ఒక్కసారి పారాయణం చేస్తే ఫలితం అనంతంగా వుంటుందని పండితులు పేర్కొన్నారు. అఖండ పారాయణంలో ఎస్వీవేదవిశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఎస్వీ ఉన్నత వేదఅధ్యయన సంస్థకు చెందిన వేదపారాయణదారులు, పండితులు,భక్తులు పాల్గొన్నారు.



శిథిలమైన ఆలయాలు

# పునర్నిర్మించడం శ్రీవాణి ట్రస్ట్ లక్ష్యం

## టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల, ఆగస్టు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** పురాతన హిందు దేవాయాలు, శిథిలమైపోతున్న దేవాలయాలను పున:నిర్మించడం, ఆధునీకరించడం కోసం శ్రీవాణి ట్రస్ట్‌ను టిటిడి 2019వ సంవత్సరం ఏర్పాటుచేసినట్లు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇప్పటివరకు శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 500 కోట్లరూపాయలకుపైగా విరాళాలు అందాయన్నారు. శ్రీవాణి ట్రస్టు విరాళాల ద్వారా ఆలయాల్లో అవసరమైన మరమ్మతులు, ధూపదీప నైవేద్యాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 3న జరిగే శ్రీవాణి ట్రస్ట్ సమావేశంలో ఆలయాల నిర్మాణంపై విధివిధానాల రూపొందిస్తున్నామన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా సనాతన హైందవ ధర్మవ్యాప్తి, మత మార్పిడులను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా 1342 ఆలయాలు నిర్మించేందుకు రాష్ట్రదేవాదాయశాఖద్వారా సమరసత సేవా ఫౌండేషన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఇఓ తెలిపారు. సమరసత ఫౌండేషన్‌తో గురువారం సాయంత్రం ఇఓ ధర్మారెడ్డి ఎంఓయు చేసుకున్నారు. సమరసత ఫౌండేషన్ ఛైర్మన్ తాళ్ళూరు విష్ణు, ప్రతినిధి త్రినాధ్, జెఇఓ వీరబ్రహ్మం పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్

# కుంభకోణంలో కీలక నిందితుల అరెస్ట్

విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి: స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో కీలక నిందితులను ఢిల్లీలో సీఐడీ అధికారులు అరెస్ట్ చేసారు. నిందితులను ట్రాన్సిస్ట్ వారెంటుపై విజయవాడ సీఐడీ కోర్టుకు హాజరుపర్చారు. కోర్టు వారికి సెప్టెంబరు 7 వరకు జ్యుడిషియల్ కస్టడీకి కోర్టు ఆదేశించింది,నిందితులు సీఏ విపిన్‌కుమార్ శర్మ, అతని భార్య నీలం శర్మలు ఏపీలో గత ప్రభుత్వ హయంలో జరిగిన సీమెన్స్ కుంభకోణంలో ప్రధాన నిందితులుగా వున్నారు.ఈ కుంభకోణంలో రూ.వేల కోట్లు గల్లంతయినట్లు అభియోగాలున్నాయి.

# కార్మికుల సంక్షేమానికి ప్రధాని పలు పథకాలు

## కేంద్రమంత్రి భూపేందర్‌యాదవ్

**తిరుమల,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత నిచ్చి, అనేక పథకాలు అమలుచేసి లబ్ధిచేకూరుస్తోందని కేంద్రకార్మికశాఖామంత్రి భూపేందర్ యాదవ్ తెలిపారు. కార్మికుల సంక్షేమంలో భాగంగా తిరుపతిలో జరిగే జాతీయ కార్మిక సదస్సులో పలు అంశాలపై చర్చించి మరింత కీలకనిర్ణయం తీసుకునే దిశగా కృషి జరుగుతుందన్నారు.

తిరుపతి-తిరుచానూరు బైపాస్‌లోని ఓ హోటల్‌లో రెండురోజుల జాతీయ కార్మిక సదస్సులో హాజరవ్వడానికి ముందు గురువారం ఉదయం కుటుంబ సభ్యులతో కలసి తిరుమలకు చేరుకున్న కేంద్రమంత్రి భూపేందర్‌యాదవ్ ఆలయంలోనికి చేరుకున్నారు. వీరికి మహద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికి దర్శనం చేయించారు. వెంకన్నను దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. అనంతరం టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే మనసు ఎంతో ఉల్లాసంగా ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# వామపక్షాల నిరసనలతో తిరుపతిలో ఉద్రిక్తత

## ముందస్తుగా గృహనిర్భందాలు, అరెస్ట్‌లు



**తిరుపతి,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో తొలిసారిగా జాతీయ కార్మిక సదస్సు గురువారం మొదలైంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా కేంద్రకార్మికశాఖ ఈ సదస్సును నిర్వహించడంతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన కార్మికశాఖ మంత్రులు, సీనియర్ విభాగం ఐఏఎస్ అధికారులు, కార్యదర్శులు, ఇతర అధికారులు భారీగా విచ్చేశారు. రెండురోజుల జాతీయ కార్మికసదస్సు ఆరంభానికి ముందే తిరుపతి నగరం అట్టుడికింది. వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాలు కార్మిక చట్టాల కోడ్‌లను నిరసిస్తూ జాతీయ సదస్సును అడ్డుకునేందుకు సిద్ధమయ్యారు. గురువారం ఉదయం నుంచి తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం ఈ సదస్సును విజయవంతంగా నిర్వహించేందుకు బుధవారం రాత్రి కఠినమైన ఆంక్షలు విధించింది, అయినా వామపక్షాలు ఈ సదస్సును వ్యతిరేకిస్తూ నిరసనకు తీవ్ర ప్రయత్నం చేశారు. ఓ దశలో సిపిఎం మాజీ ఎంపి మధు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్, సిఐటియు రాష్ట్రనాయకుడు కందారపు మురళి, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రనాథ్ సహా కార్యకర్తలను ఎక్కడికక్కడ ముందుగా గృహనిర్భందాలు, అరెస్టులు చేశారు.

తిరుపతిలోని కృష్ణాపురంఠాణా వద్ద నుంచి కొందరు నేతలు ప్రదర్శనగా సదస్సు జరిగే తిరుచానూరు బైపాస్‌లోని హోటల్ వద్దకు చేరుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయం అందుకున్న పోలీసులు భారీగా మొహరించి ఆందోళనకారులను ఎక్కడికక్కడ అరెస్టుచేసి పోలీసు స్టేషన్‌లకు తరలించారు. ఓ వైపు కార్మికసంఘాల ఆందోళన మరోవైపు బారీగా చేరుకున్న మంత్రులు, ప్రముఖులతో నగరం ఉద్రిక్తతగా మారింది. మాజీ ఎంపి పెనుమల్లి మధు, సిఐటియు రాష్ట్ర నేత గఫూర్, ఏఐటియుసి నేతల ప్రసాద్ ఆధ్వర్యంలో వందమంది కార్యకర్తలను, నాయకులను పోలీసులు అరెస్టు చేసి తరలించారు. పోలీసులకు, నాయకులకు మధ్య పెనుగులాట జరిగింది.

కేంద్రంలోని ప్రధాని మోదీ నిరంకుశ ధోరణి నశించాలని, కార్మికుల హక్కులను కాలరాసేలా ఉన్నటువంటి చట్టాలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను హరిస్తూ చేపట్టిన సదస్సుకు తిరుపతిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆతిథ్యమివ్వడం తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. తిరుపతిలో కార్మికసంఘాల నేతల అరెస్టులను నిరసిస్తూ శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు తిరుపతిజిల్లాకు చెందిన కార్మికసంఘాల నాయకులను నిర్భందించగా, ప్రతిఘటించిన నేతలను ఎక్కడకక్కడ అరెస్టులతో నగరం అట్టుడికింది. ఈ నిరసనల్లో సిఐటియు,ఏఐటియుసి నాయకులు కందారపు మురళి, సుబ్రమణ్యం, జయచంద్ర, సాయిలక్ష్మి, లక్ష్మి, జయంతి, వేణు,మురళి, బుజ్జి, రవి, వెంకటరత్నం, హరికృష్ణ, విజయకుమార్, గంగాభవానీ తదితరులు అరెస్టుఅయ్యారు.

# తిరుపతిలో ప్రారంభమైన జాతీయ కార్మిక సదస్సు

## వర్చ్యువల్ విధానం ద్వారా ప్రారంభోసన్యాసం చేసిన ప్రధాన మంత్రి

తిరుపతి కలెక్టరేట్, ఆగష్టు 25 ప్రభాతవార్త : భారత దేశ కార్మిక సమస్యల పరిష్కారం దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయాన్ని సాధించే సంకల్పంతో కేంద్ర కార్మిక ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ తిరుపలిలో నిర్వహించ తలపెట్టిన రెండు రోజుల జాతీయ కార్మిక సదస్సు ఘనంగా ప్రారంభమైంది. కార్మిక, ఉపాధి కల్పన, పర్యావరణ, అటవీశాఖాల కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ఈ సదస్సును లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమ ప్రారంభంలో సదస్సును ఉద్దేశించి అంతర్జాతీయ వేదిక ద్వారా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. కార్మిక, ఉపాధి కల్పన, పర్యావరణం, అటవీశాఖల కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్, కార్మిక, ఉపాధి కల్పన, పెట్రోలియం, సహజ వాయుశాఖల కేంద్ర సహాయ మంత్రి రామేశ్వర్ తేలి అధ్యక్షతన ప్రారంభమైన ఈ సమావేశంలో దేశంలోని 25 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన కార్మిక శాఖా మంత్రులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ పరిధిలోని వివిధ విభాగాలలో ఉన్న ఆధునాతన సాంకేతికతల వివరాలతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ప్రారంభించారు. కార్మికులకు



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి భూపేందర్ యాదవ్

సార్వత్రిక సామాజిక రక్షణ, అందరికీ మెరుగైన ఉపాధి అవకాశాలే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలద్వారా ప్రస్తుతం అమలులో ఉన్న సామాజిక భద్రతా పథకాల సమన్వయం కోసం ఈ శ్రమ్ పోర్టల్ ఏకీకరణ ఇతివృత్తంతో తొలి సమావేశం జరిగింది.

# గోఆధారిత వ్యవసాయంతో మానవాళికి రక్షణ



## ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి శిక్షణ

## రెండురోజుల సదస్సులో టిటిడి ఛైర్మన్ వైవి

**తిరుమల,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** రసాయన ఎరువులు,క్రిమిసంహారక మందులనుంచి నేలతల్లిని కాపాడటమే ధ్యేయంగా, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం అడుగులేస్తోందని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా గోఆధారిత వ్యవసాయం ప్రోత్సాహంతో మానవాళిని కాపాడుకునే అవసరం ఉందన్నారు. టిటిడి కూడా గో సంరక్షణ, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందని ఆయన తెలిపారు. తిరుపతిలోని శ్వేత భవనంలో ప్రకృతి వ్యవసాయ రైతులకు, రాష్ట్రంలోని నోడల్ గోశాలల నిర్వాహకులకు రెండురోజుల అవగాహన, శిక్షణ కార్యక్రమం గురువారం మొదలైంది. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి అధ్యక్షతన తొలిరోజు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఛైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించడానికి ప్రతి జిల్లాలో పెద్ద ఎత్తున రైతు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయ విభాగాన్ని ఏర్పాటుచేసి ,రైతులను ఈ దిశగా అడుగులేయిస్తున్నారన్నారు. ఇందులో బాగంగానే ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యనైవేద్యాలను గోఆధారిత వ్యవసాయంతో పండించిన పంటల నుంచి సేకరించిన ఆహారపదార్థాలతోనే తయారుచేసి నివేదిస్తున్నామన్నారు. ఈ విధానాన్ని శాశ్వతంగా అమలుచేస్తామన్నారు. ప్రకృతి వ్యవసాయంద్వారా పండించిన పంటలకు టిటిడి గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలుచేస్తుందన్నారు. నోడల్ గోశాలలు తమపరిధిలో ఉన్న గోశాలలను సమన్వయం చేసుకుంటూ, వాటి నిర్వాహకులకు ప్రకృతి వ్యవసాయం గురించి అవగాహన కల్పించాలని సుబ్బారెడ్డి కోరారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు టిటిడి ఆవులు ,ఎద్దులు ఉచితంగా ఇస్తోందన్నారు. రెండురోజుల శిక్షణా కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ఎలా చేయాలని, ఆ ఉత్పత్తులను టిటిడి ఎలా సేకరిస్తుందనే అంశాలపై నిపుణులతో అవగాహన కల్పిస్తామన్నారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రైతులందరూ తమ పరిధిలోని మిగిలిన రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించి వారిని ప్రోత్సహించాలని సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. గో పోషణకు ఇబ్బంది ఉన్న గోశాలలను ఆదుకునే ఆలోచన చేస్తున్నామన్నారు. ఇస్కాన్ సంస్థ జాతీయ ఉపాధ్యక్షుడు రేవతి రమణదాస్, టిటిడి గోసంరక్షణ కమిటీ సభ్యుడు శ్రీరామ్‌సునీల్‌రెడ్డి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, టిటిడి జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎస్వీగోశాల డైరెక్టర్ డాక్టర్ హరినాథరెడ్డి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గో ఆధారిత వ్యవసాయం సాగుచేస్తున్న తిరుపతి జిల్లా డివి సత్రంకు చెందిన రైతులకు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి 8గోవులను ఉచితంగా అందించారు.

# లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూముల బదలాయింపును ఆపాలి: సిపిఎం రాష్ట్ర కమిటీ

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరుతో రైతుల నుంచి సేకరించిన రూ.వేల కోట్లు విలువైన 8,8411 ఎకరాల భూమిని కారుచవకగా ఎర్తిన్ ప్రాజెక్ట్స్‌కు అప్పగించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకించింది.ఈ భూముల బదలాయింపులను నిలిపివేయాలని డిమాండ చేసింది.సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసారు.అభివృద్ధి పేరుతో వేల ఎకరాల భూమిని తక్కువ ధరలకు సేకరించిందన్నారు.ఆ భూములను బ్యాంకులో తాకట్టు పెట్టి అప్పులు తీసుకొని దివాళా తీసినట్లు ప్రకటించుకోవడం సహించరాని నేరమని సీపీఎం రాష్ట్ర కమిటీ వ్యాఖ్యానించింది. సెజ్ చట్ట ప్రకారం నిర్దిష్ట పనికి కేటాయించిన భూమిలో రెండు ఏళ్ళలోపు పనులు ప్రారంభించాలన్నది,అలా కాని పక్షంలో కేటాయింపులు రద్దు చేయాలని వున్నందున ఆ భూములను వాటిని కొల్పోయిన రైతులకు ఇవ్వాలని సీపీఎం డిమాండ చేసింది.10లక్షల కోట్లు పెట్టుబడులతో లక్షన్నర ఉద్యోగాలు లక్ష్యంగా ఇందూ ప్రాజెక్ట్ లేపాక్షి నాలెడ్జ్ హబ్ కోసం 2009లో భూములు తీసుకుందని,ఈ భూముల్లో 4,191 ఎకరాల భూములు వివిధ బ్యాంకుల్లో తాకట్టు పెట్టి అప్పులు తీసుకుందని సీపీఎం వివరించింది.ఇందు సంస్థ 2019 నాటికి దివాళా తీసిందన్నారు. అప్పటికి 4,191 ఎకరాలు భూములను వివిధ బ్యాంకుల్లో తాకట్టు పెట్టి అప్పుతీసుకుందని సిపిఎం తెలిపింది.ఈ కంపెనీకి సంబంధించిన దివాళా పరిష్కారాన్ని హైదారాబాద్‌కు చెందిన జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ చేపట్టిందని తెలిపింది. ఎర్తిన్ ప్రాజెక్ట్స్ అనే కంపెనీ నుంచి రూ.500కోట్లును చెల్లించగలమని ఈ ట్రిబ్యునల్ ప్రతిపాదించినట్లు,దీనికి రుణదాతల కమిటీ అంగీకరించినట్లు వార్తలు వస్తున్నాయని సీపీఎం వెల్లడించింది.ఇందులో లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములున్నాయని సీపీఎం వివరించింది.ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ భూములను ఎర్తిన్ కంపెనీకి బదిలీ కాకుండా చర్యలు తీపుకోవాలని సీపీఎం డిమాండ్ చేసింది.

# మద్దతు ధర ఇచ్చి కొనుగోలుచేస్తాం

## మీ పంటలన్నీ కొంటామని రైతులకు ఛైర్మన్ భరోసా

**తిరుమల, ఆగస్టు 25ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకృతి వ్యవసాయంతో గో ఆధారిత పంటలు వ్యవసాయం సాగించే రైతులనుంచి పంటలను గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలుచేస్తామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి భరోసానిచ్చారు. మీ పంటలకు మద్దతు ధర టిటిడి ఇస్తుందన్నారు. తిరుపతిలో రెండు రోజులు పాటు జరిగే ప్రకృతి వ్యవసాయం, గో ఆధారిత రైతులతో మొదలైన సమావేశంలో తొలి రోజు గురువారం గోశాలల నిర్వాహకులు, ప్రకృతి వ్యవసాయ దారుల రైతులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని పలువురు రైతులు పూర్తిగా గోఆధారిత వ్యవసాయంతో, ప్రకృతి సిద్దంగా పండించిన పంటల ఉత్పత్తులను సదస్సుకు తీసుకువచ్చారు. ఇక్కడ రైతులు ఆకుకూరలు, కూరగాయలను ప్రదర్శన చేపట్టారు. తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం పూడిగ్రామానికి చెందిన రైతు జలగం శ్యామ్ గోఆధారిత వ్యవసాయంతో పండించిన బియ్యం, కొన్ని రకాల కూరగాయాలను పండి స్తున్నానని చెప్పారు. ఖర్చు ఎక్కువవుతోందని, మార్కెటింగ్ ఇబ్బందిగా ఉందని తెలిపారు. టిటిడి అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నోడల్‌గోశాలల నిర్వాహకులు శశిధర్ (నంద గోకులంగోశాల నెల్లూరు), శ్రీహరిప్రభు (ఇస్కాన్ గోశాల చిన్నగొట్టిగల్లు), హరికృష్ణస్వామి (ముక్తిధామం గోశాల దువ్వూరు, వైఎస్‌ఆర్ జిల్లా), వెంకటరాఘవులు(ఉంగుటూరు పశ్చిమ గోదావరి జిల్లా)కు ఛైర్మన్ సుబ్బారెడ్డి పంచగవ్య మెడికల్ కిట్ అందించారు.

# పేదలకు అన్నం పెట్టే కేంద్రాన్ని ధ్వంసం చేస్తారా?

## చంద్రబాబును అడ్డుకున్న వారంతా మూల్యంచెల్లించుకుంటారు

### మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌లు

**అనంతపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త బ్యూరో:** పేదలకు అన్నం పెట్టాలనుకున్న అన్నా క్యాంటీన్లను ధ్వంసం చేస్తారా.. వైసీపీ నేతలు కొంచెం కూడా మనుషుల్లా వ్యవహరించడం లేదని మాజీ మంత్రి పరిటాలసునీత, పరిటాల శ్రీరామ్‌లు ఆగ్రహంవ్యక్తం చేశారు. కుప్పంలో చంద్రబాబు పర్యటనను అడుగడుగునా అడ్డుకోవడం అన్నా క్యాంటీన్‌లపై దాడి సంఘటన మీద మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్‌లు అనంతపురంలోని వారి కార్యాలయంలో మాట్లాడుతూ.. వైసీపీ అధిష్టానం డైరెక్షన్‌లో ఇది జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రి 10 ఏళ్లు ప్రతిపక్షనేతగా పని చేసిన వ్యక్తి పర్యటిస్తుంటే పోలీసులు కనీస భద్రతా చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇది కావాలనే చంద్రబాబుకు సొంత నియోజకవర్గంలో భంగం కలిగించాలనే ఇలా చేశారన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఇలానే చేస్తే జగన్ పాదయాత్ర చేసేవారా అని ప్రశ్నించారు. తమ అధినేత కుప్పానికి రాజకీయ పర్యటన కోసం రాలేదని, తన సొంత నియోజకవర్గంలో పేదలకు అన్నం పెట్టాలన్న ఉద్దేశ్యంతో అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించేందుకు వస్తే ఇలా అడ్డుకుంటారాఅని ఆగ్రహంవ్యక్తంచేశారు. ఇందులో పోలీసు ప్రేక్షక పాత్ర వహిఁచడమే కాకుండా వైసీపీ నేతలకు సహకరించాలని ఆరోపించారు.

**పోలీసుల ఓవర్ యాక్షన్ :**

కుప్పంలో జరిగిన ఘటనను నిరసిస్తూ రాప్తాడు నియోజకవర్గంలోని పాపంపేటలో టీడీపీ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. కళ్యాణదుర్గం బైపాస్ వద్ద ఆందోళనలు చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. టిడిపి, టీఎన్ఎస్ఎఫ్ నేతలపై సీఐ భాస్కర్‌గౌడ్ బూతులతో విరుచుకుపడ్డారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరుశురామ్‌ను కాలర్ పట్టుకుని ఈడ్చుకెళ్లారు. మీరు నిరసన చేయాలంటే మీ ఇంట్లో చేసుకోండి లేదా డిఎస్పీ అనుమతి తీసుకోవాలంటూ హుకుం జారీ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ప్రజారోగ్యం మరియు మునిసిపల్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నం.04/PD/IIIU/NGR/Sathrawada/2022 తేది: 23.08.2022
పనిపేరు: నగరి మునిసిపాలిటీలో సత్రవాడ లే అవుట్ (308 ప్లాట్స్)వద్ద పేదలందరికీ ఇల్లు క్రింద నిర్మాణ పనులకు తాత్కాలిక నీటి సరఫరా ఏర్పాటు. అంచనా విలువ: రూ.25.00 లక్షలు.టెండరు స్వీకరణకు చివరి తేదీ: 24.08.2022/ఉ.11.00గం.లు. తదుపరి వివరాలకు www.apeprocurement.gov.in దర్శించండి.ఫోన్ నం.90300 00069.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,పబ్లిక్ హెల్త్, తిరుపతి.
DIPR.No.5684/CL/Advt/1/1/2022-23 తేది: 25.08.2022


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
'e' Procurement Tender Notice No.35/2022-23/SE(W-III)/ EE-V(A)/DB, Dt:24-08-2022
Number of works : 1 No
Value of works : Rs.129.65 Lakhs
Tender Downloading Date : 25-08-2022
Closing Date : 09-09-2022
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE-VA Cell No.9948882588 SE(Works)-III

వార్త

ఒర్పుగా ఆలోచించగలిగితేనే
చేయగలిగిందేదో చేయగలరు.
-ఫిలిప్స్

# సహాయం ముసుగులో స్వాహాస్వాములు!

అబ్బిగాడు బావిలో పడ్డాడంటే వాడు కట్టుకున్న పంచనాదే అన్నాడట వెనుకటికి ఎవరో. ఆపదలో ఒకరు అల్లాడుతుంటే దాన్ని ఎలా డబ్బు చేసుకుందామానేవారు ఉండడం దురదృష్టకరం. వారు చేస్తున్న పని ఎంత సంస్కారహీనమో వారి మనసుకు కూడా తెలియకుండా పోదు. అంతేకాదు రెక్కాడితే కానీ డొక్కాడని నిత్యం చేతుల కష్టంపై జీవనంసాగించేవారు అలాంటి నీచ కృత్యాలకు పాల్పడడం లేదు. అంతో ఇంతో డబ్బు ఉండి సంఘంలో గుర్తింపు ఉన్న కొందరు పెద్దలు వారి అనుచరులు ఇందుకు పాల్పడడం అత్యంత బాధాకరం. కష్ట పడకుండా డబ్బు సంపాదించడం ఎలా అనేది అలాంటి వారి నిత్యాన్వేషణ. వారికి డబ్బే ప్రధానం. ఎవరు ఏమనుకున్నా, సిగ్గుఎగ్గువదిలి శవాల మీద డబ్బు ఏరుకున్నట్లు వ్యవహరిస్తారు. అలాంటి వారు దేశంలోనే కాదు ప్రపంచంలో అన్ని చోట్లా ఉన్నారు. వరదలు వచ్చినా, తుఫాన్‌లు వచ్చినా,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, ఆపదలు వచ్చినా సాటి మానవుడిగా స్పందించడం సహజం. ఎంతో మంది చిన్నా,పెద్ద తేడా లేకుండా ఆపదలో ఉండే వారిని ఆదుకోవాలని, తోచిన సహాయం చేస్తారు. తమ పేరు బయటపడకుండా గుప్తదానాలు చేసేవారు కొంద రైతే, మరికొందరు తమ పేరుతోనో, లేక తాము అభిమా నించే, ప్రేమించే పెద్దల జ్ఞాపకార్థం దానధర్మం చేస్తుం టారు. తాము కొద్దోగొప్పో ఇవ్వడమే కాకుండా రాత్రింబవళ్లు తిరిగి విరాళాలు సేకరించి ఆపదలో ఉన్నవారికి అందిస్తుంటారు. మానవుడిగా పుట్టినందుకు తోటి మనిషి ఆపదలో అల్లాడుతున్నప్పుడు తమశక్తి మేరకు సహాయం అందించడం కనీసధర్మం. ఉభయ రాష్ట్రాలకు సంబంధించి ఇలాంటివి నిర్వహించడంలో పార్టీలు, సంస్థలు, ఉద్యోగ సంఘాలు, ప్రజలు తమ వంతు కృషి చేసి సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటారు. కానీ ఇదే సమయంలో కొందరు వ్యక్తులు, మరికొన్ని సంస్థలు స్వలాభాపేక్షతో మంచి, చెడు విచక్షణ మరచి బాధితుల పేరుతో చందాలు వసూలు చేసుకొని స్వాహా చేయడం జరుగుతూనే ఉంది. మరొకపక్క కృత్రిమ కొరత సృష్టించి నిత్యావసర వస్తువులను ఇష్టానుసారంగా ధరలు పెంచి ప్రజలను దోచుకొనే ప్రబుద్ధులు కూడా ఉన్నారు. కల్తీ సామ్రాట్‌లకు కొదవ లేదు. ఇలాంటి ఆపద సమయంలో అక్రమాలకు అడ్డే ఉండదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పెద్దఎత్తున స్పందించి ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సహాయ కార్యక్రమాలు చేపడుతుంటారు. అయితే ఈ సహాయ కార్యక్రమాల్లో కూడా కోట్లాది రూపాయల అవకతవకలు జరిగాయని ఆరోపణలు రావడం దురదృష్టకరం. ఇక కొన్ని స్వచ్ఛంద సంస్థలపై కూడా తీవ్ర ఆరోపణలు వెల్లువిరుస్తుంటాయి. కొందరు ఏ మేరకు వసూలు చేశారో? అందులో ఏ మేరకు బాధితులకు అందించారో స్పష్టమైన లెక్కలు ఉండవు కనుక బయటపడే అవకాశాలు లేవు. ప్రతిసారి ఈ సహాయ కార్యక్రమాల్లో అవకతవకలకు పాల్పడినా, విరా ళాలను భోంచేసినా తీవ్ర పరిణామాలు ఉంటాయని పాల కులు హెచ్చరిస్తూనే ఉంటారు. మోసాలతో సులభంగా డబ్బు సంపాదనకు అలవాటుపడినవారు కష్టపడడానికి ఇష్టపడరు. ఆపద వచ్చినప్పుడు ప్రకృతి సిద్ధమైన ఉపద్రవాలు వచ్చినప్పుడు,విషజ్వరాలు ప్రజారోగ్యంపై పంజా విసిరి ప్రజలను అతలాకుతలం చేసినప్పుడు వీరి ప్రవేశం ఏదోఒక రూపంలో జరుగుతూనే ఉంటుంది. స్వచ్ఛంద సంస్థల పేరుతో వసూళ్లు చేసుకొని స్వాహాచేసే వారు కూడా లేకపోలేదు. అయితే అందరూ అలా చేస్తున్నారని చెప్పడం లేదు. ఇందులో సేవాదృక్పథంతో చేసేవారు ఉన్నారు. ఆ ముసుగులోనే స్వాహా స్వాములు చేరిపోతున్నారు. అడ్డుకోవడం అలవాటు అయితే మరో పనిచేయడానికి ఇష్టపడరు. భిక్షాటన అనేది పెట్టుబడిలేని వ్యాపారం. సర్వకాల సర్వవస్థలయందు ఇబ్బంది లేదు. దీనికి మోహామాటం, సిగ్గు, అభిమానం లాంటివి వదిలిపెట్టాలి. మొదలు ఇబ్బంది అయినా ఆ తర్వాత అందులో ఆదాయాన్ని అనుభవించడం అలవాటు అయితే మరోవృత్తిపై కన్నెత్తి చూడరు. ఇందులో కొందరు తమ పేరుమీద అడుక్కోలేనివారు ప్రకృతి సిద్ధమైన ఆపద వచ్చినప్పుడు విచ్చలవిడిగా వసూలు చేస్తుంటారు. ఇది ఐదారు దశాబ్దాలుగా జరుగుతున్నా ఎవరూ అదుపు చేయలేకపోతున్నారు. ఇందులో సేవాదృక్పథంతో చేసేవారు లేరని కాదు. కానీ ఈ స్వాహాస్వాములు కూడా ఎక్కువైపోతున్నారు. దీంతో సహాయం చేయాలన్న దాతల్లో తాము అందించే విరాళాలు చేరాల్సిన వారికి అందుతున్నాయా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉభయ రాష్ట్రాల్లో వేలాది మంది దాతలున్నారు. వారికి మనసులో సహాయ సహకారాలు అందించాలని ఉంది. కానీ తాము అందించే సహకారం అసలైన అన్నార్తులకు అందుతుందా? లేదా అనే సందేహం మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వ పరంగా స్వాహాస్వాములపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి. ఆ వసూళ్ల కార్యక్రమాలను క్రమబద్ధంచేయాలి. ప్రజలు ఇస్తున్న ప్రతిపైసా ఆపదలో అల్లాడుతున్న అన్నార్తులకు అందేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి. విరాళాలు స్వాహా చేస్తున్న స్వాహాస్వాములపై కఠిన చర్యలు తీసుకోవాలి. చట్టపరంగానో, సాంఘికంగానో తీవ్రంగా నష్టపోతామన్న భయం వారిలో కలిగిస్తే తప్ప ఇలాంటివి ఆగే అవకాశాలు లేవు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే దాతలకు కూడా తాము ఇచ్చే డబ్బు సద్వినియోగం కాదనే అనుమానాలు పెరుగుతాయి. నిజమైన సేవాసంస్థలు వ్యక్తులు వెళ్లి అడిగినా ఇవ్వలేని పరిస్థితులు నెలకొంటాయి. ఇది సమాజానికి ఏమాత్రం శ్రేయస్కారం కాదు.



నీ గురించి ప్రజలు ఏమనుకోవాలని కోరుకుంటారో, అలా కావటానికి ప్రయత్నించడంలోనే జీవితానికి సార్థకత ఉంది.
సోక్రటీస్



ఒక వ్యక్తి పేదరికాన్ని, సంపదను నిర్ణయించేది ఆ వ్యక్తి సంపాదన గాని, ఆదాయంగాని కాదు. అతడి ఆదాయానికి, ఖర్చుకీ మధ్యలో ఉన్న వ్యత్యాసం అంతే.
డేనియల్

## ప్రజావాక్కు

### ప్రధాన న్యాయమూర్తి ఆవేదన అర్థవంతం

ఎన్నికల్లో ఉచితహామీలు,తాయిలాలువిషయంపై సుప్రీంకోర్టు విచారిస్తున్న సందర్భంలో ప్రధానన్యాయమూర్తి జస్టిస్ రమణ వ్యక్తం చేసిన ఆవేదన నూటికినూరుపాళ్ల నిజం. ప్రస్తుత పరిస్థితిలో 'నేడుపోటీ చేసినాపది ఓట్లు సంపాదించలే నన్న' ఆయనవ్యాఖ్య ఎన్నికల తతంగాన్ని పూర్తిగా అవగతం చేసే వ్యాఖ్య.ఎన్నికలబరిలో పార్టీలేతప్ప,వ్యక్తికి ప్రాధాన్యత తగ్గిందన్నది సారాంశం. అలాగే పార్టీలన్నీ తాయిలాల ప్రకటనకు సానుకూలమేనని, కాబట్టి పార్లమెంట్‌లో ఆ విషయమై జరిగే చర్చవద్ద అద్భుతాలేమీ జరగవని చెప్పడంకూడా సరైన అంచనాయే.అలా ఆలోచించినప్పుడు ఉచితాలు, తాయిలాలు గురించికన్నా ఎన్నికలప్రక్రియని సంస్కరించడమే ప్రాధాన్య తాంశం కావాలి. ఎందుకంటే నడుస్తూన్న ఎన్నికలప్రక్రియ వల్ల ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యం, ప్రాతినిధ్యం సాధ్యం కావడంలేదు. నిజమైన ప్రజాభిప్రాయం ప్రతిబింబించేలా ఎన్నికలు జరగాలంటే వాటిని డబ్బు ప్రభావం, నేరప్రభావం నుండి ముందు తప్పించాలి. సామాన్యుడు కూడా పోటీలో ఉండగలగాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### సమాచారహక్కు చట్టం అమలు తీరు అధ్వానం

సమాచార హక్కుచట్టం ప్రజలచేతిలో వజ్రాయుధం లాంటిది. పాలనలో పారదర్శకత పెంచి, అవినీతిని నిర్మూలనకు బీజం వేసి, జవాబుదారీ తనం పెంచే ఈ చట్టం అమలులోకి వచ్చి సుమారు17సంవత్సరాలుఅవుతూఉన్నాప్రభుత్వం, సమాచార కమిషన్ ప్రజలకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలం అయినది. భారత ప్రభుత్వం అవినీతి లేని సమాజాన్ని నిర్మించాలనే తాపత్రయంతో అప్పటి యు.పి.యే ప్రభుత్వం గొప్ప చట్టమైన సమాచారహక్కు చట్టం అమలులోకి వచ్చింది. అన్ని రాష్ట్రాల్లో పకడ్బందీగా అమలవుతున్న ఈచట్టం మన రాష్ట్రంలో ఎందుకు పారదర్శకంగా అమలు చేయలేకపోతున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### అసత్య ఆరోపణలు తగవు!

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎటువంటి అవినీతి, అక్రమాలు చోటు చేసుకోలేదని కేంద్రమంత్రి బిశ్వేశ్వర్‌టుడు రాజ్యసభకు తెలియచేశారు.అయితే గత ఎన్నికల ముందు ప్రధాని మోడీ, ఇతర బిజెపి నేతలు అందుకు విరుద్ధంగా గత తెలుగుదేశంప్రభుత్వంపై నిందలువేశారు.మోడీ గారు అయితేచంద్రబాబు పోలవరంప్రాజెక్టును ఏటిఎంలా వాడుకుంటున్నారని అభాండాలు వేశారు. ఇలా అనేక అంశాల్లో గత ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం తగదు.

-జి. రామకృష్ణ, ఏలూరుజిల్లా

### జలకాలుష్యాన్ని అరికట్టాలి

యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసినది జలకాలుష్యం వలన పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది ప్రజలు, పశువుల,తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నాయి.గత నలభై సంవత్సరాలనుండిఈప్రాంత ప్రజలు,పశువులు తాగునీటి అవసరాలను తీరుస్తున్నా మూసీ ప్రాంతం చెరువులు, నీటి కుంటలు నది కాలుష్యం కారణంగా విషతుల్యం అయిపోయాయి. అయినా వేరొక ప్రత్యామ్నాయం లేక ఈ కలుషిత నీటినే తాగుతూ అనేక అనారోగ్యాలను తెచ్చుకుంటున్నారు. ఈ ప్రాంతం ప్రజల కుతరచుగా డయేరియా,కలరావంటి వ్యాధులతోపాటు ఒస్టియోపోరోసిస్, మూత్రపిండాల వ్యాధులు, పేగుపూత, కాలేయ సంబంధిత వ్యాధులు ఎక్కువగా సంక్రమిస్తూ వారి జీవితాలను విచ్ఛిన్నం చేస్తున్నాయి. ఈ నీటిని తాగుతున్న పశువులు కూడా చిత్ర విచిత్ర వ్యాధుల బారినపడుతున్నాయి. ఈ నేపథ్యంలో మూసీ నదీజల కాలుష్యాన్ని తగ్గించడంతోపాటు పరివాహక ప్రాంతాల్లో జలవనరులను పరిరక్షించేందుకు కృషిచేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### మట్టి ప్రతిమతో పర్యావరణ పరిరక్షణ

వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించేందుకు ఊరూవాడా సిద్ధమైంది. ఈపండుగ వేళ మన సంప్రదాయాలను పాటిస్తూనే పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాల్సిన తరుణమిది. పూజలు అందుకున్న గణనాథుని నీటిలో నిమజ్జనం చేయడం సంప్రదాయం. ప్లాస్టర్ ఆఫ్‌పారిస్, హానికరమైన రసాయనాలు అద్దిన విగ్రహాలను పూజించి నిమజ్జనం చేస్తే నీటి వనరులు కలుషితమవుతున్నాయి. దీంతోనీటిలో జీవించే పలురకాలైన ప్రాణులకు ప్రాణహాని పొంచిఉంది. ఇందుకు బదులుగా బంకమట్టి విగ్రహాలను పూజించి జలవనరులను కాలుష్యం కాకుండా కాపాడాలి. మన భక్తిజల ప్రాణుల ముప్పుకుకారణం కాకూడదు అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరిగి మట్టి గణపతిని పూజిద్దాం.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఆలయాలను అభివృద్ధి చేయాలి

భారతదేశంలో పురాతన ప్రసిద్ధిచెందిన ఆలయాలను శిథిలావస్థకు చేరిన ఆలయాలను అభివృద్ధి చేయాలి. ఆధ్యాత్మిక ప్రదేశాలైన ఆలయాలు, మసీదులు, చర్చిలు, దాతల చందాలు, హుండీ ఆదాయం, ఇతరత్రా వచ్చిన డబ్బుతో భక్తులకు నచ్చిన విధంగా ఆలయాలను సంరక్షిస్తూ ప్రజల్లో ఆధ్యాత్మిక ధోరణి అలవాటు చేస్తే బాగుంటుంది. పిల్లల్లో కూడా ఆధ్యాత్మికతను పెంచాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

# ప్రజారోగ్యాన్ని పట్టించుకునేవారేరి?

**ఇరవై శాతంపైగా డాక్టర్లు స్పెషలిస్టులు ఏదోరకంగా విదేశాలకు వెళ్లి అక్కడే స్థిరపడుతున్నారు. ప్రస్తుత జనాభాకు అవసరం మేరకు వైద్యసేవలు అందించాలంటే కనీసం మరో ఐదారు లక్షల మందికిపైగా డాక్టర్ల అవసరం ఉంది. అందుకు అనుగుణంగా కాలేజీలు స్థాపించి డాక్టర్ కోర్సును ప్రోత్సహించినా, వారంతా ఇక్కడ సేవలు అందిస్తారనే విషయాన్ని స్పష్టంగా చెప్పలేం. ఇక్కడ ప్రజల డబ్బుతో వైద్యవిద్యను అభ్యసించి విదేశాలకు వెళ్లి మరింత నైపుణ్యాన్ని పెంచుకొని అక్కడ ప్రజలకు సేవలు అందించడానికి ఎందుకు ఉవ్విళ్లూరుతున్నారో పాలక పెద్దలు ఆలోచించాలి. వైద్యనిపుణులకు ఆ దేశాలు అందించిన సదుపాయాలు, జీతభత్యాలు భారత్‌లో సమకూర్చకపోవడమే ప్రధాన కారణమనేది జగమెరిగిన సత్యం.**

దామెర్ల సాయిబాబ

'అప్పిచ్చువాడు, వైద్యుడు ఎప్పుడు ఎడతెగక పారుయేరు....' లాంటి వసతులు ఉన్న ఊరినే నివాసానికి ఎంపిక చేసుకోవాలని ఏనాడో సుమతీశతకకారుడు చెప్పారు. వైద్యానికి ఎంత ప్రాముఖ్యత ఉందో అంతకుమించిన ఉదాహరణ చెప్పనవసరం లేదు. ప్రజారోగ్యం కోసం దేశవ్యాప్తంగా స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తూనే ఉన్నారు. జనారోగ్యమే మహాభాగ్యమంటూ, అదే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఒకపక్క కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెప్తున్నా మరొకపక్క కేన్సర్, క్షయ, మెదడువాపు, స్వైన్‌ఫ్లూ, డెంగ్యూ, లాంటి వ్యాధులతోపాటు కరోనా,మంకీపాక్స్ లాంటి కొత్తకొత్త రోగాలు కోరలు చాచి విజృంభించడంతో ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. వాతావరణంలో మార్పులు సంభవించినప్పుడల్లా విషజ్వరాలు ప్రజారోగ్యంపై దాడి చేస్తూనే ఉన్నాయి. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ఈ విషజ్వరాల బారినపడి అల్లాడిపోతున్నారు. ఎన్ని ఆస్పత్రులు నిర్మించినా, సిబ్బంది సంఖ్యను ఎంత పెంచినా, ఎన్నిలక్షల కోట్లు వెచ్చించినా ఈ వ్యాధులను అదుపు చేయడంలో పాలక పెద్దలు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ఉన్నత స్థాయిలో అవగాహన, ఆశ్రితపక్షపాతం,అవినీతి, నిర్లక్ష్యం, అసమర్థత కారణంగా ఆశించిన మేరకు లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నాం. దాహం అయినప్పుడు బావి తవ్వుకున్నట్లు రోగాలు వ్యాప్తి చెందిన తరువాత మన పాలకులు చేస్తున్న హడావిడి అంతాఇంత కాదు. పాత అనుభవాన్ని, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోలేకపోవడం దురదృష్టకరం. మొన్న కరోనా రక్కసి విజృంభించిన తరుణంలో మన దేశంలో వైద్యఆరోగ్య వ్యవస్థ డొల్లతనం బయటపడింది. మందులు, మిగిలిన కనీస అవసరాలు తీర్చే సదుపాయలు, మౌలికవసతుల మాట అటుంచితే ప్రాణవాయువు అందక అనేకమంది ప్రాణాలు కోల్పోయారంటే ఎలాంటి పరిస్థితుల్లో ఈ వ్యవస్థవుందో చెప్పకనే చెపుతున్నది. ఇక ఇప్పటికీ దేశవ్యాప్తంగా అనేక ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదు. ఒకవేళ కొన్ని ఆస్పత్రుల్లో అవసరం మేరకు సిబ్బంది ఉన్నా మందులు ఉండవు. ప్రాణాపాయం నుండి కాపాడే అత్యవసర మందుల సంగతి అటుంచి కనీసం పెన్సిలిన్ లాంటి మందులు కూడా కొన్ని ఆస్పత్రుల్లో ఉండడం లేదు. ప్రతిదానికి బయటకు వెళ్లి కొనితెచ్చుకోమని చీటీలు రాసి ఇవ్వడం పరిపాటి అయిపోయింది. అంతేకాదు ప్రభుత్వ ఆస్పత్రిలో ఇచ్చే మందులు వాడితే రోగాలు తగ్గవనే అనుమానం రోజురోజుకు పెరిగిపోతున్నాయి. దీనికితోడు కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కొనుగోళ్లు చేస్తున్నా మందుల విషయంలో జరుగుతున్న అవకతవకలు, వస్తున్న ఆరోపణలను కొట్టివేయలేం. వైద్య రంగానికి నిధుల కొరత కూడా తీవ్రంగానే ఉంది. డాక్టర్ల కొరతవల్ల రోగులుపడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. సకాలంలో సరైన వైద్యసహాయం అందక ప్రాణాలు కోల్పోతున్నవారు కోకొల్లలు. వైద్యుల సంఖ్యాపరంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలు అందుకోవాలంటే 2030 నాటికి భారత్‌లో దాదాపు ఇరవై లక్షలకుపైగా డాక్టర్లు అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మౌలిక సదుపాయాలతోపాటు డాక్టర్లు, సిబ్బందిని భర్తీచేస్తే తప్ప ప్రభుత్వరంగంలో వైద్యం అందరికీ అందుబాటులోకి వచ్చే అవకాశాలు లేవు. ఇక ప్రైవేట్ వైద్యం బీదాబిక్కికే కాదు సామాన్యులకు అందుబాటులో లేకుండాపోయింది. రోగి జేబు చూసి చికిత్సచేసే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఫైవ్‌స్టార్ ఆస్పత్రి కల్చర్‌లోకి అడుగు పెట్టే పరిస్థితిలో మామూలు ప్రజలు లేరు. ఒకవేళ తప్పని సరిగా వెళ్లవలసి వస్తే ఆరోగ్యం మెరుగుపడినా ఆర్థికంగా మాత్రం కోలుకోలేకపోతున్నారు. మామూలు జ్వరం వచ్చినా, యూరిన్, బ్లడ్ వంటి చేయగలిగిన పరీక్షలన్నీ రోగి ఆర్థికపరిస్థితిని బట్టి చేయిస్తున్నారు. అవసరమో లేదో రోగులకు తెలియదు కనుక ప్రశ్నించే అవకాశం లేదు. అందరూ ఇలానే ఉన్నారని చెప్పలేం కానీ అధిక శాతం ప్రైవేట్ ఆస్పత్రులు ఇదేరకమైన వ్యాపారమార్గంలో పయనిస్తున్నాయి. దారిద్య్రరేఖకు దిగువనున్న కోట్లాది బడుగు వర్గాల

ఒక్క మాట

కుటుంబాలకు ఈ వైద్యం అందుబాటులో లేదనే చెప్పొచ్చు. నగరాల్లో ప్రైవేట్, ప్రభుత్వ వైద్యం పరిస్థితి ఇలావుంటే గ్రామాల్లో ఎలావుంటుందో ఊహించుకోవచ్చు. వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ తోచినమందులు ఇస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో అటెండర్లుగా, వార్డుబాయ్‌లుగా పనిచేసినవారు గ్రామాల్లో డాక్టర్లుగా బాహాటంగా బోర్డులు పెట్టుకుని వైద్యులుగా చెలామణి అవుతున్నారు. కనీసం మందుల పేర్లు రాయలేనివారు కూడా డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్నచిన్న ఆపరేషన్‌లు కూడా చేయడానికి వెనుకాడడం లేదు. అర్హతలేని ఇలాంటి వైద్యులు చేసే చికిత్సతో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ పరిస్థితి దేశవ్యాప్తంగా అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఐదేళ్ల క్రితం విడుదల చేసిన నివేదిక ప్రకారం అల్లోపతి వైద్యం చేసే వారిలో యాభైఏడు శాతానికిపైగా ఎటువంటి విద్యార్హతలు లేవనే విషయం బయటపడింది. అలాగే వైద్యులుగా చెలామణి అవుతున్నవారిలో దాదాపు 19శాతం మందికి మాత్రమే అర్హత ఉన్నట్లు వెలుగుచూసింది. అలాగే అల్లోపతితోపాటు ఆయుర్వేదం, యునాని, సిద్ధ, యోగా విధానాల్లోని వైద్యులతో కలిపి దేశంలోని లక్షమంది జనాభాకు కేవలం ఎనభై మంది మాత్రమే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టాకలిగిన అర్హులు లక్షకు ముప్పైఆరుమంది మాత్రమే.ప్రతియేడాది దాదాపు డెబ్బైవేల మందికిపైగా ఎంబిబిఎస్ పట్టాతో బయటకువస్తున్నారు.ఇందులో అధికశాతం ప్రైవేట్ విద్యాకళాశాలలో చదివినవారే.భారీగా పెరిగిన రుసుములు,ఇతరఖర్చులు పెట్టి డిగ్రీలు పొందినవారు ప్రభుత్వ రంగంలో కానీ, గ్రామీణ ప్రాంతాల్లో కానీ పనిచేయడానికి ఇష్టపడడం లేదు. ఇరవై శాతం పైగా డాక్టర్లు స్పెషలిస్టులు ఏదోరకంగా విదేశాలకు వెళ్లి అక్కడే స్థిరపడుతున్నారు.ప్రస్తుత జనాభాకు అవసరం మేరకువైద్యసేవలు అందించాలంటే కనీసం మరో ఐదారు లక్షల మందికిపైగా డాక్టర్ల అవసరంఉంది. అందుకు అనుగుణంగా కాలేజీలు స్థాపించి డాక్టర్ కోర్సును ప్రోత్సహించిన వారంతా ఇక్కడ సేవలు అందిస్తారనే విషయాన్ని స్పష్టంగా చెప్పలేం. ఇక్కడ ప్రజల డబ్బుతో వైద్య విద్యను అభ్యసించి విదేశాలకువెళ్లి మరింత నైపుణ్యాన్ని పెంచుకొని అక్కడ ప్రజలకు సేవలు అందించడానికి ఎందుకు ఉవ్విళ్లూరుతున్నారో పాలక పెద్దలు ఆలోచించాలి. వైద్యనిపుణులకు ఆ దేశాలు అందించిన సదుపాయాలు, జీతభత్యాలు భారత్‌లో సమకూర్చకపోవడమే ప్రధాన కారణమనేది జగమెరిగిన సత్యం. ఆ కోణంలో చర్యలు తీసుకునేందుకు కేంద్ర పెద్దలు ఒక నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించి ఆచరించేదిశగా అడుగులు వేయలేకపోవడం వైద్య రంగానికి ఈ దుస్థితి వస్తుందనేది కాదనలేని నిజం. ఇంకొకవైపు కనీస ప్రమాణాలు పాటించకుండా వైద్యకళాశాలు, ఆస్పత్రులు పుట్టుగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఉన్నతస్థాయిలో ఏదోరకంగా దక్షిణలు సమర్పించుకొని అనుమతులు పొంది కొన్ని మెడికల్ కాలేజీ యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.చివరకు ఎంసెట్ ప్రశ్నాపత్రాలు సంపాదించి వైద్య విద్యలో ప్రవేశించి డాక్టర్లు అయిన ప్రబుద్ధులు ఎలాంటి వైద్యం అంది స్తారో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రతిభావంతులైన పేద విద్యార్థు లకు వైద్యవిద్య అందని ద్రాక్షపండుగా తయారైంది. ఇక వ్యాధి నిర్ధారణ పరీక్షాకేంద్రాల వ్యవహారశైలి ఒక మిథ్యగామారిపోయింది. ఎలాంటి అనుమతులు పొందకుండా ఈ పరీక్షాకేంద్రాలు దేశ వ్యాప్తంగా లక్షల సంఖ్యలో నడుస్తున్నాయి. వీటిని క్రమబద్ధీకరణ చేసేందుకు ఒక నిర్దిష్టమైన చట్టరూపకల్పనకు చేస్తున్న ప్రయత్నాలు గత మూడు దశాబ్దాలుగా కొలిక్కిరాలేదనే చెప్పొచ్చు. కేంద్రప్రభుత్వం వద్ద ఏళ్లతరబడి పెండింగులో ఉన్నట్లు చెప్పన్నారు. వ్యాధిని సకాలంలో గుర్తించకపోవడం వల్ల జబ్బుముదిరి ప్రాణాలు కోల్పోతున్నవారు కోకొల్లలు. ఈ విషయంలో దక్షిణాసియాలోనే ఇతర దేశాలతో పోలిస్తే భారత్ పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వ్యక్తం చేసింది. అధిక రక్తపోటు, మధుమేహం భారతీయుల పాలిట పెనుశాపాలుగా మారాయని, అవి హృద్రోగాలకు,అనేక వ్యాధులకు దారితీస్తున్నాయని హెచ్చరించింది. ఇప్పటికైనా పాలకులు ప్రజారోగ్యంపై ప్రత్యేకదృష్టిపెట్టాలి. ప్రజారోగ్యమే తమ ధ్యేయమని మాటల్లోనే కాదు చేతల్లో చూపాలి. ●

# బడుల బలోపేతానికి కృషి జరగాలి!

య.రాంప్రదీప్

కరోనా కాలంలో దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని వివిధ అధ్యయనాలు చెబుతున్నాయి. కేరళ, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతాల్లో ప్రభుత్వబడుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో కూడా ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సదుపాయాలని కల్పించారు. ఎక్కడైతే బడుల్లో మౌలిక సదుపాయాలు ఉండి,విద్యార్థులకు అనుగుణంగా బోధనా సిబ్బంది ఉన్నారో, అక్కడ నాణ్యమైన విద్య అందుతుంది. ఇప్పటికీ దేశంలో నవోదయ, సైనిక పాఠశాలలకు ఆదరణ లభించడానికి మౌలిక సదుపాయాలతోపాటు, మంచి బోధనా సిబ్బంది ఉండటమే ప్రధాన కారణం. మిగతాఉద్యోగులతో పోల్చితే ప్రభుత్వఉద్యోగులకు సెలవులు ఎక్కువే. దీనికి తోడువీరి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఇందులో కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటువంటి వారివల్ల మిగతా వారికి కూడా చెడ్డపేరు వస్తుంది. పాఠశాలలపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు ఉపాధ్యాయులు సక్రమంగా పనిచేయడం లేదు. అయితే పాలకులు వీరి నియంత్రణకు తీసుకొనే చర్యలుకూడా ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి.ఇటీవల నల్గొండ జిల్లాలోని దేవరకద్ర మండలంలో గుంటిపల్లి గ్రామంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విజిలెన్స్ నివేదిక ఆధారంగా పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వులు యావత్ తెలంగాణా ఉపాధ్యాయ లోకాన్ని విస్మయానికి గురిచేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారం విద్యాశాఖ పరిధిలో పనిచేసే ఉపాధ్యాయులందరూ యేటా ఆస్తుల వివరాలు ప్రకటించాలనీ, అదే విధంగా స్థిరచారస్తుల క్రయవిక్రయాలకూ ముందస్తు అనుమతిని తప్పక తీసుకోవాలని తెలియచేస్తున్నాయి. విద్యాశాఖ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే కోణంలో ఏమైనా ఉత్తర్వులు వెలువడితే ఉపాధ్యాయలోకం హర్షించేది. కానీ ఈ ఉత్తర్వుల వల్ల విద్యావ్యవస్థకు వచ్చే ప్రయోజనం ఏముంది? అనేదే మిలియన్ డాలర్ల ప్రశ్న. ఉపాధ్యాయులందరూ ప్రతీసంవత్సరం తమ జీతభత్యాలకు సంబంధించి ఇన్‌కంటాక్స్ సబ్మిట్ చేస్తూనే ఉంటారు. ప్రతీ ప్రాపర్టీ కొనుగోలు సమయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వారి పేరుతోనే డాక్యుమెంటేషన్ ఉంటుంది. అవే వివరాలను అదనంగా ఇంకోకాగితంలో నిర్ణీత ఫార్మట్‌లలో ఉన్నతాధికారులకు అందచేస్తారు. ఆస్తుల వివరాలు చెప్పడం,



క్రయవిక్రయాలకు అనుమతి తీసుకోవడంతో సమస్యకు పరిష్కారం లభించినట్టేనా? అనేప్రశ్న తలెత్తుతుంది. కానీ అసలు సమస్య పాఠశాల సమయాన్ని వృథా చేస్తున్నారని కదా! పాఠశాల పనివేళల్లో ఉపాధ్యాయుడు విద్యార్థులకు అందుబాటులో ఉండడం లేదు.పాఠశాల పనివేళల్లో బోధన చేయకుండా, ఇతర వ్యక్తిగత పనులు, బిజినెస్‌లు, రియల్ దందాలు చేసే వారిని దారిలోకి తీసుకురావాలనే కదా అందరూ కోరుకునేది.సాధారణంగా ఏ ప్రభుత్వశాఖలోనైనా కొందరు తప్పులు చేస్తుంటారు. తప్పు చేసిన ఆ కొందరిపై శాఖాపరమైన చర్యలు తీసుకుని శిక్షించాలి. అది వదిలేసి, చెప్పి ఆస్తులు కొనండి, ఉన్న ప్రాపర్టీ చూపించండి అంటే దానివల్ల ఉపాధ్యాయలోకం మొత్తాన్ని ఏదో తప్పుడు వారిలా చిత్రీకరించడమే తప్ప మరోటికాదు అని ఉపాధ్యాయులు భావిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఉపాధ్యాయులను పర్యవేక్షించడానికి చాలా మండలాల్లో రెగ్యులర్ మండల విద్యాశాఖాధికారులు లేరు. ఒకరే రెండు లేదా మూడు మండలాల బాధ్యతలు చూస్తున్నారు. ఒక్కరు తప్పుచేస్తే అతన్ని శిక్షించి మిగిలిన వారిని క్రమశిక్షణలో ఉంచితే సరిపోతుంది. రెవెన్యూశాఖ, పోలీసుశాఖ, ఇరిగేషన్‌శాఖ, ఆరోగ్యశాఖ, రిజిస్ట్రేషన్‌శాఖ ఇంకా ఇతర ప్రభుత్వశాఖలకు ఇట్లాంటి ఉత్తర్వులు ఇవ్వనందున ఉపాధ్యాయులకే ఇటువంటి ఉత్తర్వులుఇస్తే ప్రజల్లోకి మరిన్ని తప్పుడుసంకేతాలు వెళ్తాయంటున్నారు ఉపాధ్యాయులు. అయితే తెలంగాణ ప్రభుత్వం క్షణాల వ్యవధిలో వీటిని వెనక్కి తీసుకుంది. ప్రభుత్వబడులు బాగుపడాలంటే ప్రభుత్వాలు కొన్ని చర్యలు తీసుకోవాలి. ప్రతియేటా వేసవిసెలవుల్లో బదలీలుచేపట్టాలి. ప్రతినెలా పదోన్నతులు కల్పించాలి. ఎవరైనా ఉపాధ్యాయులు దీర్ఘకాలిక సెలవులో ఉంటే, వారిస్థానంలో తాత్కాలికంగా వలంటీర్లని నియమించాలి.ఊరి జనాభా ప్రాతిపదికన అన్ని వసతులతో కూడిన ఒక పాఠశాల ఉండాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యలో కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంది. అయితే ఈ మార్పులని దశలవారీగా అమలు చేయాలి. నూతన విద్యావిధానంలో నిధులు మంజూరు విషయంలో స్పష్టత లేదు. ప్రభుత్వాలు విద్యారంగానికి అధికంగా నిధులు మంజూరు చేయాలి. మాతృభాషకు ప్రాధాన్యత ఇస్తూనే, నాణ్యమైన ఆంగ్ల విద్యని అందించాలి. మౌలిక సదుపాయాల కల్పన, ఎప్పటికప్పుడు బోధనా సిబ్బంది నియామకం, నిరంతర పర్యవేక్షణ తదితర మార్గాల ద్వారా బడులని బలోపేతం చేయవచ్చు. ●

# భారత్ పేద దేశం కాదు.. పెద్దల పెన్నిధి

డాక్టర్ ఏనుగొండ నాగరాజు నాయుడు

స్విస్ బ్యాంక్ ప్రకారం భారత్ పేద దేశంకాదు. ధనికులు ఉన్న దేశం. ఎందుకంటే మన ధనికులు డబ్బులు దాచుకునేది ఆ బ్యాంకులోనే కదా. అయితే ప్రపంచ పేదలలో ఎక్కువ శాతం పెద్దలున్నది భారత్‌లోనేనని ప్రపంచ బ్యాంక్ మరొకపక్క చెబుతున్నది. ప్రపంచ పేదలలో ఒకటిబై నాలుగోవంతు పేదలు భారత్‌లోనే ఉన్నారని అంచనా వేశారు. ఒక విచిత్రమైన ఆర్థిక వ్యవస్థ మనది. కరోనా కాలంలో మన బిలియనీర్ల సంపద 30శాతం పెరగగా 75 మిలియన్ల భారతీయులు పేదరికంలోకి నెట్టివేయబడినారు. అమెరికా, చైనా తరువాత ఎక్కువ మంది బిలియనీర్లు ఉన్నదేశం మనది. వరల్డ్ ఇన్ ఈక్వాలిటీ రిపోర్ట్ ప్రకారం 2020లో మనదేశంలో సగటు జాతీయ ఆదాయం 204200 రూపాయలు ఉండగా దిగువ భాగాన ఉన్న అల్పాదాయ వర్గాల చేతిలో కేవలం సగటు ఆదాయం 53615 మాత్రమే. ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం 2020లో మనదేశ జీడీపిలో సంపన్నుల సంపద శాతం ఎక్కువగా ఉన్న దేశాలలో భారతదేశం ఒకటి. అత్యంత అసమానతలతో కూడిన దేశం భారతదేశం అని 157 దేశాలలో 95వ స్థానంలో మనదేశం ఉన్నదని సి.ఐ.ఎ ప్రపంచ ఫేస్‌బుక్‌లో తెలియచేసింది. హ్యాపీనెస్ ఇండెక్స్‌లోభారత ప్రజలు 153 దేశాలలో 144వస్థానంలో ఉన్నారు. తాగేందుకు మంచినీళ్లు కూడా లభించని దేశాలలో మనదేశం 122 దేశాలలో 120వ స్థానంలో ఉన్నది. ఉప్పొంగే జీవనదులు ఏమైనాయో తెలియదు. ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా పెరుగుతున్న ఆదాయాలు ఎటుపోతున్నాయో అర్థంకావడం లేదు. 2020లో ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం మనదేశంలో ఒకే ఒక్కశాతం జనాభా దగ్గర 42.5 శాతం సంపద ఉండగా 50 శాతం జనాభా దగ్గర కేవలం 2.8 శాతంసంపద ఉంది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ ప్రకారం మనదేశం 107 దేశాలలో 94వస్థానంలో ఉంది. అంటే దేశం ఆకలితో అలమటిస్తూపోతున్నది. స్వాతంత్య్ర అమృత మహోత్సవాలు మాత్రం ఘనంగా జరుపుకుంటున్నాము. 1990లో మన దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో ఒక్కశాతం మాత్రమే కలిగి ఉన్నా బిలియనీర్ల సంపద 2021 నాటికి 22శాతానికి



పెరిగింది. 2000లో మనదేశంలో తొమ్మిది మంది మాత్రమే బిలియనీర్లు ఉండగా 2020నాటికి 40 మందికి పెరిగారు. మన బిలియనీర్ల సంపద మన పేదలకు పంచితే ఒక్కొక్కరికి మూడు లక్షల 20 వేల రూపాయలు వస్తుందని నిపుణుల అంచనా. బిలియనీర్ల సంపద మనదేశ ప్రజల 140 కోట్ల మంది తలరాతలు రాసే వార్షిక బడ్జెట్ కన్నా ఎక్కువగా ఉంది. కార్పొరేట్ ప్రపంచీకరణ అనుకూల ప్రభుత్వ విధానాలవలన మిలియనీర్లు రాత్రికిరాత్రే బిలియనీర్లు అవుతున్నారు. ఒకవైపు మనదేశం బిలియనీర్ల రాజ్యంగా మరొకవైపు నిరుపేదల దేశంగా ఉన్నది. మన దేశంలో కరోనా కాలంలో 953 భారతీయ ధనికులు కూడగట్టు కున్న ఆస్తి సగటు ఐదువేల కోట్ల రూపాయలుగా ఉన్నది. ఇది మన దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో ఒకటిబై నాలుగోవంతు. మరొకవైపు పేదరికం నిరుద్యోగం ఆదాయ అసమానతలు పెరిగి పోతున్నాయి. సగభాగం జనాభా వస్తు సేవల మార్కెట్లో పాలు పంచుకునే విధంగా లేరు. అనగా వారికి కొనుగోలుశక్తి లేదు. మనదేశం మాత్రం ప్రపంచ దేశాల్లోనే అగ్రగామి దేశంగా స్థూల జాతీయ ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉన్నాం. నూరు దేశాలకు అప్పులిచ్చిన దేశం మనది. అనేక రంగాలలో వివిధ ఉత్పత్తులలో అగ్రగామి దేశంగా ఉన్నది. ప్రపంచ కుబేరులలో మనవారు మూడు నాలుగుస్థానాల్లో ఆక్రమించుకున్నారు. వాస్తవంగా భారతదేశం పేదదేశం కాదు నిరుపేదలు ఉన్నదేశం. స్థూల జాతీయ ఉత్పత్తిలో ప్రజలకు భాగస్వా మ్యంలేక అంటే ఉపాధి అవకాశాలులేక ఆదాయాలు లేక పేదరికం లోకిపోతున్నారు. మిలియనీర్లు మాత్రం బిలియనీర్ల అవుతున్నారు. ఇదే పెట్టుబడులు మాయాజాలం. దేనిపై పెట్టుబడులు చేస్తున్నారో ఏ వస్తు సేవలను ఉత్పత్తి చేస్తున్నారు? అసలు ఉత్పత్తులు జరిగేది శ్రామి కులతోనేనా? యంత్రాలతోనేనా? గణనీయంగా యంత్రాలతో ఉత్పత్తి చేసి జాతీయ ఆదాయాలు పెరిగితే అదే దేశాభివృద్ధి అనుకొని పాలకులు పండగ చేసుకుంటుంటే నిరు పేదలు మాత్రం ఎండిన కడుపులతో ఆకలి దప్పికలతో అల్లాడు తున్న దేశం మనది. అయితే మన పాలకులు మాత్రం అప్పుడ ప్పుడు అక్రమంగా మన కుబేరులు స్విస్ బ్యాంకుల్లో దాచుకున్న డబ్బులు తెచ్చిపేద ప్రజల అకౌంట్లలో జమచేస్తారని ఆశలు రేపుతూనే ఉన్నారు. ●

ఎడిట్ పేజికి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇమ్రాన్‌ఖాన్‌కు ఉగ్రవాద కేసుల కోర్టు బెయిల్ మంజూరు!



**ఇస్లామాబాద్, ఆగస్టు 25:** పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్‌కు అక్కడి కోర్టు బెయిల్‌మంజూరుచేసింది. యాంటిటెర్రరిజమ్ చట్టపరిధిలో ఇమ్రాన్‌పై అక్కడి అధికారులు కేసులునమోదుచేసారు. ఇస్లామాబాద్ ర్యాలీలో ఒక మహిళా జడ్జిని, సీనియర్ పోలీస్ అధికారులపై హెచ్చరికలుచేస్తూ మాట్లాడినందుకుగాను ఈ కేసులు నమోదుచేసారు. సెప్టెంబరు ఒకటవ తేదీ వరకు ఇమ్రాన్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరుచేసారు. ఇమ్రాన్ తన ర్యాలీలో న్యాయవ్యవస్థను, పోలీస్ అధికారులను కూడా దూషించారని, అలాగే ప్రభుత్వ సంస్థలపైనా అనుచిత విమర్శలుచేసారని కేసులు నమోదుచేసారు. కోర్టు న్యాయమూర్తి రాజా జవాద్ అబ్బాస్ హసన్ పాక్ పిటిఐ పార్టీ అధినేతకు సెప్టెంబరు ఒకటవ తేదీవరకు బెయిల్ మంజూరుచేస్తున్నట్లు ఉత్తర్వులు జారీచేసారు. అంతేకాకుండా ఇమ్రాన్ లక్షరూపాయలు పూచీకత్తు చూపించాలని ఆదేశించారు. కోర్టుకు వచ్చేసరికే ఇమ్రాన్ తరుపున బెయిల్ దరఖాస్తును న్యాయవాదులు ప్రతిపాదించారు. తనపై ప్రతీకారేచ్ఛతోనే పోలీసులు ఉగ్రవాద నిరోధక చట్టం కింద కేసులునమోదుచేసారని ఆయన తరుపున న్యాయవాదులు ప్రస్తావించారు. ఇమ్రాన్‌ను అరెస్టుచేసే అవకాశం ఉండటంతో పిటిఐ పార్టీ తమ మద్దతుదారులను వీధుల్లోకి రావాలని కూడా పిలుపునిచ్చింది. ఇస్లామాబాద్‌లోని ఫెడరల్ జ్యుడిషియల్ కాంప్లెక్స్‌లో సెక్యూరిటీని కూడా పటిష్టంచేసారు. 69 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్‌పై స్థానిక పోలీసులు ఉగ్రవాద వ్యతిరేక చట్టం సెక్షన్ ఏడు ప్రకారం కేసునమోదుచేసారు. ఇక మహిళా న్యాయమూర్తి, కొందరు సీనియర్‌పోలీసు అధికారులను దూషించారని ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి. ఖాన్ కోర్టుకు హాజరవుతున్న సం దర్భంగా ఫెడరల్ ఫ్రాంటియర్ కార్ప్స్, పోలీసులు మొత్తం కోర్టు కాంప్లెక్స్ చుట్టూ బందోబస్తు నిర్వ హించారు. తన ప్రసంగంలో ఖాన్ పోలీస్ అధికారులు, ఒక మహిళామేజిస్ట్రేట్‌పై కేసులు నమోదుచేస్తామని, పాకిస్తాన్ ఎన్నికల సంఘం, రాజకీయ ప్రత్యర్థులు కూడా తనపై రాజకీయ కక్షలకు పూనుకుంటున్నారని ఆరోపించారు. న్యాయవ్యవస్థకూడా తన పట్ల వివక్షతో వ్యవహరిస్తూ అధికారపక్షపాతిగా కొనసాగుతోందని ఆరోపించారు. అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జెబా చౌదరిని కూడా మాజీ ప్రధాని హెచ్చరించారు. తన అనుయాయి గిల్‌కు రెండురోజుల రిమాండ్ ఆదేశించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఆమె ఇందుకు సంబంధించి భవిష్యత్ పరిణామాలు ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇస్లామాబాద్ ఐజి, డిఐజిలను కూడా ఇమ్రాన్ హెచ్చరించారు. మేం మిమ్మల్ని వదిలిపెట్టే ప్రసక్తేలేదంటూ హెచ్చరికలుచేసారు. మూడురోజులపాటు రక్షణాత్మక బెయిల్ మంజూరు గడువు తీరడంతో మళ్లీ బెయిల్‌పొందేందుకు ఈ ఇద్దరు ఉన్నతాధికారులే బాధ్యులని ఇమ్రాన్ వాదించారు.

# ప్రభుత్వాన్ని కూల్చేందుకు

## 40 మంది ఎమ్మెల్యేలకు బిజెపి గాలం



### ఒక్కొక్కరికి 20 కోట్లు ఇస్తామని ఆఫర్లు ఆప్ సమావేశంలో ఎమ్మెల్యేల ఆరోపణలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ఆమ్ ఆద్మీపార్టీ (ఆప్) ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిజెపి కుట్రలుచేస్తోందని, అసెంబ్లీలో తమ పార్టీనుంచి ఎన్నికైన 40 మంది ఎమ్మెల్యేలకు సొమ్ములు ఎరవేస్తోందని పార్టీ జాతీయ కార్యవర్గం మరోసారి ఆరోపించింది. అసెంబ్లీలో తమ పార్టీ ఎమ్మెల్యేలు 40 మందిని ఎంపికచేసుకుని పార్టీ ఫిరాయిస్తే రూ.20 కోట్లు చొప్పున ముట్టజెప్పుతామని ఆఫర్ ఇస్తోందని కేజ్రీవాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీనేతలుప్రజాప్రతినిధులు ఆరోపణలుచేసారు. ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ నివాసంలో గురువారం ప్రత్యేక సమావేశం జరిగింది. మొత్తం 53 మంది ఎమ్మెల్యేలు హాజరయిన ఈ సమావేశంలో కేజ్రీవాల్‌కూడా పాల్గొన్నారు. ఏడుగురు ఎమ్మెల్యేలు పనులనిమిత్తం ఇతర ప్రాంతాలకువెళ్లినట్లు సమాచారం ఇచ్చారు. మరో మంత్రి సత్యేంద్రజైన్ ఇప్పటికే జైలులో ఉన్నారని ఆమ్ ఆద్మీపార్టీ ముఖ్య ప్రతినిధి సౌరభ్ భరద్వాజ్ చెప్పారు. ఓఖ్లా ఎమ్మెల్యే అమానతుల్లాఖాన్ ఈ సమావేశంలో ఫోన్‌ద్వారా పాల్గొన్నట్లు తెలిపారు. మహాత్మాగాంధీ స్మృతివనానికి ఎమ్మెల్యేలందరూ చేరుకుని బిజెపి ఆపరేషన్ లోటస్ విఫలం కావాలని ప్రార్థనలు నిర్వహించారు. సమావేశం తర్వాత ఆప్ తమ పార్టీకి సంబంధించిన 12 మంది ఎమ్మెల్యేల సమాచారం అందుబాటులోకి రాలేదని, అయితే వారంతా కేజ్రీవాల్‌తో జరిగే చర్చల్లో పాల్గొంటారని పార్టీనేత వెల్లడించారు. సిబిఐ, ఇడి సంస్థలు వెంటనే బిజెపి దర్యాప్తుజరిపి ఎమ్మెల్యేల కొనుగోలుకు రూ.800 కోట్లు ఆ పార్టీకి ఎక్కడినుంచి వచ్చాయో నిగ్గుతేల్చాలని భరద్వాజ్ డిమాండ్‌చేసారు. మా పార్టీకి చెందిన 12 మంది ఎమ్మెల్యేలను బిజెపి సన్నిహితులు సంప్రదింపులు జరిపి 20 కోట్లు ఆఫర్‌చేసారని, మరికొందరిని తీసుకువస్తే 25 కోట్లుచొప్పున ఇస్తామని ఆఫర్లు ఇచ్చినట్లు భరద్వాజ్ ఆరోపించారు. ఇపుడు బిజెపి ఏకంగా 40 మంది ఎమ్మెల్యేలకు రూ.20 కోట్లు చొప్పున ఎరవేస్తోందని ఆరోపించారు. అయితే బిజెపి మాత్రం ఈ ఆరోపణలను కొట్టిపారేస్తోంది. ఇదంతా ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు ఆప్ ఆడుతున్న పబ్లిక్‌డ్రామా అని వెల్లడించింది. బిజెపి ఎంపి మనోజ్‌తివారీ మాట్లాడుతూ ప్రజలదృష్టిని మళ్లించేందుకు ఆప్ ప్రయత్నిస్తోందని ఎద్దేవాచేసారు. ఢిల్లీ ఎక్సైజ్‌పాలసీపై ఇప్పటికయినా కేజ్రీవాల్‌మౌనం వీడాలని డిమాండ్‌చేసారు. ఆప్‌ప్రభుత్వంవిశ్వాసం ఢిల్లీ అసెంబ్లీ అత్యవసర సమావేశం నిర్వహించి సిబిఐ, ఇడి సంస్థలను ఉపయోగించి మంత్రులు, ఎమ్మెల్యేలను బిజెపి టార్గెట్‌చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానంచేసింది. తమ పార్టీ నేతలు సంప్రదింపులు జరిపిన ఎమ్మెల్యేల పేర్లను విడుదలచేయాలని బిజెపి ఎంపి సవాల్‌చేసారు.



# ఒకే వ్యక్తికి ఒకేసారి కరోనా, మంకీపాక్స్, హెచ్ఐవి!

**రోమ్, ఆగస్టు25:** కరోనా మహమ్మారి, మంకీపాక్స్ ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తోన్న సమయంలో వైద్య సిబ్బంది చేతికి ఒక కీలక కేసు వచ్చింది. ఇటలీకి చెందిన 36 యేళ్ల వ్యక్తికి ఒకే సమయంలో కరోనావైరస్, మంకీపాక్స్, హెచ్ఐవి సోకినట్లు గుర్తించారు. జర్నల్ ఆఫ్ ఇన్ఫెక్షన్‌లో ప్రచురితమైన నివేదిక ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆగస్టు 19న ఈ కేసు గురించి దానిలో ప్రచురితమైంది. ఇటలీకి చెందిన సదరు బాధితుడు ఐదురోజులపాటు స్పెయిన్ పర్యటనకు వెళ్లారు. వెళ్లి వచ్చిన తొమ్మిది రోజులకు ఆ వ్యక్తికి జ్వరం, గొంతునొప్పి, తలనొప్పి, తొడ దగ్గర ప్రాంతంలో వాపు కనిపించాయి. ఆ లక్షణాలు కనిపించిన మూడు రోజుల తర్వాత కరోనా పాజిటివ్‌గా తేలింది. అనంతరం దద్దుర్లు, పొక్కులు రావడం ప్రారంభమైంది. దాంతో వెంటనే ఆసుపత్రికి వెళ్లగా వైద్యులు అతడిని అంటువ్యాధుల చికిత్సా విభాగానికి తరలించారు. కాలేయం, ప్లీహం మీద పడిన ప్రభావాన్ని గుర్తించారు. అతడిని పరీక్షించగా మంకీపాక్స్ సోకినట్లు తెలిసింది. అలాగే హెచ్ఐవి పాజిటివ్‌గా ఉన్నట్లు తేలింది. జీనోమ్ సీక్వెన్స్‌లో అతడు ఒమిక్రాన్ సబ్ వేరియంట్ బిఎ.5.1 బారినపడినట్లు వెల్లడయిందని ఆ నివేదిక పేర్కొంది. ఇక ఆ వ్యక్తి కరోనా టీకా రెండు డోసులు వేయించుకున్నారు. కొవిడ్, మంకీపాక్స్ నుంచి కోలుకుని ఒక వారం తర్వాత అతడు ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. హెచ్ఐవికి మాత్రం చికిత్స పొందుతున్నారు. రోగ నిర్ధారణ సమయంలో పలు విషయాలు పరిగణనలోకి తీసుకునేందుకు ఈ తరహా కేసులు కీలకంగా మారతాయని పరిశోధకులు వెల్లడించారు. ఇప్పటివరకు ఇలా ఒకేసారి మూడు వైరస్‌లు సోకిన ఘటన ఇదొకటేనని, మూడింటి బారినపడటం వల్ల అనారోగ్యం తీవ్రమవుతుందనేదానికి తగిన ఆధారాలు లేవని తెలిపారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 10,725,మృతులు 36 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,43,78,920

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ఆగస్టు25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 10,725కేసులు నమోదయ్యాయి.36మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,43,78,920కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,37,57,385మంది కోలుకోగా 94,047మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,488కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.60 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,89,389కి చేరగా,79,28,603మంది వరకు కోలుకున్నారు. 1,48,208మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,47,371కి చేరింది.అందులో 66,68,406మంది కోలు కున్నారు.70,728మంది మరణించారు.



# ఇడి విస్తృత అధికారాల అంశంపై సుప్రీం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు విస్తృత అధికారాలను ఇచ్చే మనీలాడరింగ్ చట్టాన్ని సమీక్షించాలని దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. దీనిపై చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ విచారణ నిర్వహించారు. ఇడి అధికారాలకు సంబంధించి గతంలో ఇచ్చిన తీర్పులో రెండు అంశాలను సమీక్షించాల్సి ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. ఇసిఐఆర్‌ను ఇవ్వకపోవడం, నిందితుల అమయకత్వాన్ని పరిగణనలోకి తీసుకోవడాన్ని తిరస్కరించే అంశాలను పునః సమీక్షించాల్సి ఉందని పేర్కొంది. నగదు చలా మనీ నిరోధక చట్టం ద్వారా ఇడికీ లభించిన అధికారాలను సమర్థిస్తూ సుప్రీం కోర్టులో జస్టిస్ ఖన్విల్కర్ నేతృత్వంలోని బెంచ్ జులైలో తీర్పును వెలువరించింది. ఈ తీర్పును సమీక్షించాలని కోరుతూ కాంగ్రెస్ నేత కార్తీ చిదంబరం పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి సోలిసిటర్ జనరల్ తుసార్ మెహతా తన వాదనలు వినిపిస్తూ, తీర్పు మొత్తాన్ని పునః సమీక్షించడాన్ని వ్యతిరేకించారు. అదే సమయంలో తీర్పులోని రెండు అంశాలకు సంబంధించే నోటీసులను పరిమితం చేయాలని వాదించారు. మరోవైపు కార్తీ చిదంబరం తరపున సీనియర్ లాయర్ కపిల్ సిబల్ వాదనలు వినిపించారు.



# పదవీకాలం ముగిసిందని ప్రధానిని పదవి నుండి సస్పెండ్ చేసిన థాయిలాండ్

**బ్యాంకాక్, ఆగస్టు25:** థాయిలాండ్‌రాజ్యాంగ న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రధానమంత్రి ప్రయూత్ చాన్ వో చాను పదవి బాధ్యతల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అక్కడ మరికొద్ది రోజుల్లో సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ప్రధాని ప్రయూత్ తన పదవీ కాలం ముగిసిన తర్వాత కూడా కొనసాగుతున్నారంటూ ప్రతిపక్షాలు కోర్టులో పిటిషన్‌ను దాఖలు చేశాయి. దీనిపై విచారించిన న్యాయస్థానం వారితో ఏకీభవిస్తూ తాజాగా సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధాని తన పదవీ కాలాన్ని పూర్తిచేసుకున్నారా? లేదా? అనే అంశంపై పూర్తి స్పష్టత వచ్చే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని కోర్టు వెల్లడించింది. ఈ వ్యవహారంపై 15 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ప్రధానిని ఆదేశించింది. అయితే ప్రస్తుతం ఆయన చేపడుతున్న రక్షణ శాఖ పదవి కొనసాగింపుపై గానీ, తాత్కాలిక ప్రధాని ఎవరు అనే విషయాన్ని మాత్రం నిర్ణయించలేదు. రాజ్యాంగం ప్రకారం ఉపప్రధానమంత్రి ప్రవిత్‌వాంగ్‌సువన్ ప్రధాని బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ప్రయూత్ నాయకత్వంలోని సైనిక కూటమి 2014 మేలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

అయితే పదవీకాలం పూర్తయినప్పటికీ ప్రధాని పదవిలో కొనసాగుతున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రయూత్ మద్దతుదారులు మాత్రం ఈ ఆరోపణలను కొట్టిపారేస్తున్నారు. సవరించిన రాజ్యాంగం ప్రకారం ప్రధానమంత్రి పదవీకాలం 8 సంవత్సరాలని, దీని ప్రకారం ఇది అమల్లోకి వచ్చిన 2017 ఏప్రిల్ 6 నుండి వర్తిస్తుందని పేర్కొంటున్నారు. మరోవైపు కొత్త రాజ్యాంగం ప్రకారం 2019 జూన్ 9న ప్రయుత్ బాధ్యతలు చేపట్టగా నాటి నుంచే పదవీకాలం మొదలవుతుందని కొందరు ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు.


# చనిపోయిన బాలిక మళ్లీ లేచింది

## ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

## వైద్యుల నిర్లక్ష్యంపై బాలిక తల్లి కేసు నమోదు

**మెక్సికో, ఆగస్టు 25:** చికిత్సకోసం వచ్చిన మూడేళ్ల బాలిక చనిపోయిందని వైద్యులు ధృవీకరించడంతో ఆ బాలికకు అంత్యక్రియలు నిర్వహించే సమయంలో ఆమె ఉలిక్కిపడి లేచింది. మెక్సికోనగరంలో ఈనెల 17వ తేదీ ఈ సంఘటన జరిగింది. స్థానిక పత్రిక ఎల్ యూనివర్సల్‌లో ఈ వివరాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. బాలిక తల్లి కేమిల్లా రోగ్జానా మార్టినెజ్ మెండోజా స్థానిక ఆసుపత్రి వైద్యులు నిర్లక్ష్యంగా వవ్యహరించారని, అంతేకాకుండా ఆమె మృతిచెందిందని ధృవీకరించారని తెలిపింది.ఆ బాలికకు కడుపునొప్పి, వాంతులు రావడం, జ్వరంతో ఉండటంతో ఆమె సొంత పట్టణం విల్లా డిరోమాస్‌లో ఒక ఆసుపత్రికి తీసుకువెళ్లారు. బాలిక తల్లి మేరీ జానే మెన్‌డోజాకు అక్కడి వైద్యులు పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లమని చెప్పారు. అదేసమయంలో పారాసిటమాల్ మాత్రలు కూడా ఆమెకు సిఫారసుచేసారు. బాలిక పరిస్థితి మరింతగా దిగజారుతుండటంతోమరో వైద్యునిదగ్గరకు తతీసుకెళ్లామని, మరోరకం మందులు సిఫారసుచేసారని, తన కుమార్తెకు పండ్లు మంచినీరు ఎక్కువ ఇవ్వాలనిసూచించినట్లు తెలిపింది. అయినప్పటికీ ఎలాంటి మెరుగుదల కనిపించకపోవడంతో ఆసుపత్రి అత్యవసర వార్డుకు తీసుకువెళ్లారు. ఆక్సిజన్ పెట్టేందుకు జాప్యం చేసారని, పదినిమిషాల తర్వాత ఆమెకు ఇంట్రావీనస్ ఫ్లూయిడ్లు ఎక్కించారని, వైద్యులు తర్వాత తొలగించి మెండోజాను చనిపోయిన్లు ధృవీకరించారని తెలిపింది.మరుసటిరోజు ఆమెకు అంత్యక్రియలు నిర్వహించేందుకు సమాయత్తం అయ్యారు. మెండోజా తనపై ఒక గ్లాస్ ప్యానెల్ ఉన్నట్లు గుర్తించింది. బాలిక బామ్మ కేమిలా కళ్లను తిప్పుతుండటం చూసి వెంటనే ఆమె పల్స్‌ను పరీక్షించారు. అంబులెన్స్‌లో మళ్లీ ఆమెను ఆసుపత్రికి తరలించారు. వైద్యులు మళ్లీ ప్రయత్నించారు.

అయినా ఫలితం లేకపోవడంతో మెదడులో వాపుకారణంగా చనిపోయినట్లు ధృవీకరించారు. మెండోజా ఇపుడు వైద్యుల నిర్లక్ష్యంపై కేసునమోదుచేసింది. మళ్లీ ఇలాంటిచర్యలు పునరావృతం కాకుండా ఉండేందుకే వైద్యులపై కేసు దాఖలుచేసినట్లు ఆమె తెలిపింది. శాన్ లూయిస్ పోటోసి స్టేట్ అటార్నిజనరల్ ఈ సంఘటనపై విచారణకు ఆదేశించారు.



# అమెరికాకు భారత్ కీలక భాగస్వామి శ్వేతసౌధం ప్రతినిధి వెల్లడి

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** భారత్‌ను అమెరికా కీలక భాగస్వామిగా చూస్తామని శ్వేత సౌధం ప్రకటించింది. ఈ విషయాన్ని శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ కరీన్ జిన్‌పియర్ వెల్లడించారు. ఆమె మాట్లాడుతూ మేం భారత్‌ను కీలక భాగస్వామిగా చూస్తాం. స్వేచ్ఛాయుత ఇండో పసిఫిక్‌ను ముందుకు తీసుకెళ్లడంపై ఉన్న మా నిబద్ధతతోనే ఈ వ్యూహాత్మక బంధం నిర్మితమైంది. అధ్యక్షుడు ఇదే విషయాన్ని చెప్పగా మీరు విన్నారు. ఇరు దేశాల బంధం రానున్న సంవత్సరాల్లోనూ కొనసాగుతుంది. ఇరు దేశాలు అంతర్జాతీయ చట్టాల అమలుకు, శాంతి, సుసంపన్నతకు, ప్రజల భద్రతకు కలిసి పనిచేస్తాయి. సవాళ్లను ఇరు దేశాలు సమష్టిగా ఎదుర్కొంటాయి’ అని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి నేపథ్యంలో, భారత్, అమెరికాలు భిన్న వైఖరులను ఎంచుకోవడంపై అడిగిన ప్రశ్నకు స్పందనగా కరీన్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఉక్రెయిన్‌కు తమ మద్దతు కొనసాగిస్తామని వెల్లడించారు. అక్కడి ప్రజలు స్వేచ్ఛకోసం పోరాడేందుకు అమెరికా 3 బిలియన్ డాలర్ల విలువైన భద్రతా సాయం మాత్రమే అందచేసింది. మేం ఉక్రెయిన్ ప్రజల వెంటే ఉన్నాం. మా మిత్రులు భాగస్వాముల్లోని ఐక్యతను చూడండి. నాటో మొత్తం ఒక్కటైంది. వారంతా బైడెన్ నాయకత్వంలో ఏకమయ్యారు. నాటో మరో రెండు దేశాలకు విస్తరించడం మీరు చూస్తూనే ఉన్నారు. ఇది పశ్చిమదేశాల్లో శక్తిని చూపిస్తుంది అని కరీన్ చెప్పారు.

# పెగాసస్ ఇష్యూపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 25: దేశవ్యాప్తంగా దుమారం రేపిన పెగాసస్ స్పై వేర్‌పై సుప్రీంకోర్టు నియమించిన త్రిసభ్య కమిటీ గురువారం నివేదికను సమర్పించింది. కమిటీ ఇచ్చిన నివేదికను జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలోని జస్టిస్‌లు సూర్యకాంత్, హిమా కోహ్లీలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పరిశీలించింది. కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం ఇప్పటి వరకు 29 ఫోన్‌లను పరిశీలించగా, వాటిలో 5 ఫోన్‌లలో మాల్ వేర్ ఉందని తేలిందని అయితే అది పెగాసస్ అని చెప్పేందుకు రుజువులు లేవని కమిటీ స్పష్టం చేసిందన్నారు. కమిటీ ఇచ్చిన నివేదికలు 3 భాగాలుగా ఉన్నాయని ఈ సందర్భంగా సిజెఐ నివేదికలో కొంత భాగాన్ని చదివి వినిపించారు. ఇందులో టెక్నికల్ కమిటీ 2 నివేదికలు, సుప్రీంకోర్టు మాజీ జడ్జి రవీంద్రన్ మరో నివేదిక ఇచ్చారని వెల్లడించారు. మాజీ న్యాయమూర్తి జస్టిస్ రవీంద్రన్ నేతృత్వంలో ఇచ్చిన సీల్డ్ కవర్ నివేదికను ధర్మాసనం తెరిచి చదివి వినిపించింది. పెగాసెస్ నివేదికలో కొంత భాగం గోప్యత, ప్రైవేట్ సమాచారాన్ని కలిగి ఉందని అందువల్ల, సాంకేతిక కమిటీ నివేదికలో కొంత భాగం గోప్యత, ప్రైవేట్ సమాచారాన్ని కలిగి ఉందని అందువల్ల, సాంకేతిక కమిటీ నివేదికలు బహిరంగ పరచకపోవడం మంచిదని కమిటీ అభిప్రాయపడింది. విచారణకు ప్రభుత్వం సహకరించలేదని కమిటీ తన నివేదికలో పేర్కొంది. ఈ సందర్భంగా రవీంద్రన్ నివేదిక పలు సూచనలు చేసింది. చట్టవిరుద్ధమైన నిఘా, సైబర్ దాడుల నుంచి పౌరులను రక్షించడానికి కొత్త చట్టాలు, చర్యలను తీసుకోవాలని సూచించింది. కొన్ని మాల్వేర్‌లు దుర్వినియోగం అవకాశం ఉన్నందునా నిఘాపై చట్టాలకు సవరణ చేయాలని కమిటీ సిఫార్సు చేసింది. అక్రమంగా నిఘా పెట్టే ప్రైవేట్ సంస్థలపై చర్యలు తీసుకోవాలని సూచించింది. సైబర్ దాడులను పరిశోధించడానికి మరియు దేశంలోని సైబర్ సెక్యూరిటీ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి ప్రత్యేక దర్యాప్తు సంస్థ ఉండాలని అభిప్రాయపడింది. ఈ అంశంలో పౌరుల ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రభుత్వం ఒక యంత్రాంగాన్ని రూపొందించాలని కమిటీ పేర్కొంది. ఈ నివేదికను సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామని సిజెఐ చెప్పారు.




# ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో రష్యాకు వ్యతిరేకంగా తొలిసారి భారత్ ఓటు

**వాషింగ్టన్, ఆగస్టు 25:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యుఎన్ఎస్‌సి)లో రష్యాకు వ్యతిరేకంగా భారత్ తొలిసారి ఓటువేసింది. యుఎన్ఎస్‌సిలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ప్రసంగించడానికి అనుకూలంగా నిలిచింది. వాస్తవానికి ఉక్రెయిన్‌పై సైనిక చర్య మొదలైన తర్వాత ఈ అంశంపై భద్రతా మండలిలో జరిగే చర్చలు, ఓటింగ్‌ల్లో భారత్ తటస్థ వైఖరి అవలంబిస్తోంది. రష్యాకు వ్యతిరేకంగా భారత్ ఓటు వేయడం ఇదే తొలిసారి. అటు చైనా మాత్రం ఓటింగ్‌కు దూరంగా ఉంది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం మొదలుపెట్టి ఆరు నెలలు పూర్తయింది. ఇదే సమయంలో ఉక్రెయిన్ 31వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా యుద్ధ పరిస్థితులను సమీక్షించేందుకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశమైంది. ఇందులో భాగంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించడాన్ని వ్యతిరేకించిన రష్యా, ప్రొసీజరల్ ఓటింగ్‌ను కోరింది. దీంతో 15 సభ్యదేశాలు కలిగిన మండలిలో 13 దేశాలు జెలెన్‌స్కీ ప్రసంగానికి అనుకూలంగా ఓటు వేశాయి. కేవలం రష్యా మాత్రమే దీన్ని వ్యతిరేకించగా, చైనా ఈ ఓటింగ్‌కు దూరంగా ఉంది. దీంతో 13 సభ్యదేశాల మద్దతుతో జెలెన్‌స్కీ ప్రసంగించారు. ఉక్రెయిన్‌పై సైనికచర్య పేరుతో ఈ యేడాది ఫిబ్రవరి నుంచి రష్యా చేపట్టిన దాడుల్ని పాశ్చాత్య దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ క్రమంలో రష్యాను కట్టడి చేసేందుకు అమెరికా, మిత్రపక్షాలు ఆంక్షలు విధించడం మొదలుపెట్టాయి. మరికొన్ని దేశాలు రష్యా తీరును విమర్శించాయి. కానీ భారత్ మాత్రం చర్చలు, సంప్రదింపుల ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలని ఇరు దేశాలకు సూచిస్తోంది. యుఎన్ఎస్‌సిలో గతంలో జరిగిన ఓటింగ్‌లకు దూరంగా ఉంటూ తటస్థవైఖరిని కొనసాగించింది. కానీ తాజాగా జెలెన్‌స్కీ ప్రసంగం విషయంలో జరిగిన ప్రొసీజరల్ ఓటింగ్‌లో మాత్రం తొలిసారి రష్యాకు వ్యతిరేకంగా ఓటు వేసింది.

# అనర్హతవేటుపై నాకేమీ సమాచారం లేదు


## జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్

**రాంచి, ఆగస్టు 25:** ఎన్నికలసంఘం తనపై అనర్హత వేటు వేసిందన్న వార్తలు మీడియాలోప్రచారం అవుతున్నాయని, వాస్తవానికితనకు అధికారికంగా ఎలాంటి సమాచారం లేదని జార్కండ్ సిఎం హేమంత్‌సోరెన్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా తనపై అనర్హతవేటు వేసినట్లు విస్తృత ప్రచారంజరుగుతున్నదని అధికారికంగా తనకు ఎలాంటి వర్తమానంలేదని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకించి బిజెపి తనపై ఇలాంటి విషప్రచారంచేస్తోందని ఆరోపించారు. ఒకవేళ అదే నిజమయినా మధ్యంతర ఎన్నికలు కావాలని కోరతామని ఆయన అన్నారు. బిజెపి నాయకులు బిజెపి ఎంపి, ఆయన పప్పెట్‌లా వ్యవహరించే జర్నలిస్టులు కొందరు ఎన్నికల సంఘం నివేదికను వారే రూపొందించి ప్రచారంచేస్తున్నారని,



లేనిపక్షంలో అది ఒక సీల్డ్‌కవర్ నివేదికగా వస్తుందని ఆయన అన్నారు. అసెంబ్లీకి మధ్యంతర ఎన్నికలు డిమాండ్‌చేస్తున్నారని, అందుకు తాముసైతం సిద్ధమేనని చెప్పారు. 81 స్థానాలకుఅసెంబ్లీని రద్దుచేసి మధ్యంతర ఎన్నికలు నిర్వహించేందుకు బిజెపి కుట్రలుచేస్తోందన్నారు. జెఎంఎంతో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసిన కాంగ్రెస్ ఈ సందర్భంగా సోరెన్‌కే మద్దతుపలికింది. గవర్నర్ ఇందుకు సంబంధించి నిర్ణయం తీసుకోవాలని, సీల్డ్‌కవర్ ఏదీ తనకు రాలేదని సిఎం చెప్పారని కాంగ్రెస్ నేత ఆలంగిర్ ఆలమ్ పేర్కొన్నారు. సోరెన్‌పై అనర్హత వేటుపడితే కొత్త నేతను తెరపైకి తెస్తారా అన్న అంశంపై మాట్లాడుతూ సోరెన్ మళ్లీ సిఎంగా ప్రమాణంచేసి కొత్తగా ఎన్నికలకు వెళతారని అన్నారు. కాంగ్రెస్‌పార్టీపరంగా హేమంత్‌సోరెన్ సిఎంగా కొనసాగాలనే కోరుతున్నదని, అందుకు తగిన సంఖ్యాబలం తమకు ఉందని కాంగ్రెస్‌నేత వెల్లడించారు. గడచిన నాలుగురోజులుగా జార్ఖండ్‌లో ఈ వ్యవహారం తారస్థాయిలో నడుస్తోంది. అంతకుముందు జెఎంఎం కాంగ్రెస్ పార్టీలు రెండూ కూడా బిజెపిపై ధ్వజమెత్తాయి. జెఎంఎం కాంగ్రెస్‌ప్రభుత్వాన్ని కూలదోసేందుకు బిజెపి ముగ్గురు జెఎంఎం ఎమ్మెల్యేలను కొనుగోలుచేసేందుకు యత్నించిందని, వారిని 50 లక్షల రూపాయలు ఆఫర్‌చేస్తుండగా బెంగాల్‌లో పట్టుకున్నట్లు తెలిపాయి. అయితే బిజెపి ఈ ఆరోపణలను కొట్టివేసింది.

# బిల్కిస్ బానోస్ కేసులో గుజరాత్ సర్కార్‌కు సుప్రీం కోర్టు నోటీసులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** బిల్కిస్ బానోస్ సామూహిక అత్యాచార ఘటనకు సంబంధించి పదకొండు మంది దోషులకు గుజరాత్ ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించి విడుదల చేయడంపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. ఈ మేరకు దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం గురువారం గుజరాత్ ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానోస్‌పై పదకొండు మంది సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని, ఆమె కుటుంబసభ్యులతో సహా పలువురిని హత్య చేశారనే ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు దర్యాప్తు అనంతరం నిందితులను దోషులుగా తేల్చిన ప్రత్యేక న్యాయస్థానం మరణశిక్ష విధించింది. అయితే ఉన్నత, అత్యున్నత న్యాయస్థానాలు జోక్యం చేసుకుని, జీవిత ఖైదుగా మారాయి. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో దోషులు గోధ్రా సబ్ జైలు నుంచి ఆగస్టు 15న విడుదల అయ్యారు. గుజరాత్ ప్రభుత్వం తన రెమిషన్ విధానం కింద దోషుల విడుదలకు ఆదేశాలిచ్చింది. వీరి విడుదలపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తమైంది. దోషుల్ని ఎలా విడుదల చేస్తారంటూ తీవ్ర స్థాయిలో నిరసనలు చేపట్టారు. విడుదల నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సిపిఐ నేత సుభాషిణి అలీ, జర్నలిస్ట్ రేవతీ లాల్, సామాజిక కార్యకర్త రూపా రేఖా రాణి అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. 2002లో గోధ్రా రైలు దహన కాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ అత్యాచార ఘటన చోటుచేసుకుంది. బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని నిందితులు హత్య చేశారు. ఈ సమయంలో ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11 మంది నిందితులకు ప్రత్యేక సిబిఐ కోర్టు 2008 జనవరి 21న జీవిత ఖైదు విధించింది. బాంబే హైకోర్టు కూడా దీన్ని సమర్థించింది. దోషులు 15యేళ్లు కారాగారంలో గడిపారు. అనంతరం తనను విడుదల చేయాలంటూ వారిలో ఒకడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. అతడి విజ్ఞప్తిని పరిశీలించాలని సర్వోన్నత న్యాయస్థానం గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# ప్రపంచ దేశాల్లో నిత్యం పెరుగుతున్న మహమ్మారి కేసులు

### 60.36 కోట్లకుపెరిగిన కరోనా బాధితులు

### 64.80 లక్షలకు చేరిన వైరస్ మృతులు

జెనీవా, ఆగస్టు 25: ప్రపంచదేశాల్లో కరోనా వ్యాప్తి రోజురోజుకూ పెరుగుతోంది. గత 24 గంటల్లో 4.78 లక్షలమందికి కరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 77,446 మందికి కరోనాసోకి వారిలో 831.4 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో ఇప్పటివరకూ 60.36కోట్లమందికి కరోనాసోకి 64.80 లక్షలమంది చనిపోయారు. మరో 43,801 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 57.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.86 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.05 కోట్లమందికి కరోనాసోకి వారిలో 18.98 లక్షలమంది చనిపోయారు. మరో 9347 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.38 కోట్లకుపైగా ఉంటే మరో 48.10 లక్షలమంది ఇప్పటికి ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.36 కోట్లకు కరోనాకేసులుపెరిగాయి.

## విద్యా శాఖ అధికారులతో నేడు ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు సమావేశం

### అదనపు బడ్జెట్ ఇతర ఆర్థిక అంశాలపై చర్చ

### కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ, కొత్త నియామకాలపై చర్చించే అవకాశం

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** విద్యా శాఖ అధికారులతో తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్ రావు నేడు(శుక్రవారం) సమావేశం నిర్వహించనున్నారు. మంత్రి సమావేశం కంటే ముందు గురువారం విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ కళాశాల, సాంకేతిక విద్య కమిషనర్ నవీన్ మిట్టల్, ఇంటర్ విద్య కమిషనర్ సయ్యద్ ఉమర్ జలీల్, పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీదేవసేనతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో బడ్జెట్ ప్రపోజల్ గురించి, కాంట్రాక్ట్ ఉద్యోగులు రెన్యువల్ గురించి, అదనపు బడ్జెట్ మంజూరు గురించి, బదలీలు, ఇతర ఆర్థిక అంశాలపై చర్చించారు. వీటిపై విద్యాశాఖ అధికారులతో మంత్రిహరీష్‌రావు శుక్రవారం చర్చించి ఆర్థికశాఖ నుంచి అందించనున్న సహాయ, సహకారాలను చెప్పనున్నారు.

## పెట్రోల్ పోసి అన్నను చంపిన తమ్ముడు

### పోలీసుల అదుపులో నిందితుడు





మృతుడు యాదగిరిగౌడ్(ఫైల్), గవ్వలపల్లిలో సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న రామాయంపేట సీఐ చంద్రశేఖర్‌రెడ్డి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త:** పెట్రోల్ పోసి తమ్ముడే అన్నను చంపిన సంఘటన చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లి శివారులో గురువారం చోటు చేసుకుంది. రామాయంపేట సిఐ చంద్రశేఖర్‌రెడ్డి కథనం ప్రకారం శాలీపేట గ్రామానికి చెందిన యాదగిరి(32), తల్లి సుజాత, తమ్ముడు అంజితో కలిసి ఉంటున్నాడు. గత కొన్ని రోజులుగా యాదగిరి మద్యానికి బానిసై తరచూ గొడవ పడుతుండేవాడని తల్లి సుజాత తెలిపింది. బుధవారం సాయంత్రంపూటుగా తాగిన యాదగిరి తమ్ముడు అంజీతో గొడవ పడుకుంటూ గవ్వలపల్లి చౌరాస్తా నుండి అగ్రహారం శివారు వరకు వెళ్లారు. చూసిన వాళ్లు సైతం నిత్యం గొడవ పడుతూ ఉంటారని పట్టించుకోలేదు. అగ్రహారం శివారువరకు వెళ్లే సరికి అంజీ తన ద్విచక్రవాహనంలో వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను అన్న యాదగిరిపై పోస్తుండగా గమనించిన ఓ యువకుడు అడ్డుకునేందుకు ప్రయత్నించగా అతనిని దుర్భాషలాడగా అక్కడి నుండి వెళ్లి గ్రామస్తులకు సమాచారం అందించాడు. గ్రామస్తులు ఘటన స్థలికి చేరుకునే సరికి అప్పటికే యాదగిరి పూర్తిగా కాలిపోయి కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతు ఉన్నాడు. వారు పోలీసులకు సమాచారం చేరవేయగా అక్కడికి చేరుకున్న పోలీసులు పరిశీలించి అంబులెన్స్ ద్వారా మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్సపొందుతూ యాదగిరి మృతి చెందాడు. తల్లి సుజాత ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేశామని, నిందితుడు అంజీ పోలీసుల అదుపులో ఉన్నట్లు సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బంగారం పట్టివేత

**శంషాబాద్ ఆగస్టు 25, ప్రభాతవార్త:** శ్రీలంక నుండి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 12 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. గురువారం ఉదయం శ్రీలంక నుండి వచ్చిన ప్రయాణికులను తనిఖీచేయగా వారివద్ద 7 కిలోల 30గ్రాముల అక్రమ బంగారం లభించింది. 9మంది మహిళలు ముగ్గురు పురుషులను అదుపులోకి తీసుకొని కేసు విచారణ చేస్తున్నారు. నిందితుల వద్ద పట్టుబడిన బంగారం విలువ మూడు కోట్ల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు.

## తెలుగు విశ్వవిద్యాలయం కోర్సుల ప్రవేశ పరీక్షలు

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 25 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2022-23 విద్యాసంవత్సరానికిగాను నిర్వహించే వివిధ రెగ్యులర్ కోర్సులలో ఔత్సాహిక విద్యార్థులు చేరడానికి ప్రవేశ పరీక్షల తేదీలను విశ్వవిద్యాలయ సెంట్రల్ అడ్మిషన్స్ కమిటీ డైరెక్టర్ డా. కోట్ల హనుమంతరావు గురువారం ప్రకటించారు. బ్యాచ్‌లర్ ఆఫ్ ఫైన్‌ఆర్ట్స్ కోర్సు, ఎంఎ కమ్యూనికేషన్ జర్నలిజం కోర్సుకు సెప్టెంబరు 2వ తేదీన, బ్యాచ్‌లర్ ఇన్ లైబ్రరీ సైన్స్, ఎంఎ తెలుగు కోర్సులకు సెప్టెంబరు 3వ తేదీన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రవేశ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వీటి పరీక్షా ఫలితాలను సెప్టెంబరు 5వ తేదీన విడుదల చేయనున్నట్లు, అర్హత పొందిన అభ్యర్థులకు సెప్టెంబరు 8, 9 తేదీల్లో కోర్సులలో చేరడానికి కౌన్సిలింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఈ నెల 31వ తేదీ నుండి తమ హాల్‌టిక్కెట్లను తెలుగు విశ్వవిద్యాలయం వెబ్‌సైటట్ డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.పిఎస్‌టియుసెట్.ఆర్గ(ఓఆర్‌జి) నుండి డౌన్‌లోడ్ చేసుకోవాల్సిందిగా డైరెక్టర్ డా. కోట్ల హనుమంతరావు తెలియజేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు

## మునుగోడులో గౌడ సామాజిక వర్గానికే టికెట్ కేటాయించాలి

### తెలంగాణ రాష్ట్ర గౌడసంఘాల ఐక్య వేదిక డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** మునుగోడులో అత్యధిక జనాభా కలిగిన గౌడసామాజిక వర్గానికే టిఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించాలని లాగే ఉప ఎన్నికలకు ముందే కార్పొరేషన్ ఏర్పాటు చేసి పూర్తి పాలకమండలిని ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర గౌడసంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో గోపా ప్రతినిధులతో కలిసి ఐక్యవేదిక ఛైర్మన్ బాల్‌రాజ్‌గౌడ్ మాట్లాడారు. మునుగోడులో తమ సామాజిక వర్గానికి చెందిన వారు 47వేల మంది ఓటర్లు ఉన్నారని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గౌడసామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి టికెట్ ఇవ్వాలని సిఎం కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా తమ సామాజిక వర్గానికి చెందిన వ్యవసాయ రంగంలో జాతీయ, అంతర్జాతీయ అనుభవం కలిగిన ప్రొఫెసర్ అల్దస్ జానయ్యను నియమించాలని గౌడ్‌లకు రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించి కల్లుగీత వృత్తిని కాపాడాలన్నారు. రాష్ట్ర జనాభాలో 40లక్షలమంది కలిగిన తమసామాజిక వర్గానికి ప్రాతినిథ్యం కల్పించకపోవడం ఆవేదన కలిగిస్తుందని గోపా ప్రధాన కార్యదర్శి బండిసాయన్నగౌడ్ అన్నారు. తమ సామాజిక వర్గానికి టికెట్ ఇవ్వకపోతే ఛాలెంజ్‌గా తీసుకుని స్వతంత్ర్య అభ్యర్థిని బరిలోకి దింపి గెలిపించుకుంటామని ప్రకటించారు. ఈకార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు బూర మల్సూరగౌడ్, బాలకృష్ణగౌడ్, ఏడుకొండలు, పటేల్ వెంకటేష్‌గౌడ్, ప్రభులింగం, జనగాంవెంకటేష్‌గౌడ్, మధుసూధన్‌గౌడ్, విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు సిఎం కెసిఆర్‌కు చెంపపెట్టు: బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.మనోహార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ చేపట్టిన మూడవ ప్రజాసంగ్రామ యాత్రను నిలిపివేస్తూ కెసిఆర్ ప్రభుత్వంతీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేస్తూ న్యాయం స్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, పాదయాత్ర ప్రముఖ్ డా.జి. మనోహార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైకోర్టు తీర్పు ముఖ్యమంత్రి కెసిఆర్ చెంపపెట్టు లాంటిందన్నారు. హైకోర్టు తీర్పుతోనైనా సిఎం కెసిఆర్‌కు కనువిప్పుకలగాలన్నారు. ఇకనైనా ప్రజాస్వామ్య వ్యవస్థలను గౌరవించడం నేర్చుకోవాలన్నారు.

# సాంప్రదాయక జీవన విధానంతో సత్ఫలితాలు

## కాకతీయ వర్సిటి స్నాతకోత్సవంలో గవర్నర్ తమిళసై సౌందర్‌రాజన్






గురువారం కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవ సమావేశంలో మాట్లాడుతున్న గవర్నర్ తమిళసై

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ, ఆగస్టు 25:** సామాజిక వ్యవస్థలో సాంప్రదాయక జీవన విధానం ఆరోగ్య పరిరక్షణ విషయంలో ఎంతో కీలకంగా దోహదపడుతుందని తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సలర్, రాష్ట్ర గవర్నర్ డా.తమిళ్ సై సౌందర్‌రాజన్ అన్నారు. గురువారం కాకతీయ విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్సవం యూనివర్సిటి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యూఢిల్లీలో సైన్స్, ఇంజినీరింగ్ పరిశోధన బోర్డు విభాగం కార్యదర్శి సందీప్‌వర్మ అధ్యక్షతన వహించగా కాకతీయ విశ్వవిద్యాలయ ఉప కులపతి తాటికొండ రమేష్, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ సౌందర్యరాజన్ మాట్లాడుతూ సాంప్రదాయక జీవనవిధానం, ఆహారపు అలవాట్లు మనకు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఆరోగ్య పరిరక్షణ విషయంలో అందరు జాగరూకతతో వ్యవహరించాలని ఆమె పేర్కొన్నారు. నేటి యువతరం ముఖ్యంగా ఆహారపు విషయాలలో సాంప్రదాయక ఆహారాన్ని తీసుకోకుండా, ఫాస్ట్‌ఫుడ్ ఆహారాన్ని తీసుకోవడం చాలా వరకు విఘాతం కలుగుతుందని కాబట్టి ఆరోగ్య పరిరక్షణ విషయంలో యువత కీలకంగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే ఆరోగ్యం ముఖ్యమని కాబట్టి యువత ఎప్పుడు సంతోషంగా ఉండాలని ఆమె సూచించారు. కొవిడ్ 19 నివారణలో భారత దేశంలో ఉత్పత్తి చేసి టీకామందులు ప్రపంచానికి ఎంతగానో ఉప యోగపడిందని భారతదేశంలో టీకా తయారు చేసే పరిజ్ఞానం, భారతీయ శాస్త్రవేత్తలకు ఉందన్నారు. కాకతీయ సామ్రాజ్యం పాలనలో మహిళల పాత్ర గణనీయమైనదని రుద్రమదేవిని ఆదర్శంగా తీసుకొని మహిళలు సాధికారిక సాధించడానికి ముందుకు పోవాలన్నారు. విద్యార్థులు నేడు డిగ్రీలు తీసుకుంటున్నారు అంటే వారి వెనుక తల్లిదండ్రులపాత్ర ఎంతో కీలకమైందని, వారి కష్టాలను వృథాచేయకుండా నిబద్ధతతో అభివృద్ధి సాధించాలని ఆమె అన్నారు. తరగతి గదిలో విద్యార్థి ఎంతో నేర్చుకుంటాడని ఇందుకు ఇటీవల 2020లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానం భారతదేశంలో నూతన విద్యవ్యవస్థ రానున్నరోజుల్లో ఎంతగానో అభివృద్ధికి మార్గదర్శకాలుగా ఉపయోగపడుతుం దన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యను మరింత బలోపేతం చేసే దిశగా తనవంతు పాత్ర పోషిస్తానని విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కూడా, విశ్వవిద్యాలయాల్లో బోధన పరిశోధన రంగాన్ని మరింత పటిష్ట పరుచుటకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కీలకోపన్యాసం చేసిన ఆచార్య సందీప్‌వర్మ మాట్లాడుతూ భారతదేశం నాగరికత ప్రపంచ నాగరికత అన్నింటిలో చాలా పురాతనమైన భారతీయ విజ్ఞాన ప్రపంచ వ్యాప్తంగా నాగరిక జీవనానికి దోహద పడుతుందని ముఖ్యంగా తక్షశీల, నలంద గొప్ప విద్య కేంద్రాలను ఆయన అన్నారు. ప్రస్తుత జీవన విధానం దినదిన అభివృద్ధి సాధిస్తుందని ఇందులో విద్య ఎంతో కీలక భూమికను పోషిస్తున్ననని జాతీయ నూతన విద్యా విధానం 2020 భారతీయ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో ఎంతో పురోభివృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తుందని ఆయన అన్నారు. ఒకేషనల్ స్కిల్స్‌తో కూడిన మానవీయ శాస్త్రాలు, సంస్కృతి జీవన వ్యవస్థపై ప్రభావాన్ని చూపుతాయని ఆయన అన్నారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ యూనివర్సిటిల చాన్సలర్ డాక్టర్ తమిళసై సౌందర్‌రాజన్ చేతుల మీదుగా ఆర్ట్స్, సోషల్ సైన్స్, కామర్స్, సైన్స్, ఫార్మసీ విద్యా విభాగం, ఇంజనీరింగ్ విభాగాలలో 52 పీహెచ్‌డ డిగ్రీలు 192 బంగారు పథకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యా లయం ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్, పాలక మండలి సబ్యులు డా.చంద్రమౌళి, రచన రాజిరెడ్డి, డా. నాగేంద్రబాబు, డా. మదన్ కుమార్, డా.సీతారాం, ఆచార్య మనోహర్, డా సుమతిరెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఆచార్య వెంకట్‌రామ్‌రెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయం, రిజిస్టార్ ఆచార్య వెంకట్‌రామ్‌రెడ్డి, పరీక్షల విభాగం అధికారి ఆచార్య మల్లారెడ్డి వివిధవిభాగాలకు చెందిన డీన్‌లు అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పోలీసులు భారీ బందోబస్తు**

గమర్నర్‌రాక సందర్భంగా స్నాతకోత్సవ సబాస్థలిలో డాగ్స్ స్క్వాడ్ ప్రత్యేక తని ఖీలు నిర్వహించారు. స్నాతకోత్సవం ముగిసిన తర్వాత, గవర్నర్ విశ్రాంతి గృహానికి చేరుకొని, భోజనం అనం తరం హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. పోలీసు బందోబస్తుకు హనుమకొండ ఏసీపీ, కెయు సిఐలు ఎస్ఐ లు, పోలీసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బడుగు, బలహీనవర్గాలకు అండగా ప్రభుత్వం

## నూతనంగా 33 గురుకులాలు, 15 డిగ్రీ కాలేజీల మంజూరు: మంత్రి గంగుల కమలాకర్



గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని రాష్ట్ర బీసీ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. అందుకు రాష్ట్రంలో అదనంగా 33 గురుకుల పాఠశాలలు, 15 డిగ్రీ కాలేజీలు మంజూరు చేయడమే నిదర్శనమని పేర్కొన్నారు. కరీంనగర్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 60 శాతం ఉన్న బిసిలకు కేవలం 19గురుకుల పాఠశాలలుండగా అందులో 7500 మంది బిసి విద్యార్థులు చదువుకున్నారని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్య గొప్ప ఆస్తిగా కెసిఆర్ భావించి 261 గురుకులాల ఏర్పాటు చేసి 1.52, 440 మంది బిసి విద్యార్థులు చదువుకునేలా చేసారన్నారు. ఒక డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి ఎంతో మందికి భవిష్యత్తునిచ్చారన్నారు. తాజాగా 33 అదనపు గురుకుల పాఠశాలలు, 15 డిగ్రీ కాలేజీలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని, ఇది బిసిలకు మైలురాయి వంటిదన్నారు. బిసి గురుకులాలు 19 నుంచి 310కి పెరిగి 8 వేల మందికిపైగా విధ్యార్థులకు అదనంగా లబ్ది చేకూరనుందని, 15 కాలేజీల ద్వారా మరో 4800 మంది విద్యార్థులకు చదువుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్యనందిస్తుంటే వేరే పార్టీలు విద్వేషాలనిస్తున్నాయని మండిపడ్డారు. విద్యార్థుల కోరిక మేరకు 85 కోట్లతో నూతనంగా స్నానాలకు వేడి నీటి వసతిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదనంగా ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలు, కళాశాలలో జిల్లాకు ఒక్కోటి చొప్పున మంజూరు చేయడం జరుగుతుందని, ఈ యేడాదిలోనే డిగ్రీ కళాశాలలను ప్రారంభిస్తామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న బిల్డింగ్‌లలోనే అద్దెకు తీసుకుని గురుకుల పాఠశాలలు, కాలేజీలను ఏర్పాటు చేస్తామని, దశల వారీగా పక్కా భవనాలను నిర్మిస్తామని స్పష్టం చేశారు. డిగ్రీలో డిమాండ్ ఉన్న 8 కోర్సులను ప్రవేశపెట్టి పటిష్టమైన అధ్యాపక బృందంతో నాణ్యమైన విద్యనందిస్తామని తెలిపారు. అన్ని జిల్లాలకు నూతన బిల్డింగ్‌లు చూడాలని ఆదేశాలివ్వడం జరిగిందని తెలిపారు. కరీంనగర్ జిల్లాకు ఒక గురుకులపాఠశాల, ఒకకళాశాల మంజూరవుతుందని తెలిపారు. సమావేశంలో జడ్పీ ఛైర్మన్ కనుమల్ల విజయ, మేయర్ యాదగిరి సునీల్‌రావు, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, సుడా ఛైర్మన్ జి.వి రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి గెల్లు శ్రీనివాస్ యాదవ్, టిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# ఓట్ల కోసమే టిఆర్ఎస్ స్కెచ్

### మతఘర్షణలకు టిఆర్ఎస్, ఎంఐఎం ప్లాన్ మునావర్‌ను పిలిపించింది కెటిఆరే

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే టిఆర్ఎస్ విధ్వంసపూరిత కుట్రలు పన్నుతోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. గురువారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మట్లాడారు. టిఆర్ఎస్, ఎంఐఎంలు కలిసి అల్లర్లు సృష్టించాలని ప్లాన్ వేశాయని, ఆ నిందను బిజెపిపై నెట్టాలని చూస్తున్నాయని పునరుద్ఘాటించారు. స్టాండప్ కమెడియన్ మునావర్ ఫారూఖ్‌ని హైదరాబాద్‌లో షోకు పిలిపించింది కెటిఆరే నని ఆయన ఆరోపించారు. మునావర్ రాకుంటే తెలంగాణ ప్రశాంతంగా ఉండేదని అభిప్రాయపడ్డారు. మునావర్ రాకుంటే తెలంగాణ ప్రశాంతంగా ఉండేదన్నారు. ఇతర రాష్ట్రాలు బ్యాన్ చేసిన వివాదాస్పద వ్యక్తులను పిలిపించిన కెటిఆరే ఇందుకు బాధ్యత వహించాలని ఆరోపించారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన సీఎం కెసిఆర్ లా అండ్ ఆర్డర్ సమస్యను సృష్టిం చడం సిగ్గుచేటన్నారు. తెలంగాణను మరో శ్రీలంకగా ఊహించుకోవడం ఆందోళ నకర పరిణామమని వాఖ్యానించారు. తెలంగాణలో కొనసాగుతున్న నిర్బంధా లను మేధావులు గమనించాలన్నారు. పాత బస్తీని ఎందుకు అభివృద్ధి చేయడం లేదని, అన్ని మతాలు బాగుండాలని బిజెపి చెప్పే విషయాన్ని ముస్లింలు కూడా ఆలోచిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో గడిచిన ఎనిమిదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపైనే పోరాడుతున్నామని, మత ఘర్షణలకోసం బిజెపి తావివ్వదన్నారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు టిఆర్ఎస్ కుయక్తులను తిప్పికొట్టాలని కోరారు. టిఆర్ఎస్ సర్కారు ప్రజా వ్యతిరేక విధానాలనుఅనుసరిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టేందుకే ప్రజాసంగ్రామయాత్ర చేపట్టినట్లు వెల్లడించారు. పాదయాత్రకు హైకోర్టు అనుమతిచ్చిందని, ప్రజాస్వామ్యం గెలిచిందని పేర్కొన్నారు.

# టీఎస్ ఆర్టీసీలో డిపోల మూసివేత నిర్ణయం వెనక్కి?

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** ఆర్టీసీ డిపోలను మూసి వేయాలని గతంలో తీసుకున్న నిర్ణయాన్ని టీఎస్ ఆర్టీసి వెనక్కి తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలో సుదీర్ఘ కాలంగా నష్టాల బాటలో ఉన్న డిపోలను మూసి వేయాలని గతంలో సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. ప్రతీ ఏటా పెరుగుతున్న ఇంధన వ్యయం, గత రెండేళ్లుగా కరోనాతో ప్రయాణికులు లేకపోవడంతో ఆక్యుపెన్సీ రేట్ పడిపోవడం వంటి కారణాలు ఆర్టీసీని నష్టాల బాటలోకి నెట్టాయి. అసలే నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీకి డిపోల నిర్వహణ వ్యయం మరింత భారంగా పరిణమించింది. డిపో మేనేజర్లు, సూపర్‌వైజర్లు, మెకానిక్‌లకు వేతనాలతో పాటు ఇతర నిర్వహణా ఖర్చులు తలకు మించిన భారంగా తయారయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా నష్టాల బాటలో కొనసాగుతున్న కొన్ని డిపోలను మూసి వేయడం లేదా మరికొన్ని డిపోలను సమీపంలోని డిపోలలో విలీనం చేస్తే ఎలా ఉంటుంది అనే అంశంపై టీఎస్ ఆర్టీసి యాజమాన్యం కొంత మేర ఆలోచన చేసింది. అయితే, ఆ తరువాత ఆర్టీసీ ఛైర్మన్‌గా బాజిరెడ్డి గోవర్ధన్, ఎండిగా సజ్జన్నార్ పదవీ బాధ్యతలు చేపట్టడంతో పరిస్థితుల్లో మార్పువచ్చింది. దీనికి తోడు ఆర్టీసీని ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు వ్యాపార దృష్టితో ఆలోచన చేసి కార్గో సర్వీసులను ప్రారంభించడం, రవాణా వ్యవస్థను మెరుగుపరిచేలా ఆర్టీసి ఛైర్మన్, ఎండి తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇవ్వడంతో క్రమక్రమంగా ఆర్టీసీనష్టాల బాట నుంచి బయటపడటం సాధ్యమైంది. దీనికితోడు పండుగలు, ఇతర సందర్భాలకు అనుగుణంగా ప్రయాణికులకు రాయితీలు ప్రకటించడంతో ఆర్టీసీబస్సులలో ప్రయాణించే వారి సంఖ్య పెరిగింది. తాజాగా, రక్షా బంధన్ సందర్భంగా ఆర్టీసీ ప్రకటించిన ఆఫర్‌కారణంగా లక్షలాదిమంది మహిళలు ఆర్టీసీబస్సులలో ప్రయాణించడంతో సంస్థకు భారీగా ఆదాయం సమకూరింది. ఈ నేపథ్యంలో నష్టాలలో ఉన్న డిపోల రద్దునిర్ణయాన్ని యాజమాన్యం వెనక్కి తీసుకునే అవకాశం ఉన్నట్లు సంస్థ అధికారవర్గాల ద్వారా తెలిసింది.

## రాజాసింగ్‌పై పిడియాక్టును స్వాగతిస్తున్నాం: ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** మహ్మద్ ప్రవక్తపై అవమానకర వ్యాఖ్యలు చేసినందుకు బిజెపి నుంచి సస్పెండ్ అయిన ఎమ్మెల్యే రాజా సింగ్‌ను పిడియాక్టు కింద పోలీసులు అరెస్టు చేయడానికి స్వాగతిస్తు న్నామని, తెలంగాణ అసెంబ్లీలో రాజాసింగ్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. బిజెపి ఎమ్మెల్యే ఓ మతన బోదకుడిపై కించపరిచే వ్యాఖ్యలు చేసి తేలిగ్గా పారిపోవాలని ప్రయత్నించడం చాలా దారుణం అన్నారు. ఇది ఏ నాగరిక సమాజంలోని, ఏ ఆధునిక దేశం లోనూ, 21వ శతాబ్దపు భారతదేశంలోనూ ఆమోదయోగ్యం కాదన్నారు. రాజాసింగ్‌కు టిఆర్ఎస్‌న ప్రభుత్వం రక్షణ కల్పిస్తుందని ఆరోపించారు. చాలా కాల క్రితమే పీడియాక్టు కింద అరెస్టు చేసి ఉండాల్సిందని, మతపరమైన రాజ్యాంగ వ్యతిరేక చర్యలను పాల్పడినందుకు తెలంగాణ శాసనసభ సభ్యత్వాన్ని రదున్ద చేసి ఉండాల్సింది అన్నారు. అయినప్పటికీ రాజాసింగ్ ఇప్పటికీ బిజెపి ప్రొత్సాహాన్ని, టిఆర్ఎస్ ప్రభుత్వం నుంచి మద్దతును అనుభవిస్తున్నారన్నారు.

తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యత్తమంగా చెప్పుకుంటున్నారని, ప్రతిపక్ష నేతల కార్యకలాపాలను ట్రాక్ చేయడానికి అన్ని వనరులను ఉపయోగిస్తున్నారన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాజాసింగ్ దాఖలు చేసిన అఫిడవిట్‌లో ఆయనపై 43 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వాటిలో దాదాపు 15 విద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించిన కేసులు ఉన్నాయన్నారు. 43 కేసుల్లో దాదాపు 30 కేసులు టిఆర్ఎస్ హయాంలో నమోదు అయ్యాయన్నారు. ఆర్టికల్ 194, ఇతర సంబంధిత నిబంధనల ప్రకారం రాజాసింగ్ ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేయాలని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని కోరారు.



## టిఆర్ఎస్, బిజెపి ఒక్కటే: టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్

**హైదరాబాద్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిఆర్ఎస్, బిజెపిలు రెండు ఒక్కటేనని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే రాజాసింగ్ ముస్లిం మత గురువును కించపరిచేలా మాట్లాడి ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. దేవుళ్లను, మత గురువులను అవమానించిన అంశాన్ని ఖండిస్తున్నామన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడుల్లా రెచ్చగొ ట్టేలా ప్రకటన చేస్తున్నారన్నారు. హైదరాబాద్ మినీఇండియా అన్నారు. వేరే రాష్ట్రాల్లో ఇలాంటికల్చర్ ఉండదన్నారు. జిహెచ్‌ఎంసి ఎన్నికల సమయంలో హైదరాబాద్‌ను భాగ్యనగరం చేస్తామని, ఎన్‌టిఆర్ సమాధిని కూలుస్తామని కామెంట్స్ చేశారన్నారు. వరదలు వచ్చినప్పుడు ఈ పార్టీలకు ప్రజలకు సాయం చేసినోడు లేడన్నారు. హోంమంత్రి హైదరాబాద్‌కు చెందిననాయకుడే ఏంచేస్తున్నాడు అన్నారు. బిజెపి, టిఆర్ఎస్ ఒక్కటే, అన్ని బిల్లులకు టిఆర్ఎస్ మద్దతిచ్చిందన్నారు. కాంగ్రెస్ లేదనే క్రియేట్ చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ సెక్యులర్‌పార్టీ అన్నారు. అన్ని మతాలకు ఒక్కటే సామాన్య ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. సోనియా తెలంగాణ ఇవ్వకుంటే తెలంగాణ వచ్చేదా అన్నారు. రాష్ట్రంలో, దేశంలో అభివృద్ధి చేసింది కాంగ్రెస్ సర్కార్ అన్నారు.

## తెలంగాణ బాల సాహిత్యం దేశీయ భాషల్లోకి అనువాదం కావాలి


### తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** తెలంగాణ బాల సాహిత్యం అం గ్లంతో పాటు ఇతర భారతీయ భాషల్లోకి అనువాదం కావాలనీ, ఇందుకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పత్తిపాక మోహన్ కృషి చేయాలని తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. గురువారం సాహిత్య అకాడమీ కార్యాలయంలో మోహన్‌ను సాహితీవేత్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జూలూరు మాట్లాడుతూ నేటి తరం బాలలకు పాఠశాల స్థాయి నుంచే ప్రజాస్వామ్య భావజాలం, లౌకికతత్వాన్ని నూరిపోసే కథలు, వైజ్ఞానిక కథలు విరివిగా అందించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. అరుదైన బాల సాహిత్యకారుడు పత్తిపాక మోహన్ తెలంగాణ బిడ్డ కావడం గర్వంగా ఉందన్నారు. దేశంలో పెరుగుతున్న కుల, మత విద్వేషాలకు చరమగీతం పాడే విధంగా బాలలను ఉద్దేశించి విరివిగా రచనలు చేయాలని జూలూరు కోరారు. ఈ సత్కార సభలో ప్రముఖ సాహిత్య విమర్శకులు కెపి అశోక్ కుమార్, ఎం.నారాయణ శర్మ, కాళోజి అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వర రెడ్డి, జిహెచ్‌ఎంసి కమిషనర్ డా.ఎస్.యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు. కాగా, తెలంగాణ రాష్ట్రంలో మత విధ్వంసాలను సృష్టించడానికి చేస్తున్న కుట్ర పూరిత ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు ప్రజాస్వామిక, లౌకిక శక్తులు, కవులు, రచయితలు, కళాకారులు సంఘటితంగా కదలి రావాలని తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరు గౌరీశంకర్ పిలుపు నిచ్చారు. తెలంగాణ సాహితీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మగ్దూం మోహి యుద్దీన్ 53వ వర్ధం తిని ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహం వద్ద నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జూలూరు మాట్లా డుతూ తెలంగాణ మట్టి మత సామర స్యానికి ప్రతీక అనీ, తెలంగాణ సంస్కృతిని విధ్వం సం చేయడానికి కుట్రలు జరుగుతున్న సమ యం లో మగ్దూం వంటి కవులు రాసిన రచనలు పునశ్చరణ చేసుకోవాల్సిన అవస రం ఉందని ఈ సంద ర్భంగా జూలూరు అభిప్రాయపడ్డారు.



కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పత్తిపాక మోహన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## తెలంగాణలో ప్రతిభ కలిగిన క్రీడాకారులకు మెరుగైన శిక్షణ: మంత్రి శ్రీనివాస్‌గౌడ్



**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రతిభావంతులైన క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారనీ రాష్ట్ర ఆబ్కారి, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాస గౌడ్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో కోటాక్ జూనియర్ ఇంటర్నేషనల్ సిరీస్ 2022ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు కొదవ లేదనీ, వారికి శిక్షణ ఇచ్చి మరింత మెరుగ్గా రాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో అత్యుత్తమ క్రీడా విధానాన్ని రూపొందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, దీనికి సంబంధించి ఇటీవలే అధ్యయనం చేయడం జరి గిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ఛైర్మన్ పుల్లెల గోపీచంద్, చాముండేశ్వరీనాథ్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చంద్ర బిస్వాస్, సివిఆర్ గ్రూప్ ఛైర్మన్ చలసాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## భారత్, పాక్ మ్యాచ్ టిక్కెట్లకు ఫుల్ డిమాండ్!

**దుబాయి:** ఆసియాకప్‌లో భారత్ పాకిస్తాన్ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడవుతుంటాయి. ప్రారంభించిన కొన్ని నిమిషాలకే అన్ని టికెట్లు అమ్ముడుపోతాయి. ఐసిసిలాంటి మేజర్ టోర్నీలకైతే మరింత డిమాండ్ ఉంటుంది. ఇపుడు తాజాగా ఆసియాకప్ పోటీల్లో భార్ పాక్ మ్యాచ్‌కు ప్రకటించిన టికెట్లు అన్నీ కూడా అమ్ముడయిపోయాయి. ఆసియాకప్ తర్వాత రెండునెలల్లోనే ఆస్ట్రేలియా వేదికగా జరిగే టి20 ప్రపంచకప్‌లో కూడా భారత్ పాక్‌లు మరోసారి తలపడతాయి. ఈమ్యాచ్‌కు ఫిబ్రవరిలోనే టికెట్లు విడుదలచేస్తే ఐదునిమిషాల్లోనే టికెట్లన్నీ మాట్‌కేకుల్లా అమ్ముడుపోయాయి. ఇపుడు ఐసిసి భారత్ పాక్‌మ్యాచ్ చూడాలనుకునే అభిమానులకు మరో నాలుగువేలకుపైగా స్టాండింగ్‌రూమ్ టికెట్లు విడుదలచేసింది. ఒక్కో టికెట్ ధర 30 ఆస్ట్రేలియా డాలర్లు మన కరెన్సీలో సుమారు రూ.1670గా ఉంది. మొదట వచ్చినవారికి మొదట పద్ధతిలో కేటాయిస్తున్నది. భారత్‌పాక్‌మ్యాచ్‌కోసం మరికొందరు అభిమానులకు ఛాన్స్ ఇచ్చాం. అక్టోబరు 23న ఆదివారం భారత్‌పాక్‌లమధ్య పోరు జరుగుతుంది. టీమిండియా పాక్ మ్యాచ్‌కున్న క్రేజ్‌ను దృష్టిలోపెట్టుకుని ఈనిర్ణయం తీసుకున్నామని వీటితోపాటు ఐసిసి ఆతిథ్యం, ఐసిసి ట్రావెల్స్ అండ్ టూర్స్‌ప్రోగ్రామ్స్ తరపున పరిమిత సంఖ్యలో ప్యాకేజిలుకూడా అందుబాటులోకి తెచ్చామని, నవంబరు 13న జరిగే మెగా టోర్నీ ఫైనల్‌మ్యాచ్ టికెట్లు కూడా అందుబాటులో ఉంచినట్లు ఐసిసి వెల్లడించింది.

## ఆసియాకప్‌లో పాక్‌పై భారత్ గెలుపు తథ్యం

### విండీస్ మాజీ క్రికెటర్ స్కాట్ స్టైరిస్



**వెల్లింగ్టన్:** ఆసియా కప్‌లో పాకిస్థాన్‌ను భారత్ జట్టు ఓడిస్తుందని న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ స్కాట్ స్టైరిస్ అంచనావేసాడు. శనివారంనుంచి ఆసియా కప్ ప్రారంభం అవుతుండగా టీమిండియా తన మొదటిమ్యాచ్‌లోనే చిరకాలప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడుతుంది.
అయితే ఈమ్యాచ్‌లో భారత్ జట్టే గెలుస్తుందని ఇప్పటికే మాజీ క్రికెటర్లు చాలామంది తమ అంచనాలను ప్రకటించారు. ఇపుడు ఇదే జాబితాలో స్కాట్ స్టైరిస్ కూడా చేరాడు. భారత్ పాకిస్థాన్‌మధ్య దుబాయ్ వేదికగా ఆదివారం రాత్రి 7.30 గంటలకు ఈ మ్యాచ్ జరుగుతుంది. ఆసియాకప్‌లో భారత్ పాకిస్థాన్ జట్లు 14 సార్లుపోటీపడితే ఇందులో ఎనిమిది మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం సాధించింది. మిగిలిన ఆరుమ్యాచ్‌లకుగాను ఐదింట పాక్ గెలిస్తే ఒకమ్యాచ్ ఫలితం రాలేదు. ఆదివారం జరిగే మ్యాచ్‌లో కూడా భారత్ జట్టే హాట్‌ఫేవరేట్ అని మాజీ క్రికెటర్లు చెపుతున్నారు. ఆసియాకప్‌లో పాకిస్థాన్‌ను భారత్ జట్టు చిత్తుచేయగలదు. ఒక్కపాకిస్థాన్‌నే కాదు టోర్నీలో పోటీపడుతున్న మిగిలిన నాలుగు జట్లు కూడా భారత్‌ముందు నిలవలేవని టీమిండియాకి ఆ సత్తా ఉందని స్కాట్ స్టైరిస్ ప్రకటించాడు.

## శతాధిక టెస్ట్‌మ్యాచ్‌క్రికెటర్‌గా ఇంగ్లండ్‌పేసర్ జేమ్స్ ఆండర్సన్‌రికార్డు



**మాంచెస్టర్:** ఇంగ్లండ్ వెటరన్ పేసర్ జేమ్స్ ఆండర్సన్ అరు దైన రికార్డుసాధించాడు. క్రికెట్ చరిత్రలోనే మరెవ్వరికీ సాధ్యంకాని రికార్డు అందుకున్నాడు. సొంతగడ్డపై 100 టెస్ట్‌మ్యాచ్‌లు ఆడిన తొలిప్లేయర్‌గా ఆండర్సన్ చరిత్రకెక్కాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్ట్‌తో ఆండర్సన్ ఈ రికార్డు చేజిక్కించుకున్నాడు. 23 ఏళ్ల సుదీర్ఘ కెరీర్ ఉన్న క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌కు కూడా ఈ రికార్డు సాధ్యం కాలేదు. సచిన్ సొంతగడ్డపై 94 మ్యాచ్‌లు మాత్రమే ఆడి ఈజాబితాలో రెండోస్థానంలో నిలిచాడు. ఆసీస్ దిగ్గజం రికీ పాంటింగ్ స్వదేశంలో 92 టెస్టులతో మూడోస్థానంలో ఉంటే ఇంగ్లండ్ సీనియర్ బౌలర్ స్టువర్ట్‌బ్రాడ్ 91 టెస్టులతో నాలుగోస్థానంలో ఉన్నాడు. ఆండర్సన్ తర్వాత స్వదేశంలో వందటెస్టులు ఆడే అవకాశం ప్రస్తుతం స్టువర్ట్‌బ్రాడ్‌కు మాత్రమే ఉంది. ఇటీవలే 40వ ఏట ప్రవేశించిన ఆండర్సన్ వయసు మీదపడుతున్నా బౌలింగ్‌లో మాత్రం అదే పాటవం కొనసాగించాడు. ఇంగ్లండ్ తరపున 174 టెస్టులు ఆడి 658 వికెట్లు తీసాడు. అత్యధిక వికెట్లు తీసిన జాబితాలో ఆండర్సన్ మూడోస్థానంలో ఉన్నాడు




## కౌంటీ క్రికెట్‌లోకి శుభమన్‌గిల్


**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌లోని కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో భారత బ్యాటర్ శుభమన్‌గిల్ అరంగేట్రంచేయడానికి సిద్ధం అయ్యాడు. కౌంటీల్లోని గ్లామోర్గాన్‌జట్టు తరపున ఆడేందుకు అంతా సిద్ధంచేసుకున్నాడు. వీసా క్లియరెన్స్ రాగానే వెళతాడని అంచనా. 2022లో మిగిలిన సీజన్‌పాటు గిల్ గ్లామోర్గాన్ తరపున ఆడటం లాంఛనమేనని తెలుస్తోంది. కౌంటీల్లో గిల్ అరంగేట్రంచేస్తే ప్రస్తుత సీజన్‌లో కౌంటీల్లో ఆడేందుకు ఒప్పందంచేసుకున్న ఏడో భారత క్రికెటర్‌గా గిల్ నిలుస్తాడు. గిల్‌కంటే ముందు ఛతేశ్వర్‌పుజారా ససెక్స్‌జట్టుకోసం, వాషింగ్టన్‌సుందర్ లాంకాషైర్‌తరపున, కృణాల్‌పాండ్యా రాయల్ లండన్‌కప్‌కోసం వార్విక్‌షైర్‌తరపున, కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో మహ్మద్ సిరాజ్, మిడిల్‌సెక్స్ తరపున ఉమేష్‌యాదవ్, కెంట్ జట్టుతరపున నవదీప్‌సైనీలు ఇప్పటికే ఒప్పందాలుచేసుకున్నారు. వీరిలో పుజారా, సుందర్, పాండ్యా, ఉమేష్‌యాదవ్, సైనీలు ఇప్పటికే అరంగేట్రంకూడా పూర్తిచేసారు. కౌంటీల్లో ఆడేందుకు రాహుల్‌ద్రావిడ్‌ప్రోద్బలం ఉన్నట్లు సమాచారం. క్రికెటర్లు టచ్‌పోకుండా ఉండేందుకు కౌంటీల్లో ఆడేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇంగ్లండ్ పిచ్‌లపై రాణిస్తే వారి ఆటతీరు ఎంతో మెరుగుపడుతుందని వారి భావన. గతంలో రవిశాస్త్రి, సౌరవగంగూలీ తర్వాత కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో గ్లామోర్గాన్ తరపున ఆడిన మూడో ఇండియన్‌గా శుభమన్ గిల్ నిలుస్తున్నాడు. వెస్టిండీస్, జింబాబ్వే సిరీస్‌లలో గిల్ మంచి ఫామ్ చూపించాడు. జులైలో బర్మింగ్‌హామ్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన రీషెడ్యూలు టెస్టులో గిలక్ష్ రెండు ఇన్నింగ్స్‌లో 17, 4పరుగులుచేసి విఫలం అయ్యాడు. దేశీయ క్రికెట్‌లో రంజీట్రోఫీలో పంజాబ్‌తరపున 12 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు ఆడినగిల్ 1176 పరుగులుచేసాడు.

## మహిళల సింగిల్స్‌లో సైనా ఓటమి



**టోక్యో:** జపాన్ రాజధాని టోక్యోవేదికగా జరుగుతున్న బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు పతకం ఆశలు రేపటిన సీనియర్ షట్లర్ సైనా నెహ్వాల్ నిరాశ పరిచింది. మహిళల సింగిల్స్ ప్రీక్వార్టర్స్‌లో థాయిలాండ్‌కి చెందిన బుసానన్‌చేతిలో సైనా గురువారం పోరాడి ఓడింది.
ఇప్పటికే గాయం కారణంగా ఈ టోర్నీకి పివిసింధు దూరం కాగా తప్పకుండా పతకం గెలుస్తుందని అందరూ ఆశించిన సైనా నెహ్వాల్‌కూడా ఇంటిబాట పట్టింది. 2012 లండన్ ఒలింపిక్స్‌లో కాంస్యపతకం గెలుపొందిన సైనా నెహ్వాల్ గత రెండుమూడేళ్లుగా గాయాలకారణంగా చెప్పుకోదగిన ప్రదర్శన చేయలేకపోయింది. ఇటీవల ముగిసిన కామన్వెల్త్ గేమ్స్‌కి కూడా గాయం కారణంగా సైనా నెహ్వాల్ దూరం అయింది. ఈ నేపథ్యంలతో ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో సత్తా చాటేలా కనిపించిన సైనా ఈరోజు మ్యాచ్‌లో 17:21, 21:16, 13:21 తేడాతో ఓటమి చవిచూసింది. నిజానికి మొదటి రెండుసెట్లలో బుసానన్‌కి సైనా గట్టిపోటీ ఇచ్చింది. ఇద్దరిమధ్య సుదీర్ఘ ర్యాలీలుకూడా నడిచాయి. కానీ చివరిసెట్‌లో సైనా తప్పిదాలు బుసానన్‌కి కలిసొచ్చాయి. ఇద్దరిమధ్య 64 నిమిషాలపాటు పోరుజరిగింది.

## కోబ్‌బ్రియాంట్‌కేసులో 31 మిలియన్ డాలర్ల పరిహారం



**లాస్‌ఏంజిల్స్:** అమెరికన్ బాస్కెట్ బాల్ దిగ్గజం కోబ్‌బ్రియాంట్ 2020లో హెలికాప్టర్ ప్రమా దంలో మృతిచెందిన సంగతి తెలిసిందే. లాస్‌ఏంజిల్స్ సబర్బన్‌లో పొగమంచుకారణంగా హెలికాప్టర్ కుప్ప కూలి మంటలు చెలరేగాయి. దీంతో బ్రియంట్ తోసహా ఆయన 13 ఏళ్లకూతురు జియానా దుర్మరణం చెందా రు. హెలికాప్టర్‌లో ఉన్న మరో ఎనిమిది మంది కూడా సజీవదహనం అయ్యారు. మృతదేహాలు గుర్తుపట్టలేనివిధంగా కలిపోయాయి. లాస్ ఏంజిల్స్ కౌంటీ డిప్యూటీస్‌తో అగ్నిమాపక అధికారులు అక్కడకు చేరుకుని ఫోటోలు తీసారు. ఆఫోటోలను సోషల్‌మీడియాలోషేర్‌చేయడంపై బ్రియంట్ భార్య వెనెస్సా ఎంతో మానసిక వేదనకు గురయింది. తన అనుమతిలేకుండా ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్‌చేయడంపై ఆమె దావావేసింది. బుధవారం దావాను పరిశీలించిన తొమ్మిది మందితోకూడిన ధర్మాసనం తీర్పును వెనెస్సాకు అను కూలంగా ఇచ్చింది. కోబ్‌బ్రియంట్ భార్యసహా మిగిలిన అందరికీ కలిపి లాస్‌ఏంజెల్స్ కౌంటీ 31 మిలియన్ డాలరనలపరి హారం చెల్లించాలని జ్యూరీ ఆదేశించింది. వెనెస్సా, బ్రియంట్‌కుటుంబంతోపాటు క్రిస్ చెస్టర్ ఆతనిభార్య సారా, కుమార్తెపేటన్‌కూడా ఈప్రమాదంలో మృతిచెందారు. మొత్తం పరిహారంలో వెన్సెకు 16 మిలియన్ డాలర్లు, చెస్టర్ కుటుంబానికి 15 మిలియన్ డాలర్లు చెల్లించాలని కౌంటీకి ఆదేశాలు జారీచేసారు. జ్యూరీ తీర్పు చదివిన వెంటనే వెనెస్సా బ్రియాంట్ భావోద్వేగంతో కన్నీటిపర్యంతం అయి కోర్టు ఆవరణనుంచి వెళ్లిపోయింది ఇన్‌స్టావేదికగా తన భర్త కూతురు జియానాఫోటోను షేర్‌చేస్తూ ఆల్‌ఫర్‌యు, ఐలవ్‌యు జస్టిస్ ఫర్‌కోబ్ అండ్ జిగి అని క్యాప్షన్ జతచేసింది.

## ఈక్విటీ సూచీలకు చివర్లో నష్టాలు



**ముంబై, ఆగస్టు 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం రోజంతా లాభాల్లో కొనసాగినప్పటికీ, చివరి గంటలో అమ్మకాలు జోరందుకోవడంతో నష్టాల్లోముగిసాయి. దీంతో గత రెండు రోజుల వరుస లాభాలను బ్రేక్‌పడింది. మరోవైపు రూపాయి బలహీనత, చమురు ధరలు మరోసారి 100 డాలర్ల ఎగువకు చేరడం కూడా మార్కెట్లకు ప్రతికూలంగా మారింది. నిఫ్టీ ఉదయం 17,679పాయింట్ల వద్ద ట్రేడింగ్ ప్రారంభమై, చివరికి 82.50పాయింట్లు నష్టపోయి 17,522.45పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్ కూడా 310.71 పాయింట్లు క్షీణించి 58,774.72 పాయింట్లవద్ద నిలిచింది. మారుతి సుజుకి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, డాక్టర్ రెడ్డీస్, టైటాన్ కంపెనీ, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్‌ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్, టిసిఎస్, ఎల్అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు నష్టపోయాయి. డాలరుతో పోలిస్తే మారకంలో రూపాయి విలువ రూ.79.86 వద్ద స్థిరపడింది. థెర్మాక్స్ షేర్లు ఇంట్రాడేలో 5శాతానికిపైగా లాభపడ్డాయి. ఆర్‌బిఎల్ బ్యాంకు షేర్లు గత మూడు రోజుల్లో 23శాతం పెరిగింది. రూ.మూడు కోట్ల నిధుల సమీకరణకు బోర్డు ఆమోదం తెలపడమే దీనికి కారణం. ఐడిబిఐ బ్యాంకు షేర్లు 9శాతానికి పైగా పుంజుకున్నాయి. రూ.247 కోట్ల ఆర్డర్లు వచ్చిన నేపథ్యంలో పిఎస్‌పి ప్రాజెక్ట్స్ షేర్లు ఇంట్రాడేలో 6శాతానికిపైగా లాభపడ్డాయి.

## పిఎఫ్ మనీ గోల్ మాల్..రూ.వెయ్యి కోట్ల కుంభకోణం

**ముంబై, ఆగస్టు 25:** ఇపిఎఫ్ఒ కుంభకోణం ముంబై లోని కండివాలి ప్రాంతంలో ఉన్న ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో వెలుగులోకి వచ్చింది. కండివాలి పిఎఫ్ ఆఫీస్ సీనియర్ సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ మచింద్ర బామ్నే, అప్పటి ఎయిర్‌లైన్ ఉద్యోగుల అక్రమ పిఎఫ్ క్లెయిమ్ ల పరిష్కారంపై సస్పెండ్ చేయబడినట్లు తెలుస్తోంది. దీని కారణంగా ఉద్యోగులకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. దీనిపై దర్యాప్తు చేసేందుకు ఒక ఉన్నత అధికారి నియమించబడ్డారు. బామ్నే తన స్నేహ పూర్వక ఎయిర్‌లైన్‌లోని చాలా మంది దేశీయ ఉద్యోగులను మోసం చేశాడు. అంతేకాకుండా ఈ కేసులో ఉన్న వ్యక్తులు



పలు డాక్యుమెంట్లను కూడా ధ్వంసం చేసి నకిలీ పేపర్లతో ఈ మోసానికిపాల్పడ్డారు. ఈ పెద్ద పిఎఫ్ రోపిడీ స్కామ్ 2019లోనే ప్రారంభమైనప్పటికీ, లాక్‌డౌన్ సమయంలో అది వేగవంతమైందని ఇపిఎఫ్ఒకు సంబంధించిన వర్గాలు వెల్లడించాయి. ఈ విషయం వెలుగులోకి రావడంతో ఇపిఎఫ్ఒ జెట్ ఎయిర్‌వేస్ పైలట్‌లను సంప్రదించింది. వారిని తమ భారతీయ పాన్‌కార్డ్ వివరాలను అందించాలని కోరింది. బ్యాంకు వారు పిఎఫ్ డబ్బును తిరిగి ఇవ్వడానికి చెక్కులు అడుగుతున్నారు. విదేశీ పైలెట్లు కూడా తమ డబ్బు కావాలంటూ ఎయిర్‌లైన్ కంపెనీకి మెయిల్స్ పంపుతున్నారు. నిందితులు ఉద్యోగుల పిఎఫ్ డబ్బును తస్కరించేందుకు బోగస్ ఖాతాలు తెరచి, ఆపై జెట్‌ఎయిర్‌వేస్ సహా ఇతర కంపెనీల్లో క్లెయిమ్‌లను మోసపూరితంగా సెటిల్ చేసినట్లు ఇపిఎఫ్ఒ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సభ్యుడు ప్రభాకర్ బానాసురే తెలిపారు. ఈ నిబంధనల ఉల్లంఘన, పన్ను ఎగవేత కారణంగా ఇపిఎఫ్ఒ సుమారు రూ.1000 కోట్ల నష్టపోయినట్లు ఆయన వెల్లడించారు. నిందితులకు కఠిన శిక్ష పడుతుందని, ఈ విషయం ఇప్పటికే కార్మిక శాఖ మంత్రి దృష్టికి వెళ్లినట్లు ఆయన చెప్పారు. రూ.1000 కోట్లను ఇంటి దొంగలు మాయం చేసిన వ్యవహారంలో సిబిఐ దర్యాప్తు చేయాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో జెట్ ఎయిర్‌వేస్ పిఎఫ్ ఖాతాలపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయాలని డిమాండ్ చేశానని ప్రభాకర్ బాణాసురే తెలిపారు.

## వేల కోట్ల పెట్టుబడులు కుమ్మరిస్తున్న వేదాంత



**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** మెటల్ ధరలు క్షీణిస్తున్నప్పటికీ ఈ యేడాది పెట్టుబడి వ్యయాలకు కోత పెట్టబోమంటూ వేదాంత లిమిటెడ్ స్పష్టం చేసింది. జింక్, ఆయిల్ అండ్ గ్యాస్, అల్యూమినియం వ్యాపారాల్లో భారీ ప్రణాళికల్లో ఉంది. రాబోయే రెండేళ్లలో సుమారు మూడు బిలియన్ డాలర్లు మూల ధనాన్ని వెచ్చించనున్నట్లు వేదాంత 57వ వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారులనుద్దేశించి కంపెనీ ఛైర్మన్ అనిల్ అగర్వాల్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న 18 బిలియన్ డాలర్ల ఉంచి మరో ఎనిమిదేళ్లలో 100 బిలియన్ డాలర్ల కంపెనీగా మారాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాగా భారతదేశంలో ఇంటిగ్రేటెడ్ సెమీ కండక్టర్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటుకు ప్రపంచంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీదారులలో ఒకటైన ఫాక్స్‌కాన్‌తో వేదాంత ఇప్పటికే ఒప్పందం కుదుర్చుకుంది.దీని ద్వారా రెండులక్షల ఉద్యోగాలు లభించనున్నాయి. వేదాంత రిసోర్సెస్ లిమిటెడ్ అనుబంధ సంస్థ వేదాంత లిమిటెడ్, దేశం అంతటా చమురు, గ్యాస్, జింక్, సీసం, వెండి, రాగి, ఇనుప ఖనిజం, ఉక్కు, అల్యూమినియం, పవర్ వ్యాపార 2022-23లో రెండు బిలియన్ డాలర్లు వెచ్చించనున్నట్లు వేదాంత తెలియచేసింది. దేశీయ మినరల్స్ అండ్ మెటల్స్ పరిశ్రమపై ఎన్ఎండిసి, ఫిక్కీ సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో విషయాలు వెల్లడించారు.

## ఉద్యోగులకు టిసిఎస్ 100% వేరియబుల్ పే

**ముంబై, ఆగస్టు 25:** దేశంలోని మేజర్ ఐటి కంపెనీలన్నీ వేరియబుల్ పే విషయంలో ఉద్యోగులకు షాకివ్వగా దేశీయ అతిపెద్ద సాఫ్ట్‌వేర్ సంస్థ టిసిఎస్ మాత్రం భిన్నంగా వ్యవహరిస్తోంది. మొదటి త్రైమాసికంలో తన ఉద్యోగులకు 100శాతం వేరియబుల్ వేతనాన్ని చెల్లిస్తున్నట్లు స్పష్టం చేసింది. జూన్ త్రైమాసికంలో సీనియర్ ఉద్యోగులకు వేరియబుల్ పే రోల్ అవుట్‌ను టిసిఎస్ ఒక నెల ఆలస్యం చేసిందన్న నివేదికల నేపథ్యంలో టిసిఎస్ ఈ క్లారిటీ ఇచ్చింది. పలు నివేదికల్లో తెలిపినట్లు 2022-23 ఆర్థిక సంవత్సరం మార్చి-జూన్ త్రైమాసికంలో సి3ఎ, సి3బి, సి4, ఉద్యోగులకు వేరియబుల్ పే చెల్లింపు ఆలస్యం చేయడం లేదని తెలిపింది. సాధారణ ప్రక్రియ ప్రకారం వేరియబుల్ పే ఒకటి లేదా రెండు నెలల్లో చెల్లిస్తామని, ఈ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేదని పేర్కొంది. 100శాతం చెల్లిస్తామని టిసిఎస్ ఉద్యోగులకు భారీ ఊరట నిచ్చింది. కాగా మార్జిన్‌లపై ఒత్తిడి, సప్లై చెయిన్‌సమస్యలు, టెక్నాలజీలో కొత్త పెట్టుబడుల కారణంగా ఇన్ఫోసిస్, విప్రోతో సహా ఇతర ఐటి మేజర్లు కూడా తమ ఉద్యోగుల వేరియబుల్ వేతనాన్ని తగ్గించడమో, లేదా ఆలస్యం చేసిందని వార్తలు వెలువడిన విషయం విదితమే. ముఖ్యంగా విప్రో సి-సూట్ స్థాయి ఎగ్జిక్యూటివ్‌లకు మేనేజర్‌ల వేరియబుల్ పేని కూడా నిలిపివేసినట్లు సమాచారం. ఫ్రెషర్స్ నుంచి టీమ్ లీడర్ల వరకు గ్రేడ్‌లలోని ఉద్యోగులు మొత్తం వేరియబుల్ పేలో 70శాతం మాత్రమే పొందనున్నారని తెలుస్తోంది.



## ఫేస్‌బుక్, వాట్సాప్‌లకు హైకోర్టు ఝలక్

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** తమ 2021 అప్‌డేటెడ్ ప్రైవసీ పాలసీపై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) విచారణ చేపట్టడాన్ని సవాలుచేస్తూ వాట్సాప్, ఫేస్‌బుక్ దాఖలుచేసిన పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్లకు విచారణార్హత లేదని తేల్చి చెప్పింది. విచారణను కొనసాగించాలంటూ గతంలో ఏకసభ్య ధర్మాసనం వెలువరించిన తీర్పుతో డివిజన్ బెంచ్ ఏకీభవించిది. దీంతో సిసిఐ వాట్సాప్ కొత్త ప్రైవసీ పాలసీపై విచారణ కొనసాగించేందుకు మార్గం సుగమమైంది. 2021 జనవరిలో వాట్సాప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం, యూజర్లు వాట్సాప్ బిజినెస్ అకౌంట్లతో జరిపే సంభాషణకు సంబంధించిన సమాచారాన్ని ఫేస్‌బుక్‌తో పంచుకొనేందుకు అనుమతి లభిస్తుంది. కొత్త పాలసీకి అంగీకరించని వారి ఖాతాలను రద్దు చేస్తామని తొలుత హెచ్చరించింది. కానీ దీనిపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తమైంది. ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని అభ్యంతరాలు వచ్చాయి. దీంతో దీనిపై కేంద్ర ప్రభుత్వం కూడా జోక్యం చేసుకొంది. వెంటనే పాలసీ అమలును నిలిపివేయాలని కోరింది. ఐటి చట్టంలోని నిబంధనలకు ఈ కొత్త పాలసీ పూర్తి విరుద్ధంగా ఉందని తేల్చి చెప్పింది. చివరకు ఈ విషయంలో వెనక్కి తగ్గిన వాట్సాప్ పాలసీని నిలిపివేస్తున్నట్లు తెలిపింది.




## వాణిజ్యం

### ఎయిర్‌టెల్‌లో మిట్టల్ వాటా పెంపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** భారతీ ఎయిర్‌టెల్‌లో ఛైర్మన్ సునీల్ మిట్టల్ తన వాటాను మరింత పెంచుకోబోతున్నారు. ఈ మేరకు సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న టెలికం కంపెనీ సింగ్‌టెల్‌కు ఎయిర్‌టెల్‌లో ఉన్న వాటా నుంచి 3.3 శాతం వాటాలను కొనుగోలు చేయనున్నారు. ఇది పూర్తిగా షేర్ల కొనుగోలు ఒప్పందం. దీని విలువ దాదాపు రూ.12,895 కోట్లు. ప్రమోటర్ సంస్థ భారతీ టెలికం పేరు మీదుగా ఈ ఒప్పందాన్ని పూర్తిగా చేయనున్నారు. 90 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తికానున్నట్లు సమాచారం. దీంతో కంపెనీలో మిట్టల్ కుటుంబ వాటా 24.13 శాతానికి చేరనుంది. సింగ్‌టెల్, భారతీ గ్రూప్ గత రెండు దశాబ్దాలుగా వ్యాపార భాగస్వాములుగా కొనసాగుతున్నాయి. అయితే సింగ్‌టెల్ తమ వ్యాపార విస్తరణ, 5జి అమలు కోసం మూల ధన పెట్టుబడి అవసరాల నిమిత్తం కొన్ని సంస్థల నుంచి పెట్టుబడులను ఉపసంహారించుకుంటోంది. ఈ క్రమంలోనే తాజాగా ఎయిర్‌టెల్‌లో వాటాలను విక్రయిస్తోంది. భారతీఎయిర్‌టెల్ ప్రమోటర్ కంపెనీ అయిన భారతీ టెలికంలో మిట్టల్ కుటుంబానికి నేరుగా 6.04శాతం, సింగ్‌టెల్‌కు 13.8శాతం వాటాలున్నాయి. తాజా ఒప్పందం తర్వాత ఎయిర్‌టెల్‌లో సింగ్‌టెల్ వాటా 29.7శాతానికి చేరుతుందని కంపెనీ పేర్కొంది. దీంట్లో 19.2 శాతం పరోక్షంగా భారతీ టెలికం ద్వారా, 10.5శాతం నేరుగా ఎయిర్‌టెల్‌లో వాటాలుంటాయని ఓ ప్రకటనలో పేర్కొంది. ఎయిర్‌టెల్ ప్రస్తుత మార్కెట్ టర్నోవర్ రూ.4.15 లక్షల కోట్లుగా ఉంది.




### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 97 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 119 |
| విత్ స్కిన్ | (with skin) | 173 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 196 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 3rd Mile Stone Renigunta Road, Tirupati-517506 Ph No :2238770, Fax:08772238790, RNI NO.64860/96, Editor: *Damerla Sai Baba, * Responsible for Selection of News under the PRB Act, Regd.:No.H/H.T.P/57, Postal Licence/TRP104/2006/2008 Surcharge:Delhi:40


# 'సోపాన సంగీతం'లో ఆరితేరిందామె..



తమదైన నైపుణ్యంలో, తపనతో పురుషాధిపత్యం ఉన్న రంగాల్లోనూ రాణిస్తున్నారు ఎంతోమంది మహిళలు. ఈ క్రమంలో అరుదైన గుర్తింపు సంపాదించుకుంటున్నారు. ఇందుకు తాజా ఉదాహరణే.. కేరళలోని ఇరింజలకుడకు చెందిన **ఆశా సురేశ్.** కేరళలకు మాత్రమే సొంతమైన ప్రత్యేక సంగీత కళ, పురాతన సంప్రదాయ 'సోపాన సంగీతం'లో ఆరితేరిందామె. అదీ.. అక్కడ పురుషులు మాత్రమే ఎక్కువగా ఎంచుకునే ఈ కళలో తన నైపుణ్యాలను నిరూపించుకుంటోంది. ఈ క్రమంలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వేదికగా ప్రదర్శనలిస్తూ.. అటు ఆ భగవంతుడిని, ఇటు సంగీత ప్రియుల్ని మెప్పిస్తోంది. మరి, ఇంతకీ ఏంటీ సోపాన సంగీతం? ఆశ ఇటువైపుగా ఎందుకు అడుగులు వేసిందో? తెలుసుకుందాం..

**సోపాన సంగీతం..** కేరళకు మాత్రమే సొంతమైన ప్రత్యేక సంగీత కళల్లో ఇది ఒకటి. అక్కడి దేవాలయాల్లో ఎన్నో ఏళ్లుగా ప్రాచుర్యంలో ఉన్న ఈ కళలో భాగంగా.. ఇడక్క అనే డోలు లాంటి సంగీత వాయిద్య పరికరం ఉంటుంది. దీనిని పవిత్రమైన దేవ వాయిద్య పరికరంగా పరిగణిస్తారు. దీనికి ఒక వైపు మాత్రమే స్టిక్ సాయంతో విభిన్న రాగాలు పలికిస్తూ.. పాటలు పాడాల్సి ఉంటుంది. అది కూడా దేవాలయంలో పూజ జరుగుతున్నప్పుడు ఆలయ మెట్ల వద్ద నిల్చొని విన సొంపైన సంగీతంతో పాటలు, జయదేవుని అష్టపదులు మొదలైనవి ఆలపిస్తారు. నిజానికి కేరళలో ఎక్కడ చూసినా ఈ వృత్తిలో పురుషులే కనిపిస్తుంటారు. తన తపనతో ఇలాంటి అరుదైన వృత్తిలోకి ప్రవేశించి వార్తల్లో నిలిచింది ఆశ.

**ఇడక్క అందానికి ఆకర్షితురాలై....** మనకు ఒక వస్తువు నచ్చిందంటే దాన్ని మన సొంతం చేసుకునేదాకా నిద్రపోం.. తాను కూడా ఇడక్క డోలు సౌందర్యానికి ముగ్ధురాలినయ్యే ఈ కళపై ప్రేమ పెంచుకున్నానం టోంది ఆశ. 'చిన్నప్పుడు అమ్మానాన్నలతో కలిసి తరచూ గుడికెళ్లేదాన్ని. అక్కడే సోపాన సంగీతం నాకు పరిచయ మైంది. పూజల సమయంలో కొందరు కళాకారులు ఇడక్క అనే వాయిద్య పరికరంతో పాటలు పాడుతుంటారు. డోలు లాంటి ఈ పరికరం నన్ను విపరీతంగా ఆకర్షించింది. ముఖ్యంగా దానికి కింద వైపు వేలాడదీసే 64 రకాల రంగురంగుల క్లాత్ బాల్స్ అందానికి నేను ముగ్ధురాలి నయ్యా. 64 కళలకు చిహ్నాలుగా వీటిని చెబుతుంటారు. ఈ మక్కువే చిన్న వయసులో క్రమంగా సోపాన సంగీతంపై ఇష్టం పెరిగేలా చేసింది. నా తపనను గుర్తించిన అమ్మానాన్న.. ఇది పురుషాధిక్య రంగమే అయినా ఇందులో నన్ను ప్రోత్సహించారు. అలా ఏడేళ్ల వయసులోనే సోపాన సంగీతంలో ఓనమాలు దిద్దాను.. అంటోంది ఆశ.



**లాక్‌డౌన్‌లో పేరొచ్చింది...** కృషి, పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనైనా సునాయాసంగా నేర్చుకోవచ్చన్నట్లు.. ఓ సోపాన సంగీత కళాకారుడి వద్ద ఈ కళలో ఆరితేరింది ఆశ. ఆపై అక్కడి గుళ్లలో ఈ కళను ప్రదర్శిస్తూ తనను తాను నిరూపించుకుంది. అయితే అప్పటివరకు వేర్వేరు గుళ్లలో పాటలు పాడినప్పటికీ లాక్‌డౌన్ సమయంలోనే ఎక్కువ గుర్తింపొచ్చిందని చెబుతోంది కేరళ కుట్టి. సోపాన సంగీతంలో భాగంగా లయబద్ధంగా ఇడక్క వాయిస్తూ, దానికి వినసొంపైన రాగాన్ని జత చేయాల్సి ఉంటుంది. ఇది కాస్త కష్టమైన ప్రక్రియే అయినా.. ఇష్టంతో నేర్చుకున్నా. అందుకే అలవోకగా పాటలు ఆలపించగలను. అయితే గత కొన్నేళ్లుగా ఈ ప్రదర్శనలిస్తున్నప్పటికీ.. లాక్‌డౌన్ సమయంలోనే నాకు ఎక్కువగా గుర్తింపొచ్చిందని చెప్పా. ఎందుకంటే ఈ సమయంలో ఆన్‌లైన్‌లోనే సుమారు 200లకు పైగా ప్రదర్శనలిచ్చా. దీంతో చాలా దేవాలయాల నుంచి ఆహ్వానాలు కూడా అందుకన్నా. పురుషాధిపత్యం ఉన్న రంగమే అయినా. ఇందులో రాణిస్తున్నందుకు చాలామంది నన్ను ప్రోత్సహించారు. బాగా పాడుతున్నావంటూ వెన్ను తట్టారు. ఇది నాలో ఆత్మవిశ్వాసం నింపింది. అందుకే అదే సమయంలో సొంతంగా యూట్యూబ్ ఛానల్ కూడా ప్రారంభించా. ఈ వేదికగానూ సోపాన సంగీతం వీడియోలు రూపొందిస్తున్నా. దీనికి మంచి స్పందన వస్తోంది. ప్రస్తుతం స్థానికంగా ఉన్న క్రైస్ట్ కాలేజీలో లైబ్రరీ సైన్స్‌లో మాస్టర్స్ చేస్తోన్న ఆమె.. తన కళా నైపుణ్యాలతో రాష్ట్ర వ్యాప్తంగానే కాదు. దేశవ్యాప్తంగానూ పాపులారిటీ సంపాదించింది. ఆమె సంగీత నైపుణ్యాల్ని గుర్తించిన క్యాలికట్ యూనివర్సిటీ.. 'యూత్ ఫెస్టివల్'లో భాగంగా 'కళాతిలకం' టైటిల్‌ని అందించి ఆశను గౌరవించింది. ❑

# మొటిమలపై చేతులు పెట్టొద్దు..




ముఖం మీద మొటిమ కనిపించగానే సైజు తగ్గాలని ఒత్తేయడం, గిల్లడం లాంటివి చేస్తున్నారా? తగ్గకపోగా మచ్చలు. మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉంది. అదుపు చేయాలంటే.. వీటిని పాటించేయండి.

- మొటిమను పదేపదే తాకొద్దు. చేతుల మురికి అక్కడ చేరడంతోపాటు బ్యాక్టీరియా వేరే ప్రాంతానికి వ్యాపించే ఆస్కారం ఎక్కువ. తాకాల్సి వస్తే చేతులు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి.
- స్కిన్‌కేర్ రొటీన్‌లను తప్పక పాటించాలి. దానిలో క్లెన్సింగ్, మాయిశ్చరైజింగ్, సన్‌స్క్రీన్ లను చోటివ్వాలి. సాల్సిలిక్ యాసిడ్, బెంజాల్ పెరాక్సైడ్, రెటినాయిడ్స్, ట్రెటినాయిడ్, నియాసినమైడ్ వంటివి ఉండేలా చూసుకుంటే మంచిది. జిడ్డు ఎక్కువై మొటిమలు మరింత పెరుగుతాయని చాలామంది మాయిశ్చరైజర్ రాయడానికి ఇష్టపడరు. కానీ దీనివల్ల ముఖం పొడిబారి యాక్నే వచ్చిన ప్రదేశంలో గుంటలు మచ్చలకు దారి తీస్తుంది. జిడ్డు భయం ఉంటే నీటి ఆధారితమైనవి అయినా వాడాలి.
- నిద్ర సరిగా లేకపోవడం కూడా మొటిమలకు కారణమవుతుంది. కనీసం 7 గంటల నిద్ర ఉండేలా చూసుకోవాలి. వ్యాయామాన్నీ దినచర్యలో భాగం చేసుకోవాలి. చెమట బ్యాక్టీరియా చేరడానికి కారణమవుతుంది అనుకుంటాం. కానీ.. శరీరంలో రక్త ప్రసరణ బాగా జరిగేలా చేస్తుంది. చర్మంలో రసాయనాల సమతౌల్యానికీ సాయపడుతుంది. యోగా చేసినా ప్రయోజనకరమే.
- మొటిమలు మొదలవ్వగానే నివారణ చర్యలు మొదలు పెట్టాలి. మెడికల్/ ఇంటి చిట్కాలు ఏవైనా వాడటం మేలు. అయితే నిపుణుల సలహా తీసుకోవడం ప్రధానం.

**చెలి చిట్కా**

మెంతికూరతో వంటలు చేసేటప్పుడు చేదు తెలియకుండా ఉండాలంటే కాసేపు వేడినీటిలో ఉంచి దానికి కొద్దిగా ఉప్పు, పసుపు కలిపితే సరి.



# వారం రోజుల ఆహారం

వారంలో ఏడురోజులపాటు వరుసగా మనం తీసుకునే ఆహారంలో పోషక విలువలు పూర్తిగా ఉండాలంటున్నారు వైద్య నిపుణులు. సోమవారం నుంచి ఆదివారం వరకు మన ప్లేట్‌లో ఏం ఉండాలన్నది చెబుతున్నారు. అవేంటో చూద్దాం.



**సోమవారం :** అల్పాహారంలో చక్కెర తక్కువ గా, ప్రొటీన్లు ఎక్కువగా ఉండాలి. మంచి కొవ్వు, పీచు వంటివి ఉంటే ఆ వారమంతా ఆరోగ్యంగా ఉండటానికి ప్రాథమికంగా శరీరం సిద్ధమవుతుంది. నరాల వ్యవస్థ సక్రమంగా ఉండటమే కాకుండా, కొలెస్ట్రాల్ పెరగకుండా కాపాడుతుంది. రక్తంలో చక్కెరస్థాయులు పెరగకుండా ఉంటాయి. ఇందుకోసం ఓట్స్, కొబ్బరి పాలు, గుమ్మడి విత్తనాలు, జీడిపప్పులు, బాదం, ఎండుద్రాక్ష తప్పనిసరి, వీటిలో ఒత్తిడిని తగ్గించే పోషకాలు మెండుగా ఉంటాయి. వీటన్నింటితోపాటు అరగంటసేపు వ్యాయామం చేస్తేచాలు. వారాన్ని ఉత్సాహంగా ప్రారంభించొచ్చు.



**మంగళవారం..** హార్మోన్స్‌ను సమతుల్యం చేసే ఆహా రాన్ని తీసు కోవాలి. అవకాడో, టొమాటోలు, చిలక దదుంప, చేప కిడ్నీ బీన్స్, ఉల్లిపాయను చేర్చుకోవాలి. అలాగే వంటకు ఆలివ్‌నూనెను విని యోగిస్తే మంచిది. నిమ్మరసం, మిరియాలపొడి, తేనె వంటివి ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి.



**బుధవారం :** వారంలో మధ్యన వచ్చే ఈ రోజును జీర్ణవ్యవస్థను పరిరక్షించుకోవడా నికి ప్రయత్నించాలి. క్యారెట్ వేసిన సూప్‌తో జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుంది. ఇందులోని పీచు శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతుంది. భోజనంలో క్యాలీఫ్లవర్, వెల్లుల్లి, నెయ్యి, ఉడికించిన తాజా కూరగాయలు తీసుకుంటే చాలు.



**గురువారం :** హృద్రోగాలకు దూరంగా ఉండాలంటే దానికి తగ్గట్లుగా ఆహారంలో తగు జాగ్రత్తలు తీసు కోవాలి. ఈ రోజున ఆకు కూరలు, పుట్ట గొడుగు లు, ఉడికించిన బీన్స్, చిలగడదుంప తోపాటు ఉల్లి, అల్లం, పచ్చి మిర్చి, క్యాబేజీ, బెల్‌పెపర్స్ భోజనంలో ఉండాల్సిందే, ఇవన్నీ గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. అధిక కొవ్వు పెరగకుండా రక్తప్రసరణ సవ్యంగా జరిగేలా చూస్తాయి.



**శుక్రవారం :** జీవక్రియలను సమ తుల్యం చేసు కోవ డానికి ఈ రోజును కేటా యించుకోవాలి. అలాగే శరీరాన్ని శక్తివంతంగా మార్చు కోవాలి. ఉదయం అల్పాహారంలో గుడ్లు, మిరి యాల పొడితోపాటు తాజా కొత్తిమీర, సన్నగా తరిగిన టొమాటో, వెల్లుల్లితోపాటు చిరుధాన్యాలతో చేసిన బ్రెడ్‌ను తీసుకోవాలి. టొమాటోలోని విటమిన్ సి, లైకోపిన్ తక్షణశక్తిని అందిస్తాయి. వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి.

**శనివారం :** వారాంతం రోజు. ఈ సమయంలో మానసిక ప్రశాంతతను పెంచుకోవాలి. ఒమేగా-3 ఫ్యాటీయాసిడ్స్ పుష్కలంగా ఉండే ఆయిలీ ఫిష్ చాలా మంచిది. ఆకుకూరల సలాడ్ మరవ కూడదు. అలాగే పెరుగులోని పోషకాలు వ్యాధి నిరోధక శక్తిని పెంచడం తోపాటు మెదడును ఆరోగ్యంగా ఉంచుతాయి.



**ఆదివారం :** ఈ రోజును డిటాక్సిఫికేషన్ కోసం కేటాయించాలి. పీచు ఎక్కువగా ఉండే బీన్స్, క్యారెట్ వంటివి తీసుకోవాలి. అలాగే కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచేలా భోజనాన్ని ఎంచుకోవాలి. ద్రాక్షపండ్లు కాలేయాన్ని శుద్ధి చేస్తాయి. ఉదయం పచ్చి క్యారెట్ జ్యూస్, మధ్యాహ్నం తాజా యాపిల్ రసాన్ని తాగితే మంచిది. ❑

# డ్రెస్‌లకు మ్యాచింగ్ బ్యాగు

వస్త్రాలకు మ్యాచింగ్ నగలు, చెప్పులు ధరించడం మనకు మామూలే. పర్సులు హ్యాండ్ బ్యాగుల విషయానికొస్తే రంగుల ఎంపికొక్కటే మన చేతిలో ఉండేది. అలా కాకుండా దుస్తులకు తగ్గట్టుగా కచ్చితంగా కుదిరేలా పోట్లీలను తయారుచేస్తున్నారు. వాటిని తెచ్చేసుకోండి. పక్కా మ్యాచింగ్ మీ సొంతం ఇప్పుడిదో ట్రెండ్ కూడా !













# అష్ట మహిషులు



శ్రీకృష్ణునికి అష్ట మహిషులు భార్యలు. అష్ట అంటే ఎనిమిది మంది. వీరి ఎనిమిది మంది గురించి పురాణాలలో ప్రస్తావన ఉంది. కృష్ణునికి అష్టమహిషులే కాక వారితో కలిపి పదహార వేల నూట ఎనిమిది (16108) మంది భార్యలు కలరు. వీరందరితోనూ శ్రీకృష్ణుడు సమానమైన భాగమును పంచుకున్నాడు. తన దైనందిన జీవితంలో ఎవరికీ, ఎప్పుడూ ఏ కష్టం రాకుండా లాలించి, పాలించిన శ్రీకృష్ణుడు ఒక్కడే. ప్రధానమైన విషయాలు అష్టమహిషులతో చర్చించినా అందరిని సమానంగా చూశాడు. అష్టమహిషులు ఎవరనగా 1.రుక్మిణి, 2. సత్యభామ, 3. జాంబవతి, 4 నాగ్నజితి, 5. కాళింది, 6. లక్ష్మణ, 7. మిత్రవింద, 8. భద్ర. వీరందరికి సంతానం కలిగినా, మిగిలిన పదహారు వేల నూరు మందికి కూడా ఒక్కొక్కరికి పదిమంది పుత్రులు కలరు. శ్రీకృష్ణుడు ఆత్మ సంతృప్తుడు. ఆయన ఎవరికి లోబడి ఉండలేదు. ఆదర్శ ప్రాయుడైన భర్తగా ప్రవర్తిస్తూ అందరిని అలరించుచుండెను. శ్రీకృష్ణుని ప్రతి ఒక్కరూ తమకే విధేయుడని తలంచుచుండిరి. కానీ శ్రీకృష్ణునికి ఎవరి పట్ల ఆకర్షణ లేదు. అందరితోనూ సమయోచితముగా లౌక్యంగా మసలుకొనే వారు. ఏకకాలంలో అందరి హృదయాలలోను తిష్టవేసి ఆదరాభి మానా లు పొందారు. శ్రీకృష్ణుని భార్యలకు దాసీలున్ననూ, శ్రీకృష్ణుడు వారి గృహ ములకు వెళ్ళినప్పుడు వారి భార్యలే కృష్ణునికి ఘనస్వాగతమిచ్చి ఆదరించి, ప్రేమించేవారు. అందరి స్వాగతసత్కార ములను ప్రీతితో అందుకుని పదహారు వేల నూట ఎనిమిది మందిని సంతుష్టులను చేసింది. శ్రీకృష్ణ పరమాత్ముడే ఆయన అష్టమ హిషులకే భర్త అనడం సరికాదు. ❑



**ఆధ్యాత్మికం**

# జామాకుతో ఆ సమస్యలు దూరం

జామకాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్న విషయం తెలిసిందే. ప్రత్యేకించి మధుమేహం ఉన్నవారికి ఇవి ఎంతో మంచివి. అయితే జామకాయలే కాదు. జామాకుల వల్ల కూడా ఎన్నో రకాల ప్రయాజనాలు ఉన్నాయి. వీటితో కొన్ని రకాల చర్మ సమస్యలకు చెక్ పెట్టచ్చు. మరి, అవేంటో తెలుసుకుందాం..



**మొటిమల నివారణకు ...** ఈ రోజుల్లో చాలామంది అమ్మాయిలు మెటిమల సమస్యతో బాధపడుతున్నారు. అలాంటి వారికి జామాకు చక్కటి పరిష్కారం చూపుతుంది. జామాకులో యాంటీసెప్టిక్ గుణాలు అధికంగా ఉంటాయి. అవి మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాని నశింపజేస్తాయి. దీనికోసం జామాకులతో చేసిన పేస్ట్‌ని మొటిమల దగ్గర అప్లై చేసుకోవాలి. ఇలా ప్రతిరోజూ క్రమం తప్పకుండా చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది.

**బ్లాక్‌హెడ్స్ పోవాలంటే..** అమ్మాయిలను ఎక్కువగా ఇబ్బంది పెట్టే మరో సమస్య బ్లాక్‌హెడ్స్. ముఖంపై అక్కడక్కడ ఉండే నల్లమచ్చలనే బ్లాక్‌హెడ్స్ అంటారు. వీటికి జామాకు కలబందతో చెక్ పెట్టవచ్చు. దీని కోసం ఒక టేబుల్ స్పూన్ జామాకు పేస్ట్‌ని తీసుకోవాలి. దానికి అంతే మొత్తంలో కలబంద గుజ్జు, చిటికెడు పసుపుని కలపాలి. ఇలా కలపగా వచ్చిన మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసు కోవాలి. అలా 20 నిమిషాల పాటు ఉంచిన తర్వాత చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోవలి. వారానికి మూడుసార్లు ఇలా చేస్తే మంచి ఫలితం కనిపి స్తుంది. ఆ సమస్యనూ తగ్గిస్తుంది.

**దురద సమస్యతో..** చలికాలంలో చాలామంది దురద సమస్యతో ఇబ్బంది పడుతుంటారు. ఇలాంటి వారికి కూడా జామాకు మంచి పరిష్కార మార్గం చూపుతుంది. దీనికోసం గుప్పెడు జామాకులకు కప్పు నీళ్లను జత చేసి 10 నిమిషాలపాటు వేడి చేయాలి. అందులోని ఆకులను తీసేసి ఆ నీళ్లను ఒక స్ప్రే బాటిల్‌లో నింపు కోవాలి. ఈ మిశ్రమాన్ని దురదగా అనిపిం చిన ప్రాంతంలో అప్లై చేసుకుంటే సరి. ❑

# ఎత్తుచూసి కొనండి

ఇష్టపడి కొనుకున్న పాద రక్షలు వేసుకున్నప్పుడు మాత్రం పాదాల నొప్పులను భరించలేకపోతోంది. ఈ సమస్యను అధిమించా లంటే కొన్ని చిట్కాలు పాటిస్తే చాలు. మనసుకు నచ్చిన చెప్పులను ధరించి అందంగా అడుగులేయొచ్చు. అవేంటంటే..

- ఎత్తు చెప్పుల్ని కొనే ముందు ఓ సారి వేసుకుని అటూ ఇటూ నడిచి చూడండి. సౌకర్యంగా ఉన్నాయనిపిస్తేనే తీసుకోండి. అలాగే ఫుట్‌వేర్‌ని ఎప్పుడూ సాయంత్రం వేళల్లో కొనడం వల్ల పాదానికి సరిగ్గా సరిపోతాయంటారు ఫ్యాషన్ నిపుణులు.
- పాదం, పరిమాణం ఆకారానికి తగ్గట్లుగా చెప్పుల ఎంపిక ఉండాలి. కొందరి పాదాలు చిన్నగా, మరికొందరివి పెద్దగా ఉంటాయి. అలానే కాలివేళ్లలోనూ తేడాలు కనిపిస్తాయి. సైజు ఒక్కటే అయినా.. కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పదే. పొడవైన పాదం, వేళ్లూ ఉన్నవారు ముందువైపు మొసి ఉన్నట్లుగా అనిపించే బూట్లను ఎంపిక చేయకూడదు. ఇవి ఇరుగ్గా అనిపిస్తాయి. పాదం చిన్న ఉండే వారికి క్లోజ్డ్ బూట్లు నప్పుతాయి అందుకే కొనేటప్పుడే ఇవన్నీ గమనించుకోవాలి.
- ఎత్తు చెప్పులంటే ఆసక్తి ఉన్నవారు పాయింటెడ్, పెన్సిల్ హీల్స్ కన్నా, ప్లాట్‌ఫార్మ్ వంటి వాటిని ఎంచు కుంటే మంచిది. నడిచేటప్పుడు సౌకర్యంగా ఉంటుంది. ఇక, బయట కెళ్లేటప్పుడు ముందుగా పాదాలను మాయిశ్చరైజర్‌తో మర్దన చేసుకోవాలి. ఇలా చేస్తే ఎత్తు మడమలుండే చెప్పులు వేసుకున్నప్పుడు ఆ ఒత్తడితో వచ్చే అరికాళ్ల మంటలు తగ్గుతాయి. కొత్త చెప్పుల కారణంగా వచ్చే బొబ్బలు రావు.
- ఎత్తు మడమ లుండే బూట్లు తీసుకోవాలంటే వాటిలోపలి వైపు మెత్తని కుషన్‌లాంటి అమరిక ఉండేలా ఎంపిక చేసుకోవాలి. అలా కాకుండా షూ లోపలి సోల్ పలుచగా ఉంటే నడిచేటప్పుడు పాదంపై ఒత్తిడి పడే ప్రమాదం ఉంది. ఇది తీవ్రమైన పాదాలనొప్పి దారి తీస్తుంది. అలాగే చెప్పులకు అటాచ్‌గా వెనుకవైపు ఉండే స్ట్రాప్ పాదానికి సౌకర్యంగా అనిపించేలా ఉంటే చాలు. చకచకా ముందుకి అడుగులేసేయొచ్చు. ❑





## బాక్సింగ్ రింగ్‌లోనే కుప్పకూలిన యువ కిక్‌బాక్సర్

**చెన్నై:** జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌పోటీల్లో భాగంగా ఆదివారం చెన్నైలోని సదరన్‌సిటీ వేదికగా జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో 24 ఏళ్ల భారతయువ కిక్ బాక్సర్ యోరాటేడ్ కన్నుమూసాడు. కేశవ్ ముడేల్‌తో ఫైనల్ మ్యాచ్‌లో ఉండగానే బౌట్‌లో భాగంగా ప్రత్యర్థి ముడేల్ ఇచ్చిన పంచ్ యోరా తలకు బలంగా తాకింది. దీనితో స్పృహ తప్పిన యోరా రింగ్‌లోనే కుప్పకూలాడు. వెంటనే చెన్నైలోని రాజీవ్‌గాంధీ ఆసుపత్రికి తరలించారు. కానీ దురదృష్టవశాత్తూ రెండు రోజులపాటు మృత్యువుతో పోరాడిన యోరా గురువారం కన్ను మూసినట్లు ఆసుపత్రి డైరెక్టర్ వెల్లడించారు.

## సెమీస్‌కు చేరిన సాత్విక్, చిరాగ్ శెట్టిజోడీ

**టోక్యో:** జపాన్ రాజధాని టోక్యోలో జరుగుతున్న ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో స్టార్ జోడీ చిరాగ్‌శెట్టి, సాత్విక్ సాయిరాజ్‌రంకిరెడ్డిలు కొత్త చరిత్రను సృష్టించారు. పురుషుల డబుల్స్ విభాగంలోప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం ఖరారుచేసుకుని ఈ ఘనత సాధించిన తొలి భారత షట్లర్ జంటగా నిలిచింది. శుక్రవారం మ్యాచ్‌లో జపాన్ బ్యాడ్మింటన్‌జోడితో తలపడి ఈరికార్డుసాధించింది.
బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా చిరాగ్‌శెట్టి, సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి జోడీ రెండోసీడ్ టకురో హోకి, యుగో కొబయాషితో క్వార్టర్‌ఫైనల్‌లో తల పడింది.తొలి గేమ్‌లో తీవ్ర ప్రతిఘటన ఎదురైనా భారత జోడీ 24:22తో పైచేయి సాధించింది. రెండో గేమ్‌లో మాత్రం జపాన్ షట్లర్ల ద్వయం చిరాగ్ సాత్విక్‌లకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా 21: 15తో ఓడించింది. తిరిగి పుంజుకున్న భారత జంట 21:14తో టకురో హోకి యుగో కొబయాషి లను అధిగమించి విజయంసాధించింది.

# ఆ ముగ్గురుపేసర్లు భారత్ జట్టును వణికిస్తారు

## పాక్ కోచ్ ముస్తాక్



**దుబాయ్:** పాక్‌జట్టులో షాహీన్ ఆఫ్రిదీ లేకున్నా ముగ్గురు పేసర్లు భారత్ జట్టును ఓడిస్తారని హెడ్‌కోచ్‌సక్లైన్ మేుస్తాక్ అన్నాడు. గాయంతో షాహీన్ ఆఫ్రిది దూరం అయిన సంగతి తెలిసిందే. ఆతని స్థానంలో జట్టులోకి మహ్మద్ హస్నైన్, నసీమ్‌షా, హారిస్ రవూఫ్‌లు పాక్ పేస్ విభాగం పర్యవేక్షిస్తారు. ఆసియా కప్‌లోగట్టిపోటీ ఇస్తారని ఈ ముగ్గురు భారత్ జట్టును ఓడించే సత్తా ఉన్నవారన్నారు. గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో షాహీన్ ఆఫ్రిది భారత టాపార్డర్ బ్యాటర్లు కోహ్లీ, రాహుల్; రోహిత్‌శర్మలను ఔట్‌చేయడంతో భారత్ భారీ స్కోరుచేయలేక చతికిలపడింది. ఈమ్యాచ్‌లో పాకిస్థాన్ 10 వికెట్లతేడాతో విజయం సాధించింది. కొన్నేళ్లుగా పాక్ జట్టు ప్రణాళికలు, డిమాండ్లను ప్రస్తుతం జట్టులో ఉన్న ముగ్గురుపేసర్లు అమలుచేస్తున్నారని మా కెప్టెన్ బాబార్ ఆజామ్‌కు ప్రధాన కోచ్‌గా నాకు మొత్తం సహాయక సిబ్బందికి ఈముగ్గురి పేస్ సామర్థ్యంపై నమ్మకం ఉందని షాహీన్ ఉంటే పేస్ ఎటాక్‌కు లీడర్‌గా ఉండేవాడని, అయితే ఈముగ్గురూ ఒక నిర్దిష్టరోజు లేదా ఓ కండిషన్‌లో ఆటను మార్చే బౌలింగ్‌చేయగలరని ముస్తాక్ అన్నాడు. శ్రీలంక సిరీస్‌లో మొదటిటెస్టులో గాయపడినప్పటినుంచి షాహీన్ ఆఫ్రిది ఆటకు దూరం అయ్యాడు. ఆసియాకప్ 2022 కోసం ది హండ్రెడ్ టోర్నీలో పాల్గొంటున్న 22 ఏళ్ల మహ్మద్ హాస్నైన్‌ను ఆఫ్రదిస్థానంలో పిసిబి ఎంపికచేసింది. షాహీన్ స్థానంలో హ్యారిస్ రవూఫ్ పేస్ విభాగం నడిపిస్తున్నాడు.

## ఆసియాకప్‌లో ధోనీని గుర్తుచేసుకున్న కోహ్లీ



**దుబాయ్:** క్రికెట్ టోర్నీల్లో విరాట్‌కోహ్లీ, ఎంఎస్‌ధోనీలమధ్య ఎంతో సాన్నిహిత్యం ఉందన్న సంగతి అందరికీ తెలిసిందే. కెప్టెన్‌గా ధోనీ, వైస్‌గా కోహ్లీ ఉన్న టైమ్‌లో కోహ్లీ టాపార్డర్‌లో చెలరేగితే ధోనీ చివరిలో ఫినిషింగ్ టచ్ ఇచ్చేవాడు. వీరిద్దరూ అనేకమ్యాచ్‌ల్లో విలువైన భాగస్వామ్యాలు తెచ్చారు. ఆసియా కప్ 2022లో భారత్ వర్సస్ పాకిస్థాన్ మ్యాచ్‌కు ముందుశుక్రవారం కోహ్లీ ధోనీకి తన తీపిగుర్తులు మళ్లీ తెరపైకి తెచ్చాడు. తన ట్విట్టర్ హ్యాండిల్ వేదికగా ధోనీతోకలిసి ఉన్న చిత్రాన్ని కోహ్లీ పోస్ట్‌చేసాడు. ఇది నెటిజన్లు విశేషంగా ఆకట్టుకుంది. ఈటైమ్‌లో ధోనీని కోహ్లీ ఎందుకు గుర్తుచేసు కున్నాడని ఆరాతీస్తే ధోనీ హయాంలోనే మంచి క్రికెట్‌కెరీర్‌తో కొనసాగాడు. ధోనీనిఉంచి అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీ అందుకున్నాడు. ధోనికి డిప్యూటీగా బాధ్యతలు చేపట్టాడు. ఇకపోతే ఆసియా కప్‌లో భారత వర్సెస్ పాక్‌మ్యాచ్‌కోహ్లీకి 100వ ఇంటర్నేషనల్ టి20 మ్యాచ్. ఇంతసుదీర్ఘకాలంగా టి20 క్రికెట్‌లో రాణిస్తున్నానంటే అందుకు ధోనీ కీలకమని కోహ్లీ గుర్తుచేసుకున్నాడు. చాలా సందర్భాల్లో దోనీ కోహ్లీకి మంచి సపోర్టు ఇచ్చాడు. భారత వైస్‌కెప్టెన్‌గా కోహ్లీ ధోనీ కెప్టెన్సీలో మంచి ఆటతీరు చూపించాడు. ధోనీ కెప్టెన్సీలో నమ్మదగ్గ వైస్‌కెప్టెన్‌గా కొనసాగడం నాకెరీర్‌లో అత్యంత ఆనందం కలిగించిందని, ఉత్తేజకరమైన కాలమని, మా ఇద్దిరిభాగస్వామ్యాలు ఎంతోప్రత్యేకంగా నాకు గుర్తుంటూనే ఉంటాయని కోహ్లీ చెప్పాడు.



## కిక్‌స్కూటర్‌పై రోహిత్‌శర్మ చక్కర్లు

**దుబాయి:** పాకిస్థాన్‌లో ఆసియాకప్ మ్యాచ్‌ముంగిట భారత్ కెప్టెన్ రోహిత్‌శర్మ ఒత్తిడిని తగ్గించుకునే యత్నంచేస్తున్నాడు. దుబాయ్ వేదికగా ఆదివారం రాత్రి 7.30 గంటలకు చిరకాల ప్రత్యర్థులమధ్య మ్యాచ్‌జరుగుతోంది. దాంతో ఇప్పటికే అక్కడికి చేరుకున్న ఇరుజట్ల ఆటగాళ్లు సీరియస్‌గా ప్రాక్టీస్‌చేస్తున్నారు. అయితే ప్రాక్టీస్ సెషన్ ముగిసిన తర్వాత రోహిత్‌శర్మ సరదాగా స్టేడియంలో కిక్‌స్కూటర్‌పై చక్కర్లు కొట్టారు. ఆసియా కప్‌లో తొలిసారి రెగ్యులర్ కెప్టెన్‌గా రోహిత్‌భర్మ భారత జట్టును నడిపిస్తున్నాడు. మెగా టోర్నీలో ఇప్పటికే భారత్ తరపున అత్యధిక పరుగులుచేసిన రెండో బ్యాటర్‌గా 883 పరుగులతో రోహిత్‌శర్మ కొనసాగుతున్నాడు. ఈ రికార్డులో రోహిత్‌శర్మ కంటే ముందు సచిన్ టెండూల్కర్ 971 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. అలాగే టోర్నీలో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా నిలిచేందుకు రోహిత్‌శర్మకి అవసరమైన సిక్సర్లు ఆరుమాత్రమే. ఇప్పటికే రోహిత్ 21సిక్సర్లు కట్టగా షాహిద్ ఆఫ్రిది 26 సిక్సర్లతో టాప్‌లో ఉన్నాడు. ఆసియాకప్‌లో భారత్ పాకిస్థాన్ ముఖాముఖి రికార్డుల్లో టీమిండియాదే ఎక్కువ. ఇప్పటివరకూ ఈ జట్లు 14 మ్యాచ్‌ల్లో పోటీపడితే భారత్ ఎనిమిది మ్యాచ్‌లు, పాకిస్థాన్ ఐదు మ్యాచ్‌ల్లో గెలిచాయి. ఒక మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. కానీభారత్ పాకిస్థాన్ మధ్య మ్యాచ్ అనగానే రెండు జట్ల ఆటగాళ్లు ఒత్తిడికి గురవుతుంటారు. టోర్నీ విజేతగా నిలవలేకపోయినా ఈ దాయాదుల పోరులోమాత్రం గెలవాలన్న పట్టుదల రెండుజట్లలోను పతాకస్థాయిలో కొనసాగుతుంది.

## నువ్వు మళ్లీ ఫామ్‌లోకి రావాలి

### కోహ్లీతో ఆఫ్రిది చిట్‌చాట్



**దుబాయి:** పాకిస్థాన్‌అగ్రశ్రేణి బౌలర్ షాహీన్ ఆఫ్రిదితో భారత్ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ సంభాషణ లీక్ అయింది. దుబాయ్ వేదికగా ఆదివారం రాత్రి 7.30 గంటలకు భారత్ పాక్‌జట్లు ఆసియాకప్‌లో తలపడుతున్నాయి. ఈమేరకు ఇప్పటికే దుబాయ్‌చేరిన ఇరుజట్ల ఆటగాళ్లప్రాక్టీస్ చేస్తున్నారు. ఈ ప్రాక్టీస్ సెషన్‌కివెళుతూ షాహిన్ ఆఫ్రిదిని కలిసిన విరాట్‌కోహ్లీ ఓ 30 సెకన్లపాటు ఆతనితో మాట్లాడాడు.
వాస్తవానికి ఆసియా కప్‌లో షాహిన్ ఆఫ్రిది ఆడటంలేదు. పాక్‌జట్టులోకి ఎంపికైనా మోకాలి గాయం కారణంగా టోర్నీలో ఆడటంలేదని పాక్‌బోర్డు ఇప్పటికే తెలిపింది. అయినా పాక్‌జట్టుతోకలిసి దుబాయ్‌కి షాహిన్ ఆఫ్రిది వచ్చాడు. అక్కడ సహచరులు ప్రాక్టీస్‌చేస్తుండగా చూస్తూ కనిపించాడు.
అదేసమయంలో అటుగా వెళ్లిన విరాట్‌కోహ్లీ ఆఫ్రిదిని పలకరించాడు. గాయం వివరాలను కోహ్లీ ఆతడిని అడిగి తెలుసుకున్నాడు. షాహిన్ ఆఫ్రిది నువ్వు మళ్లీ ఫామ్ అందుకోవాలని మేం ప్రార్థిస్తున్నాం అని కోహ్లీకి చెప్పాడు. దాంతో కోహ్లీకూడా నవ్వుతూ షేక్‌హ్యాండ్ ఇచ్చి నిష్క్రమించాడు.

# చైనా విమానాలు రద్దుచేసిన అమెరికా

**న్యూయార్క్, ఆగస్టు 26:** చైనాకు చెందిన విమాన సర్వీసులను అమెరికా రద్దు చేసింది. నాలుగు చైనా విమానయాన సంస్థలకు చెందిన 26 విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సెప్టెంబర్ 5 నుంచి సెప్టెంబర్ 28 మధ్య ఈ విమానాలు నడవాల్సి ఉంది. ఇటీవల కొవిడ్-19 కేసులను కారణంగా చూపి అమెరికా విమానయాన సంస్థలకు చెందిన విమానాలను చైనా రద్దు చేసింది. అయితే చైనా ఎన్ని విమానాలయితే రద్దు చేసిందో అమెరికా కూడా అన్నే విమానాలను రద్దుచేసింది. రద్దైన విమానాల్లో జియామెన్, ఎయిర్ చైనా, చైనా సదరన్ ఎయిర్ లైన్స్, చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ సంస్థలకు చెందిన విమానాలు ఉన్నాయి. లాస్ ఏంజెలెస్ నుంచి బయల్దేరాల్సిన 19 విమానాలు, న్యూయార్క్ నుంచి బయల్దేరాల్సిన 7 విమానాలు ఈ



జాబితాలో ఉన్నాయి. అమెరికాకు చెందిన అమెరికన్ ఎయిర్‌లైన్స్, డెల్టా ఎయిర్‌లైన్స్, యునైటెడ్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానాలను ఇటీవల చైనా రద్దుచేసింది. దానికి ప్రతిగా అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఈ నిర్ణయం తీసుకుంది. కొవిడ్-19 తర్వాత అమెరికా, చైనా మధ్య విమాన రాకపోకల విషయంలో వివాదంనడుస్తూనే ఉంది. అమెరికా ఎయిర్‌లైన్స్ లక్ష్యంగా చైనా ఆంక్షలు విధించడంతో గతేడాది ఆగస్టులో కూడా అమెరికా ఇలానే చేసింది. చైనాకు చెందిన ఎయిర్‌లైన్స్‌ను నాలుగుకే పరిమితం చేసింది. నాలుగు వారాల పాటు 40 శాతం కెపాసిటీతో నడపాలని ఆదేశించింది. కొవిడ్‌కు ముందు ఇరు దేశాల మధ్య వారానికి 100 సర్వీసులు నడిచేవి.

## మా వాటాలకు సెబి అనుమతి అవసరం లేదు: అదానీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** తమ ప్రమోటరు కంపెనీ ఆర్ఆర్‌పిఆర్‌లో వాటాలు స్వాధీనం చేసుకోవడానికి అదానీ గ్రూప్ సంస్థ విశ్వప్రధాన్ కమర్షియల్ ప్రైవేట్ లిమిటెడ్ (విసిపిఎల్)కు సెబి విధించిన నిషేధం కేవలం ఎన్‌డిటివి వ్యవస్థాపక ప్రమోటర్లయిన ప్రణయ్, రాధికా రాయ్‌లకు మాత్రమే వర్తిస్తుందని తెలిపింది. దీనికి ఆర్ఆర్‌పిఆర్‌కు ఎటువంటి సంబంధం లేదని పేర్కొంది. ఈ నేపథ్యంలో వాటాల స్వాధీనానికి సెబి అనుమతి తప్పనిసరి అంటున్న ఎన్‌డిటివి వాదన నిరాధారమైందని, చట్టపరంగా చెల్లుబాటు కాదని అదానీ గ్రూప్ తెలిపింది. కాబట్టి ఒప్పందం ప్రకారం చెల్లించని రుణాల కింద విసిపిఎల్‌కు వెంటనే ఆర్ఆర్‌పిఆర్‌లో వాటాలు కేటాయించాలని డిమాండ్ చేసింది. ఎన్‌డిటివిలో 29.18 శాతం వాటా కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించిన అదానీ గ్రూప్, అదనంగా 26 శాతం వాటాకు ఓపెన్ ఆఫర్‌నూ వెల్లడించింది. శుక్రవారం ఎన్‌డిటివి షేరు, రోజులో అనుమతించిన గరిష్ట పరిమితికి చేరింది. బిఎస్ఇలో 4.99శాతం లాభంతో రూ.423.85 వద్ద, ఎన్ఎస్ఇలో 4.99శాతం పెరిగి 427.95 రూపాయల వద్ద స్థిరపడింది.



### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 99 |
| డ్రెస్డ్ | (Dressed) | 121 |
| విత్ స్కిన్ | (with skin) | 175 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 200 |

## తగ్గుతున్న 'మధుమేహ' ఔషధ ధరలు


**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** డయాబెటిస్ వ్యాధితో బాధపడుతున్న వారికి గుడ్‌న్యూస్. షుగర్‌తో పాటు ఇతర చికిత్సలకు ఉపయోగించే మొత్తం 45 రకాల మందుల ఎమ్ ఆర్‌పి ధరలను ధరల నియంత్రణ సంస్థ తాజాగా సవరించింది. దీంతో ఈ ఔషధాల ధరలు తగ్గనున్నాయి. ధరలు తగ్గిన మందుల జాబితాలో దయాబెటిస్‌తో పాటు జలుబు, కొలెస్ట్రాల్, నొప్పి నివారణ, జీర్ణాశయ సమస్యలకు ఉపయోగించేవి కూడా ఉన్నాయి. షుగర్ వ్యాధితో బాధపడుతోన్న వారు ఉపయోగించే సిటాగ్లిప్లిగ్ మెట్ ఫామిన్, లినాగ్లిప్లిన్ మెట్‌పామిన్ కాంబినేషన్ (డ్రగ్స్) ధరలు తగ్గనున్నాయి. ఈ ఔషధాలపై మెర్క్‌షార్ప్ అండ్ డోమ్‌కు ఉన్న పేటెంట్ హక్కుల కాల పరిమితి గత నెలతో ముగిసింది. దీంతో మార్కెట్లోకి ఇతర రకాల సిటాగ్లిస్టిన్ జనరిక్ మందులు అందుబాటులోకి వచ్చాయి. పేటెంట్ హక్కుల పరిమితి ముగిసిన నేపథ్యంలో తగ్గిన ధరల ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించేందుకు ఎన్‌పిపిఎ ఈ నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉండగా, ఇప్పటి వరకు 15 టాబ్లెట్లు ఉండే సిటాగ్లిప్లిన్ మెట్‌ఫామిక్ ప్యాకెట్ ధర 345 రూపాయలుగా ఉండగా, కొత్తగా సవరించిన ధరలతో ఒక్కో ట్యాబ్లెట్ ధర రూ.16 నుంచి 21 మధ్యకు చేరింది. ఇక లినాగ్లిప్లిన్ మెట్‌పామిన్ ధరలను కూడా ఔషధ నియంత్రణ సంస్థ నియంత్రించింది. ఒక్కో ట్యాబ్లెట్ ధర రూ.16 నుంచి 25గా నిర్ణయించగా, 2.5 ఎంజీ ట్యాబ్లెట్ ధరను 16.17 రూపాయలుగా, 5 ఎంజి ట్యాబ్లెట్ ధర 25.33 రూపాయలుగా నిర్ణయించారు.



# వాణిజ్యం

## బిఎస్ఎన్ఎల్ 10వేల టెలికం టవర్ల అమ్మకం

**ముంబై, ఆగస్టు 26:** భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన 5జి సేవలను అక్టోబర్ నెలలో ప్రారంభిస్తుందని టెలికం మంత్రి అశ్విని వైష్ణవ్ చెబుతున్నారు. కానీ మరోవైపు బిఎస్ఎన్ఎల్ తన 10వేల మొబైల్ టవర్లను విక్రయించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బిఎస్ఎన్ఎల్ తన మొబైల్ టవర్లను విక్రయించడం ద్వారా మెరుగైన సేవలందిస్తుందా? ఇతర టెలికం కంపెనీలతో పోటీపడనుందా? ఇతర టెలికం కంపెనీలతో పోటీ పడనుందా? అనేది తెలియాలి. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ కింద మొత్తం 13,567 మొబైల్ టవర్లను విక్రయించడం ద్వారా 2025 నాటికి బిఎస్ఎన్ఎల్‌కి రూ.4వేల కోట్లు సమీకరించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి బిఎస్ఎన్ఎల్ మొదటి దశలో 10వేల టవర్లను విక్రయించాలని యోచిస్తోంది. ఇందుకోసం కెపిఎంజిని ఆర్థిక సలహాదారుగా నియమించారు. రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ వంటి థర్డ్ పార్టీ టెలికం సర్వీస్ ప్రొవైడర్లతో కో-లొకేషన్ ఏర్పాటులో ఉన్న టవర్లను మాత్రమే బిఎస్ఎన్ఎల్ విక్రయిస్తుంది. ఢిల్లీ, ముంబై మినహా దేశంలోని అన్ని ప్రాంతాల్లో మొబైల్ సేవలను అందించే బిఎస్ఎన్ఎల్ మొత్తం 68 వేల టెలికం టవర్లను కలిగి ఉంది. ఈ టవర్లలో 70 శాతం ఫైబర్ కేబుల్స్ ద్వారా అనుసంధానించబడి 4జి, 5జి సేవలను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయి.



దేశంలో ఇంత భారీ టవర్ నెట్‌వర్క్‌ను కలిగా ఉన్న ఏకైక టెలికం కంపెనీ బిఎస్ఎన్ఎల్. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ కింద 2025 నాటికి దశలవారీగా 13,567 టవర్లను బిఎస్ఎన్ఎల్‌కి, 1350 టవర్లను ఎంటిఎన్ఎల్‌కి విక్రయించాలి. రెండు ప్రభుత్వ సంస్థలు కలిసి 14,917 టెలికం టవర్లను విక్రయించాల్సి ఉంది. నష్టాల నుంచి బయటపడేందుకు బిఎస్ఎన్ఎల్ సేవలను ప్రాత్సహించాలని ప్రభుత్వం కోరుకుంటోంది. దీని కోసం భారత్ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్‌ను


## రెండు కంపెనీలకు అదానీ గ్రూప్ ఓపెన్ ఆఫర్



**న్యూఢిల్లీ,ఆగస్టు 26:** నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, విద్యుత్తుప్లాంట్లు, బొగ్గు గనులు, డేటా కేంద్రాలు, డిజిటల్ సేవలు, రిటైల్ విభాగాల్లో అగ్రగామిగా ఉన్న అదానీ, సిమెంటు రంగంలోనూ దూసుకెళ్లేందుకే వడివడిగా అడుగులు వేస్తోంది. అంబుజా సిమెంట్స్, ఎసిసిల్లో మెజారిటీ వాటాను స్విట్జర్లాండ్ సంస్థ హోల్సిమ్ నుంచి 10.5 బిలియన్ డాలర్లతో కొనుగోలు చేస్తున్న అదానీ గ్రూప్, వాటిల్లో మరో 26శాతం చొప్పున వాటాను సొంతం చేసుకునేందుకు శుక్రవారం ఓపెన్ ఆఫర్ ప్రారంభించనుంది. సెప్టెంబర్ 9న ఇది ముగియనుంది. ఇందుకు రూ.31వేల కోట్లు వెచ్చించనుంది. అంబుజా సిమెంట్స్ ఒక్కో షేరుకు రూ.385, ఎసిసికి రూ.2300 చొప్పున చెల్లించనుంది. అంబుజా సిమెంట్స్‌లో 51.63 కోట్ల ఈక్విటీ షేర్లను పబ్లిక్ వాటాదార్ల నుంచి కొనుగోలు చేసేందుకు రూ.19,879.57 కోట్లను అదానీ గ్రూప్ వెచ్చించనుంది. ఎసిసిలో 4.89 కోట్ల షేర్లను కొనుగోలు చేసేందుకు రూ.11,259.97 కోట్లను వినియోగించనుంది. హోల్సిమ్‌కు అంబుజా సిమెంట్స్‌లో 63.19 శాతం, ఎసిసిలో 54.53శాతం వాటా లున్నాయి. ఈ రెండు సంస్థలకు కలిపి సంయుక్తంగా 70 మి.టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యముంది.

## స్వల్ప లాభాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఆగస్టు 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో ఉత్సాహంగా ప్రారంభమైన సూచీలు ఒకదశలో అమ్మకాలతో నష్టాల్లోకి జారుకున్నాయి. కానీ కనిష్టా వద్ద కొనుగోళ్ల మద్దతుతో చివరికి స్వల్ప లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. సెన్సెక్స్ చివరికి 59.15 పాయింట్లు లాభపడి 58,833.87 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 36.45 పాయింట్లు పుంజుకొని 17,558.90 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.83 వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి, ఏసియన్ పెయింట్స్, డాక్టర్ రెడ్డీస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, టైటాన్ కంపెనీ, కోటక్ మహీంద్రాబ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పోరేషన్, మహీంద్రాఅండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, టెక్‌మహీంద్రా, టాటా స్టీల్, సన్ ఫార్మా, స్టేట్ బ్యాంకు ఆఫ్‌ఇండియా, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి.




## ఐషర్ మోటార్స్ సిఒఒ రాజీనామా

**ముంబై, ఆగస్టు 26:** ద్విచక్ర వాహన తయారీ దిగ్గజం ఐషర్ మోటార్స్ చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ రాజీనామా చేయడంతో ఐషర్ మోటార్స్ మూడు శాతానికిపైగా పతనమైంది. సిఒఒ కాళేశ్వరన్ అరుణాచలం తన రాజీనామాను సమర్పించారని కంపెనీ వెల్లడించింది. సెప్టెంబరు 2న పనివేళలు ముగిసే సమయానికి అమల్లోకి వస్తుందని తన ఫైలింగ్‌లో తెలిపింది. రాజీనామాకు గల కారణాలను సంస్థ వెల్లడించలేదు. కాగా యేడాదికాలంలో సంస్థకు గుడ్‌బై చెప్పిన సీనియర్ ఉద్యోగుల్లో ఇది తాజాది కావడం విశేషం. గతేడాది ఆగస్టులో రాయల్ ఎన్‌ఫీల్డ్ సిఇఒ వినోద్ దాసరి రాజీనామాతో నిష్క్రమణల పరంపర మొదలైంది. తర్వాత చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ లలిత్ మాలిక్, నేషనల్ బిజినెస్ హెడ్ పంకజ్ శర్మ కూడా రాజీనామా చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.